సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 182

గురువారం 22-9-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLIGUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'అన్నం పెట్టే రైతన్నను రుణ విముక్తుణ్ని చేయడమే నా ముందున్న లక్ష్యం'



ఫెడ్ భారీ 'వడ్డిం'పు

ఫండ్స్ రేటు 0.75 శాతం పెంపు.. 3.25 శాతానికి పెరిగిన రేటు - 13లో



మార్కెట్లకు యుద్ధ భయం


రెండు రోజుల లాభాలకు బ్రేక్.. సెన్సెక్స్ 263 పాయింట్లు డౌన్ - 13లో



పీఎం కేర్స్ ట్రస్టీగా రతన్ టాటా

పీఎం కేర్స్ నిధికి పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా, జస్టిస్ కేటీ థామస్, కరియా ముండా ట్రస్టీలుగా వ్యవహరించనున్నారు.

వివరాలు 6లో



న్యాయం..ప్రత్యక్ష ప్రసారం

సుప్రీంకోర్టులో కీలకమైన కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారంలో చూడవచ్చు. ఈ నెల 27 నుంచి వీటిని లైవ్ ఇవ్వనున్నారు.

వివరాలు 6లో



కమెడియన్ శ్రీవాస్తవ కన్నుమూత

ప్రముఖ కమెడియన్ రాజు శ్రీవాస్తవ (58) గుండెపోటుతో మృతి చెందారు. అంత్య క్రియలు గురువారం ఢిల్లీలో జరగనున్నాయి.

వివరాలు 6లో



హిజాబ్ హీట్

ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా భారీగా నిరసనలు జరుగుతున్నాయి. లక్షలాది మంది అమ్మాయిలు ఇందులో పాల్గొన్నారు.

వివరాలు 6లో

సాగుకు దన్ను

రైతన్నలకు అన్ని విధాలా తోడుగా నిల్చొని నడిపిస్తున్నాం

వ్యవసాయం, అనుబంధ రంగాలపై చర్చలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- టీడీపీ పాలనంతా కరువు కాటకాలే.. బాబు–కరువు కవలలు
- దేవుడి దయవల్ల మన పాలనలో ఒక్క కరువు మండలం లేదు
- మూడేళ్లుగా పుష్కలంగా వర్షాలు.. నదులన్నీ పరవళ్లు
- మూడేళ్లలో వ్యవసాయ రంగంపై రూ.1,28,634 కోట్ల ఖర్చు
- ఏటా పెరిగిన 13.29 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి
- ఆర్బీకేలతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు
- రైతు ముంగిటకే నాణ్యమైన, సర్టిఫై చేసిన ఇన్‌పుట్స్
- ఆర్బీకేలకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు
- ఆర్బీకేల పరిధిలో రూ.17 వేల కోట్లతో మౌలిక వసతులు
- ల్యాబ్ టూ ల్యాండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్..
- మన 'ఈ క్రాప్' ఈ రోజు దేశానికే మార్గదర్శకం



సాక్షి, అమరావతి: 'రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని గట్టిగా నమ్మిన ప్రభుత్వం మనది. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.4 శాతం మూడున్నరేళ్లలోనే అమలు చేశాం. గ్రామ స్థాయిలో స్పష్టమైన మార్పు కన్పించేలా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ఆర్బీకేల ద్వారా ప్రతి రైతన్నకు తోడుగా నిల్చొని చేయి పట్టుకొని నడిపిస్తున్నాం. వ్యవసాయ రంగంలో ఎలాంటి మార్పులు తీసుకొచ్చామో గమనించాలి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను కోరారు. అసెంబ్లీ సమావేశాల చివరి రోజైన బుధవారం వ్యవసాయం–అనుబంధ రంగాలపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చెరువులు, దొరువులు, కాలువలు, వాగులు, వంకలు, నదులు.. అన్నింటిలో నీరు పుష్కలంగా కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలోని వంశధార, నాగావళి..

మిగతా 2వ పేజీలో ▶

"ఆర్బీకేల పరిధిలో కిసాన్ డ్రోన్స్ తీసుకొస్తున్నాం. వీటి వల్ల పురుగుల మందులు పిచికారీ వేగవంతమవుతుంది. నానో ఫెర్టిలైజర్స్‌ను ప్రోత్సహించవచ్చు. వచ్చే రెండేళ్లలో ఆర్బీకే స్థాయిలో 2 వేల డ్రోన్స్ తీసుకొచ్చే ఆలోచనతో అడుగులు వేస్తున్నాం. వీటి కోసం గుర్తించిన రైతు కమిటీల్లో ఒకరికి డ్రోన్ పైలెట్‌గా శిక్షణ ఇచ్చి లైసెన్స్ ఇస్తాం. ఒక్కో డ్రోన్ కోసం రూ.10 లక్షలు ఖర్చు పెడుతున్నాం. ప్రతి ఆర్బీకే పరిధిలో మార్చి–ఏప్రిల్ నాటికి భూసార పరీక్షలు చేసి, సాయిల్ హెల్త్ కార్డులు ఇస్తూ సాయిల్ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. తద్వారా ఏ పంటకు ఏ ఎరువు ఎంత వేయాలో ప్రతి రైతుకు అవగాహన వస్తుంది. - సీఎం జగన్

ఎన్టీఆర్ గొప్పతనాన్ని..

సంపూర్ణంగా నమ్ముతున్నాం

ఆయనంటే చంద్రబాబు కన్నా నాకే ఎక్కువ గౌరవం ఉంది

అందుకే ఎవరూ అడగకపోయినా విజయవాడ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టాం

- ఎన్టీఆర్‌ను అగౌరవపరిచేలా ఎన్నడూ నేను మాట్లాడలేదు
- రాష్ట్రంలో ఖరీదైన వైద్యాన్ని నిరుపేదలకు చేరువ చేసింది డాక్టర్ వైఎస్సార్
- ఆరోగ్యశ్రీ, 108, 104 అనగానే ప్రతి ఒక్కరికీ గుర్తుకొచ్చేది వైఎస్సార్ పేరే
- రాష్ట్రంలో ఇపుడున్న 11 మెడికల్ కాలేజీల్లో 8 టీడీపీ పుట్టకముందువే..
- మిగతా మూడైన శ్రీకాకుళం, ఒంగోలు, కడపలో వైఎస్సార్ ఏర్పాటు చేశారు
- మరో 17 కాలేజీలను ఇప్పుడు ఆయన తనయుడు ఏర్పాటు చేస్తున్నారు
- మరి ఈ కాలేజీల్ని నడిపించే హెల్త్ వర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం సమంజసమే కదా?
- నిర్ణయానికి ముందు నేను బాగా ఆలోచించా... కరెక్టేనా అని నన్ను నేను ప్రశ్నించుకున్నా
- అసెంబ్లీలో భావోద్వేగపూరితంగా మాట్లాడిన సీఎం వైఎస్ జగన్

2 లో



"ప్రస్తుతం రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలున్నాయి. వీటిలో 8 కాలేజీలు తెలుగుదేశం పార్టీ పుట్టక మునుపే, అంటే 1983 కంటే ముందే వచ్చాయి. మిగతా 3 మెడికల్ కాలేజీలు శ్రీకాకుళం, ఒంగోలు, కడపలో వైఎస్సార్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వంలో మరో 17 మెడికల్ కాలేజీలు కడుతున్నాం. మొత్తం 28 మెడికల్ కాలేజీలలో 20 కాలేజీలు వైఎస్సార్ హయాంలోను, ఆయన తనయుడి హయాంలోను ఏర్పాటవుతున్నాయి. ఈ పరిస్థితిలో హెల్త్ వర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం ఏ రీతిన చూసినా న్యాయమే కదా?

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

న్యూస్‌రీల్

గవర్నర్, సీఎంకు బ్రహ్మోత్సవ ఆహ్వానం



తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్‌ను టీటీడీ ఆహ్వానించింది. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 5 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

వివరాలు 3లో ▸

శాసనసభ నిరవధిక వాయిదా



శాసనసభను స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం నిరవధికంగా వాయిదా వేశారు. ఐదు రోజులపాటు జరిగిన తొమ్మిదవ అసెంబ్లీ సమావేశాల్లో 21 బిల్లులను సభ ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు. మొత్తం 26 గంటల 44 నిమిషాల పాటు జరిగిన సభలో 36 మంది సభ్యులు మాట్లాడారు.

వివరాలు 2లో ▸

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నేడు నోటిఫికేషన్



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి నేడు నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో సోనియా గాంధీతో పార్టీ సీనియర్ నేత, రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లాట్ సమావేశమై అందరూ కోరితే అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటించారు.

వివరాలు 6లో ▸

అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేల వీరంగం



శాసన సభ సమావేశాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు వీరంగం సృష్టించారు. స్పీకర్ పట్ల అమర్యాదగా వ్యవహరించి, అగౌరవపరిచారు. మార్షల్స్‌పైనా దాడికి పాల్పడ్డారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. పోడియం పైకి ఎక్కి స్పీకర్ చైర్‌ను ఆనుకుని రభస చేశారు.

వివరాలు 10లో ▸

• కర్నూలులో అ'లా'..



న్యాయ రాజధాని కోరుతూ కర్నూలులో దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు

హైకోర్టును తరలించాల్సిందే

కర్నూలులో న్యాయవాదుల 48 గంటల నిరవధిక నిరాహార దీక్ష

■ ఏపీ హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకు తరలించాలన్న డిమాండ్‌తో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం చేపట్టిన 48 గంటల నిరవధిక నిరాహార దీక్షకు విశేష స్పందన లభిస్తోంది. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలో పలువురు ఉండగా.. వారికి సత్యసాయి జిల్లా హిందూపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు 50 మంది, డోన్, బనగానపల్లె కు చెందిన పలువురు న్యాయవాదులు వచ్చి తమ సంఘీభావం ప్రకటించారు. పత్తికొండలో న్యాయవాదులు ధర్నా నిర్వహించి మద్దతు పలికారు. టీడీపీ రెండు నాలుకల ధోరణి మానుకోకుంటే కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. - కర్నూలు (లీగల్)

5 లో

• విశాఖలో ఇలా..



గాజువాకలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వికేంద్రీకరణ జరగాల్సిందే

విశాఖ జిల్లా గాజువాకలో నినదించిన విద్యార్థులు

■ పరిపాలన రాజధానికి మద్దతుగా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా గాజువాకలో బుధవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఒక్క రాజధాని వద్దు.. 3 రాజధానులు ముద్దు.. అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. అమరావతి రైతుల పేరుతో చేపట్టిన పాదయాత్ర పెట్టుబడిదారుల పాదయాత్రగా, అది ఉత్తరాంధ్రపై దండయాత్రగా విద్యార్థులు అభివర్ణించారు. చంద్రబాబు బినామీలు, ఆయన సామాజికవర్గానికి చెందినవారు అమరావతిలో భూములు కొనుగోలు చేశారని, వారి అభివృద్ధి కోసం బాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధిని అడ్డుకొంటున్నారని ఆరోపించారు. - గాజువాక

5 లో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మాట్లాడుతున్న టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్



ఏపీలో పెట్టుబడులకు టాటా గ్రూప్ ఆసక్తి

- ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్
- ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది: సీఎం జగన్

3 లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గుడ్డ రిటైల్ ధర ₹ 66 డజన్ | ఫారం దగ్గర లైవ్ బర్డ్ 130 | డ్రెస్డ్ స్కిన్‌తో 220 | రిటైల్ లైవ్ బర్డ్ 152 | స్కిన్‌లెస్ 251

ఇదండీ సంగతి



ఇక మన పని స్టార్ట్ చేద్దాం! బ్యాంకులో రుణం తీసుకొని నువ్వు లండన్ వెళ్లు..నేను అమెరికా వెళ్తా..నువ్వేమో సింగపూర్..అతనేమో దుబాయ్..

కాగ్ లెక్కలు.. కాకి లెక్కలా?

ఈనాడు, ఆంధ్రజ్యోతిపై అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన మండిపాటు

- రాష్ట్రానికి సాయం అందకూడదనే బాబు బృందం వక్రీకరణలు
- సభను, కేంద్ర సంస్థలను కించపర్చే తప్పుడు వార్తలపై చర్యలు తీసుకోవాలి
- ఏపీ గురించి క్రిసిల్ ప్రత్యేకంగా ఏమీ చెప్పక పోయినా అసత్య కథనాలు
- రాష్ట్ర సొంత ఆదాయం బాగుంది.. అప్పులు తక్కువని నిపుణులే చెపుతున్నారు



సాక్షి, అమరావతి: రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక సాయం అందకూడదనే దురుద్దేశంతో ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు వక్రీకరణ లెక్కలతో కథనాలు ప్రచురిస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం జగన్ కూలంకషంగా బడ్జెట్ ప్రతులు, కాగ్, కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలతో వాస్తవ గణాంకాలను వివరిస్తే కాకి లెక్కలంటూ తప్పుడు కథనాలు ప్రచురించారని మండిపడ్డారు. ఏపీకి ఆర్థిక సాయం అందించవద్దంటూ మూడేళ్లుగా ప్రతిపక్ష నాయకులు వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, బ్యాంకులకు పలుదఫాలు లేఖలు రాశారన్నారు. పారదర్శక ప్రభుత్వంగా ప్రజలకు వాస్తవాలను

మిగతా 13వ పేజీలో ▶

ఆ ఐదేళ్లూ ఉన్నత విద్య పతనం

చంద్రబాబు హయాంలో ఉన్నత విద్యారంగంపై సభకు కాగ్ నివేదిక

- ఏటా పడిపోయిన వ్యయం.. ఉత్తీర్ణతా శాతాలు.. విశ్వసనీయత లేని మూల్యాంకన విధానం
- మౌలిక వసతులు, సౌకర్యాలు కరువు.. జీఈఆర్‌లో 7 నుంచి 11వ స్థానానికి పతనం



సాక్షి, అమరావతి: టీడీపీ హయాంలో ఐదేళ్లు ఉన్నత విద్యారంగం పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక విశ్లేషించింది. గత సర్కారు ఉన్నత విద్యకు నిధులివ్వకుండా నీరుగార్చినట్లు తేల్చింది. గరిష్ట చేరికల నిష్పత్తి (జీఈఆర్)లో రాష్ట్రం 7వ స్థానం నుంచి ఏకంగా 11వ స్థానానికి పతనమైంది. 2014–19 మధ్య ఉన్నత విద్యారంగం పరిస్థితిపై కాగ్ రూపొందించిన నివేదికను ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ మిషన్ పేరిట 2022 నాటికి ఉన్నత విద్యలో పెట్టుబడిని జీఎస్‌డీపీలో 1.5 శాతం, 2029 నాటికి 2.5 శాతానికి పెంచనున్నట్లు గత సర్కారు పేర్కొంది. అయితే ఉన్నత విద్యపై ఖర్చు 2014 – 15లో జీఎస్‌డీపీలో 0.47 శాతం కాగా 2018–19లో 0.25 శాతానికి దిగజారినట్లు కాగ్ తెలిపింది. రాష్ట్రీయ ఉచ్ఛతార్ శిక్షా అభియాన్ (రూసా) మార్గదర్శకాల ప్రకారం ఉన్నత విద్యామండలి వార్షిక ప్రణాళికలను కూడా సిద్ధం చేయలేదని పేర్కొంది. కాగ్ నివేదికలో ఇతర ముఖ్యాంశాలు ఇవీ..

■ రాష్ట్ర స్థాయి నాణ్యతా హామీ కమిటీ నిబంధనల ప్రకారం వంద శాతం కాలేజీలు న్యాక్ గుర్తింపు పొందాల్సి ఉండగా 2018–19 నాటికి కేవలం 7 శాతం కాలేజీలు మాత్రమే సాధించాయి. చాలా కాలేజీల్లో నిబంధనల ప్రకారం భవనాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఆటస్థలాలు, ఇతర మౌలిక సదుపాయాలు లేవు. అధ్యాపకుల్లో మాస్టర్ స్థాయిలో 55 శాతం మార్కులు

మిగతా 13వ పేజీలో ▶

'సామాజిక' దృక్పథం

13 లో

- విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలపై పెరిగిన వ్యయం
- రెవెన్యూ వ్యయంలోనూ పెరుగుదల
- 2020–21 ఆర్థిక ఏడాది వ్యయాలపై కాగ్ నివేదిక

కష్టకాలంలో కంటికి రెప్పలా!

- కోవిడ్ వేళ ప్రజల చేతికి నగదు అందించి ఆదుకున్న ప్రభుత్వం
- 8 పథకాలతో రెండు నెలల్లో రూ.16,410.12 కోట్ల సాయం
- 2020–21 ఆర్థిక పరిస్థితులపై కాగ్ నివేదికలో వెల్లడి

13 లో

సభా సమయం



వైఎస్సార్ గారు డాక్టర్ చదువుకున్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఆసుపత్రి పెట్టి డాక్టర్‌గా సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నాకే రాజకీయాల్లోకి వచ్చారు. పేదరికంలో ఉండే వారి కష్టాలు, పేదవాడి గుండె చప్పుడు బాగా తెలిసిన వ్యక్తి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. బతికించటం తెలిసిన డాక్టర్. ప్రాణాల విలువ తెలిసిన డాక్టర్. ఒక కుటుంబ సభ్యుడు వైద్యం అందక మరణిస్తే తట్టుకోలేక ఆ కుటుంబమెలా తల్లడిల్లుతుందో తెలిసిన వ్యక్తి. ఆ పరిస్థితులకు ఒక డాక్టర్‌గా చికిత్స చేసిన సంస్కరణకర్త. ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ఒక హక్కుగా తీసుకొచ్చిన మహా శిఖరం. ప్రధాన మంత్రి నుంచి అనేకమంది ఆరోగ్య శ్రీ గురించి మాట్లాడుకునేలా దానికి రూపకల్పన చేసిన అద్యుడు రాజశేఖరరెడ్డి.

- సీఎం వైఎస్ జగన్



ఎన్టీఆర్ గొప్పతనాన్ని సంపూర్ణంగా నమ్ముతున్నాం

అసెంబ్లీలో భావోద్వేగపూరితంగా మాట్లాడిన ముఖ్యమంత్రి జగన్

“ఎన్టీఆర్‌ను గౌరవించే విషయంలో ఎక్కడా మనసులో మాకు కల్మషం లేదు. ఆయన గొప్ప వ్యక్తి, మంచి వ్యక్తి అని సంపూర్ణంగా నమ్ముతున్నాం. నేను పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఓ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెడతానని చెప్పాను. ఎవరూ అడగకపోయినా ఆ మాట నిలబెట్టుకునేలా విజయవాడ జిల్లాకు ఆయన పేరు పెట్టాం. ఇంకా ఎక్కడైనా ఆయన హయాంలో కానీ, టీడీపీ హయాంలో కానీ ఏమైనా కట్టి ఉంటే.. వాటికి ఆయన పేరు పెట్టాలని వాళ్ల నుంచి ప్రతిపాదన ఉంటే ఇవ్వమనండి. కచ్చితంగా చేస్తాం. కానీ క్రెడిట్ రావాల్సిన వ్యక్తికి, క్రెడిట్ ఇవ్వకపోవడం ధర్మం, న్యాయం కాదని అందరూ గుర్తించాలి.

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్



సాక్షి, అమరావతి: ఎన్టీఆర్ అంటే చంద్రబాబు నాయుడి కంటే తనకే ఎక్కువ గౌరవమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. ఆయనంటే తనకు ఎటువంటి కోపమూ లేదన్నారు. గతంలో కూడా ఎన్టీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన సందర్భం లేదన్నారు. టీడీపీ హయాంలో 1983 నుంచి 2019 వరకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ప్రభుత్వ రంగంలో కట్టలేదని చెప్పారు. వీళ్ల కట్టకపోయినా, అధికారం ఉందని చెప్పి బలవంతంగా వాళ్లకు కావాల్సిన పేరు వాళ్ల పెట్టుకుని ఆ పేరే కొనసాగించాలని అడగడం ధర్మమేనా? అని అందరూ ఆలోచించాలన్నారు. ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు దగ్గరగా, వారికి ఒక హక్కుగా తీసుకువచ్చిన మానవతావాద మహా శిఖరం వైఎస్సార్ అని, ఆయన పేరు హెల్త్ వర్సిటీకి పెట్టడం సమంజసమని చెప్పారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ పేరు మార్పుకు సంబంధించిన సవరణ బిల్లుపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 'చంద్రబాబు వాళ్లతో గొడవ చేయించడం, వాళ్ల గొడవ చేసి సస్పెండై వెళ్లిపోవాలనే ఉద్దేశంతో రావడం చూశాం. ఈ చర్చలో వాళ్ల కూడా పాలు పంచుకుని ఉంటే బాగుండేది. ప్రభుత్వం చేస్తున్న దానికి కారణాలు వాళ్ల కూడా తెలుసుకుంటే బాగుండేది. నాకు ఎన్టీఆర్ మీద ప్రేమ తప్ప ఆయన్ను అగౌరవపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు. నందమూరి తారక రామారావు అనే పేరు మనం పలికితే చంద్రబాబునాయుడికి నచ్చదు. చంద్రబాబు.. ఎన్టీ రామారావు పేరు పలికితే పైనున్న ఎన్టీ రామారావుకు నచ్చదు. ఎన్టీఆర్ గొప్ప నటుడు, గొప్ప వ్యక్తి అని చెప్పని వాళ్ల ఎవరూ ఉండరు. ముఖ్యమంత్రిగా దాదాపు 7 ఏళ్ల పరిపాలన చేశారు. చంద్రబాబు వెన్నుపోటు పొడవకుండా ఉంటే బహుశా ఇంకా చాలా కాలంపాటు బతికుండేవారు. ముఖ్యమంత్రిగా కచ్చితంగా రెండో దఫా పూర్తి చేసి ఉండేవారు. ఆయన బతికి ఉంటే, చంద్రబాబు ఎప్పటికీ సీఎం అయ్యి ఉండేవాడు కాదు' అని చెప్పారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

మానసిక క్షోభతోనే అకాల మరణం

- 1995లో సొంత అల్లుడు చంద్రబాబు వెన్నుపోటు, ఈనాడు రామోజీరావు పథక రచన, మరో జర్నలిస్టు ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ డబ్బుల సంచులు మోయడం వంటి వాటివల్ల మానసిక క్షోభకు గురైన ఎన్టీఆర్ అకాల మరణం చెందారు.
- 2019 ఎన్నికలకు వెళ్లేటప్పుడు చంద్రబాబు, ఏబీఎన్ రాధాకృష్ణలు.. ఎన్టీ రామారావు పేరే లేకుండా చేయాలని మాట్లాడుకున్న మాటలు విన్నాం.. చూశాం. ఎన్టీఆర్ అంటే ఏమాత్రం గౌరవం లేకుండా వాడు, వీడు అని సంబోధించడం వారి మాటల్లో విన్నాం. చంద్రబాబుకు ఎన్టీఆర్ తన కూతురుని బహుమతిగా ఇస్తే, చంద్రబాబు ఎన్టీఆర్‌కు వెన్నుపోటును రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చారు.
- ఎన్టీఆర్‌ను మానసికంగా దెబ్బ తీసి, ఆయన ఆరోగ్యాన్ని పాడయ్యేలా చేసి, ఆయన మరణానికి కారణమైన వారు ఈరోజు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ అంటూ నినాదాలు చేయడమంటే ఇంత కంటే దారుణం ఎక్కడైనా ఉంటుందా?

వైద్య రంగంలో విప్లవం

- ఈ రోజు వైద్య రంగంలో రాష్ట్రంలో ఎక్కడా, ఎప్పుడూ చూడని మార్పులు జరుగుతున్నాయి. విప్లవం చోటు చేసుకుంటోంది. నాన్న ఒక అడుగు ముందుకువేస్తే ఆయన కొడుకుగా జగన్ నాలుగు అడుగులు ముందుకు వేస్తున్నాడు. మన ప్రభుత్వం రానంత వరకు ఆరోగ్య శ్రీలో 1059 ప్రొసీజర్స్ మాత్రమే ఉంటే.. ఇప్పటికే 2400కు పైగా ప్రొసీజర్స్‌ను పథకంలో చేర్చాం. వచ్చే అక్టోబర్ 5వ తేదీ (విజయదశమి) నుంచి ఏకంగా 3,118 ప్రొసీజర్స్‌ను ఆరోగ్యశ్రీలోకి తీసుకు వస్తున్నాం. ఆరోగ్యశ్రీ రూపురేఖలు మారుస్తున్నాం.
- ఆరోగ్య ఆసరా కింద రోజుకు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.5 వేలు ఇస్తున్నాం. శిథిలమైన పరిస్థితులలో ఉన్న ఆస్పత్రుల రూపురేఖలు మారుతున్నాయి. ఫోన్ కొడితే రాని 108, 104 పరిస్థితి నుంచి ఏకంగా 1088.. 108, 104 అంబులెన్స్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. ఇంకా 104 అంబులెన్స్‌లు అదనంగా రాబోతున్నాయి.
- 10 వేలకు పైగా గ్రామాల్లో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు రాబోతున్నాయి. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రుల నుంచి, జిల్లా ఆసుపత్రులతో కలుపుకుని బోధనాసుపత్రుల వరకు అన్నీ రూపురేఖలు మారిపోతున్నాయి. నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రతినెలా బిల్లులు ఇస్తున్నాం.
- ఒక్క వైద్య ఆరోగ్య రంగంలోనే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మూడేళ్లలో 40,500 పోస్టులలో నియామకాలు చేశాం. అక్టోబరు 15 కల్లా మరో 4 వేల మంది నియామకాలు పూర్తవుతాయి. ఇన్ని విప్లవాత్మక మార్పులు జరుగుతున్నప్పుడు.. ఇదే వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించి ఇదే యూనివర్సిటీకి ప్రియతమ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టడం సమంజసమని మనస్ఫూర్తిగా భావిస్తున్నాం. ఇది ఎవ్వరినీ అగౌరవ పరిచే కార్యక్రమం కానే కాదు.

బాగా ఆలోచించే ఈ నిర్ణయం..

- వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లుపై బాగా ఆలోచించే నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు మనం చేస్తున్నది కరెక్టేనా? అని నన్ను నేను చాలాసార్లు ప్రశ్నించుకున్నా. ఇది కరెక్ట్ అనిపించిన తర్వాతే అడుగులు ముందుకు వేశాం.
- డాక్టర్ వైఎస్సార్ అందరికీ చాలా బాగా తెలిసిన వ్యక్తి. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలన్నింటి సృష్టికర్త ఆయనే. చదువు రీత్యా ఎంబీబీఎస్ డాక్టర్. ఆయన ప్రారంభంలో పులివెందుల నియోజకవర్గంలో ఆస్పత్రి పెట్టి డాక్టర్‌గా పని చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నాకే రాజకీయాల్లోకి వచ్చారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఎందుకు ఇప్పించ లేదు?

- చంద్రబాబు ఆనేకసార్లు తాను కేంద్రంలో చక్రం తిప్పేసినట్టు చెప్పుకుంటారు. తిప్పేసిన రోజులు మనందరికీ గుర్తుకు రావాలని ఆయనంతట ఆయనే జ్ఞాపకం చేసుకుని మనకు చెబుతుంటారు. ఎంతో మందిని రాష్ట్రపతులను చేశానని, ఎంతో మందిని ప్రధాన మంత్రులను చేశానని, మోదీ కూడా తనకన్నా జూనియర్ అని బాబు చాలా సార్లు చెప్పారు.
- ఇన్ని గొప్ప పనులు చేశానని చెబుతున్న చంద్రబాబు.. ఎన్టీఆర్‌కు భారతరత్న ఎందుకు ఇప్పించలేకపోయాడో మాత్రం చెప్పనే చెప్పడు. అధికారంలో లేనప్పుడు మాత్రమే ఆయనకు ఎన్టీఆర్ గుర్తుకు వస్తారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడవడానికి సహకరించిన ఈనాడు రామోజీరావు వంటి వారికి కేంద్రం నుంచి ఈయన అవార్డులు ఇప్పిస్తాడు. కానీ ఎన్టీఆర్‌కి మాత్రం భారతరత్న అవార్డు రాదు. మనసులో ఒకటి పెట్టుకుని బయట మరో రకంగా ప్రవర్తించే రాజకీయ నాయకుల మధ్య రాజకీయాలు నలుగుతున్నాయి.

21 బిల్లులకు ఆమోదం

శాసనసభ నిరవధిక వాయిదా

సాక్షి, అమరావతి: శాసనసభను స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం నిరవధికంగా వాయిదా వేశారు. ఐదురోజులపాటు జరిగిన తొమ్మిదవ శాసనసభ సమావేశాల్లో మొత్తం 21 బిల్లులు ప్రవేశపెట్టగా, సభ ఆమోదం తెలిపిన ట్లుస్పీకర్ ప్రకటించారు. ఒక బిల్లును సభ నుంచి వెనక్కి తీసుకున్నారు. మొత్తం 26 గంటల 44 నిమిషాల పాటు జరిగన సభలో 36 మంది సభ్యులు మాట్లాడారు. ఈ సమావేశాల్లో 50 స్టార్ ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పగా, 6 ప్రశ్నలను శాసనసభకు సమర్పించారు. మరో 5 అన్‌స్టార్డ్ ప్రశ్నలు శాసనసభకు సమర్పించగా, ఒక స్వల్పకాలిక నోటీస్ ప్రశ్నకు సభ సమాధానం ఇచ్చింది. ఒక మంత్రి స్టేట్‌మెంట్ చేయగా, మొత్తం నాలుగు స్వల్పకాలిక చర్చలు జరిగాయి. ఒక హౌస్ కమిటీ నివేదికను సభకు సమర్పించింది. సెప్టెంబర్ 21 నాటికి సభలో వైఎస్సార్ సీపీకి 151 మంది, టీడీపీకి 23 మంది, జనసేనకు ఒకరు చొప్పున సభ్యులు ఉన్నారు.

మండలి కూడా నిరవధిక వాయిదా

శాసన మండలిని నిరవధికంగా వాయిదా వేసినట్లు చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తెలిపారు. మండలి 41వ సమావేశాలు ఐదు రోజులు నిర్వహించామని పేర్కొన్నారు. మొత్తం 22 గంటల 38 నిమిషాలు సభ జరిగిందని, అనేక అంశాలు చర్చకు వచ్చాయని వివరించారు. ఈ సమావేశాల్లో 21 బిల్లులను మండలి ఆమోదించిందని, రెండు అంశాలపై స్వల్పకాలిక చర్చ జరిగిందని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో 16 స్టార్ ప్రశ్నలు, రెండు అన్ స్టార్డ్ ప్రశ్నలు, మూడు స్వల్పకాలిక ప్రశ్నలకు, ఒక స్వల్పకాలిక ప్రశ్న(షార్ట్ నోటీస్ ఆన్ ది టేబుల్), రూల్ 311 కింద రెండు నోటీసులకు మంత్రులు సమాధానాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఒక తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు. మండలిలో వైఎస్సార్ సీపీకి 26 మంది, టీడీపీకి 15 మంది, బీజేపీకి ఒకరు, పీడీఎఫ్‌కు ఐదుగురు, స్వతంత్రులు ముగ్గురు, నామినేటెడ్ సభ్యులు ఎనిమిది మంది ఉన్నారని చైర్మన్ ప్రకటించారు.

వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయం

- ఇలా పేరు మార్చేందుకు ఉభయ సభల ఆమోదం
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి వీలుగా సీఆర్‌డీఏ చట్ట సవరణ
- భూముల రీ సర్వే నేపథ్యంలో ఏపీ ల్యాండ్ టైటిలింగ్ బిల్లుకూ గ్రీన్ సిగ్నల్

సాక్షి, అమరావతి: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం పేరును డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా మార్చేందుకు రాష్ట్ర ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన శాస్త్రాల విశ్వవిద్యాలయం సవరణ బిల్లు–2022ను బుధవారం ఉభయ సభల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రవేశపెట్టారు. 1986 నవంబర్ 1వ తేదీన ఏపీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరిట ఆరోగ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. 1998 జనవరి 8వ తేదీన ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా పేరు మార్చారు. ప్రస్తుతం దానిని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా మార్చేందుకు ప్రవేశ పెట్టిన బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. దీంతో పాటు ఏపీ కేపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్‌డీఏ), ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు–2022కు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టిన మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలకు రాజధానిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నప్పుడు కోర్టుల ద్వారా టీడీపీ నాయకులు అడ్డుపడ్డారన్నారు. ఈ క్రమంలో సీఆర్‌డీఏ చట్టంలో పలు సవరణలు చేస్తూ ప్రభుత్వం బిల్లు తీసుకువచ్చిందని తెలిపారు. పేదలకు సీఆర్‌డీఏ పరిధిలో స్థలాల కేటాయింపు, ఇళ్ల నిర్మాణానికి వీలుగా చట్టంలో సవరణలు చేస్తున్నామన్నారు. రాజధాని పరిధిలో స్థానిక సంస్థలకు ఎన్నికైన పాలక మండళ్లు, లేక ప్రత్యేకాధికారుల సిఫారసుతో మాస్టర్ ప్లాన్‌లో సవరణలు చేసేందుకు వీలు కల్పిస్తున్నామన్నారు. మరో వైపు ఏపీ ల్యాండ్ టైటిలింగ్ బిల్లు–2022ను సభల్లో ఆమోదించారు. భూముల రీసర్వే చేస్తున్న నేపథ్యంలో భూయాజమాన్య హక్కుకు సంబంధించి కేంద్రం సూచనలకు అనుగుణంగా కొత్త బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. కొత్త చట్టం ద్వారా భూ యజమానులకు కచ్చితమైన టైటిల్ రిజిస్టర్ నిర్వహిస్తారు. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సవరణ, ఏపీ కార్మిక సంక్షేమ నిధి రెండో సవరణ, ఏపీ మున్సిపల్ లాస్ సవరణ బిల్లు–2022తో కలిపి మొత్తం తొమ్మిది బిల్లులకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి.

సాగుకు దన్ను



“చంద్రబాబు హయాంలో ఐదేళ్లూ కరువే.. 2014లో 238 మండలాలు, 2015లో 359, 2016లో 301, 2017లో 121, 2018 ఖరీఫ్‌లో 347, రబీలో 257 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం చూశాం. అందుకే కరువు–బాబు ఇద్దరూ కవల పిల్లలు అంటారు. ఈ 40 నెలల పాలనలో ఏ ఒక్క ఏడాది ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు.

- సీఎం వైఎస్ జగన్

▶ మొదటి పేజీ తరువాయి

గోదావరి, కృష్ణ, తుంగభద్ర, పెన్నా.. నదులు పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్న అద్భుత ఘట్టాన్ని చూస్తున్నామని చెప్పారు. కృష్ణ, గోదావరి డెల్టాతో పాటు రాయలసీమకు కూడా సాగునీటి ప్రాజెక్టులు, కాలువల ద్వారా అత్యధికంగా నీరు ఇచ్చింది ఈ మూడేళ్లలోనే అని స్పష్టం చేశారు. సగటున భూగర్భ జలాలు వర్షా కాలం తర్వాత 2018లో 12.65 మీటర్లు.. అంటే దాదాపు 42 అడుగుల లోతులో ఉంటే.. 2021లో 5.78 మీటర్లు.. అంటే 19 అడుగులకే అందుబాటులోకి వచ్చాయని వివరించారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

40 నెలల్లో రూ.1.28 లక్షల కోట్ల లబ్ధి

- ఇదివరకెన్నడూ లేని విధంగా ఈ 40 నెలల కాలంలో రైతన్నల కోసం వ్యవసాయ రంగంపై మనం చేసిన ఖర్చు రూ.1,28,634 కోట్లు. వైఎస్సార్ రైతు భరోసా కింద ఇచ్చిన హామీ కంటే మిన్నగా ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 ఇస్తున్నాం. మూడేళ్లలో 52.38 లక్షల రైతున్నలకు రూ.23,875.29 కోట్ల పెట్టుబడి సాయం అందించాం.
- ఆహార ధాన్యాల దిగుబడి ఐదేళ్ల చంద్రబాబు పాలనతో పోలిస్తే సగటున 13.29 లక్షల టన్నులకు పెరిగింది. 2014–19 మధ్య సగటున 154 లక్షల టన్నులుంటే ఈ మూడేళ్లలో 167.24 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి.

గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం

- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ప్రీమియం మొత్తం ఇన్సూరెన్స్ కంపెనీలకు 2012–13కు సంబంధించి రూ.120 కోట్లు, 2018–19కి సంబంధించి రూ.596.40 కోట్లు.. మొత్తం రూ.716 కోట్లు మనం చెల్లించాం.
- ఇప్పుడు రైతులపై పైసా భారం పడకుండా వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం అమలు చేస్తోన్న ఏకైక ప్రభుత్వం మనదే. సీజన్ ముగియకుండానే పంటల బీమా అందిస్తున్నాం. మూడేళ్లలో 44.28 లక్షల మంది రైతులకు రూ.6,684.84 కోట్లు పరిహారం ఇచ్చాం. ఈ–క్రాప్ ఆధారంగా వాస్తవ సాగుదారులకు బీమా రక్షణ కల్పిస్తున్న ప్రభుత్వం ఏపీలో తప్ప దేశంలో ఎక్కడా లేదు. ఈ విషయంలో దేశమంతా మన వైపు చూస్తోంది.
- ఈ క్రాప్‌లో నమోదు చేసుకొని రూ.లక్ష వరకు పంట రుణం తీసుకొని.. ఏడాదిలోగా తిరిగి చెల్లించిన ప్రతి రైతన్నకు వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీని అందిస్తున్నాం. బాబు పెట్టిన బకాయిలతో కలిపి మూడేళ్లలో 65.65 లక్షల రైతులకు రూ.1,282.11 కోట్ల వడ్డీ రాయితీ అందించాం. 2020–21 సీజన్‌తో పాటు ఖరీఫ్–2021కు సంబంధించి వడ్డీ రాయితీని ఈ నవంబర్‌లో జమ చేయబోతున్నాం. టీడీపీ హయాంలో అటకెక్కించిన మరో పథకం సున్నా వడ్డీ పంట రుణాల పథకం. ఈ పథకం కింద 2014 నుంచి 2019 వరకు 39.05 లక్షల మంది రైతులకు బకాయి పెట్టిన రూ.784.71 కోట్ల సున్నా వడ్డీ సొమ్ము మనం చెల్లించాం.

సీజన్ ముగియకుండానే పంట నష్ట పరిహారం

- ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగియకుండానే ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. 2020 ఖరీఫ్ నుంచి ఇప్పటి వరకు 16.67 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయిన 12.15 లక్షల రైతులకు రూ.932.07 కోట్లు అందించాం.
- అంతకు ముందు 2019–20లో పలు ప్రకృతి వైపరీత్యాల వల్ల 1.83 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయిన 1.47 లక్షల మంది రైతులకు రూ.116.63 కోట్లు పెట్టుబడి రాయితీగా ఇచ్చాం. ఇలా మూడేళ్లలో వివిధ రకాల వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన 20.85 లక్షల రైతన్నలకు రూ.1,795.39 కోట్లు అందజేశాం. గత ప్రభుత్వం ధాన్యం బకాయిలు రూ.960 కోట్లు, విత్తన బకాయిలు రూ.430 కోట్లు మనమే చెల్లించాం.

ఆర్బీకేలతో విప్లవాత్మక మార్పులు

- ఆర్బీకేల ఏర్పాటుతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం. గ్రామ స్థాయిలో 10,778 ఆర్బీకేలు ఏర్పాటు చేశాం. వీటిలో 24,424 మంది గ్రాడ్యుయేట్లు, డిప్లమో హోల్డర్స్ గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక, మత్స్య సహాయకులుగా పని చేస్తున్నారు. బ్యాంకింగ్ సేవలను రైతుల చెంతకు తీసుకెళ్లేందుకు బ్యాంకింగ్ కరస్పాండెంట్లను ఆర్బీకేలతో అనుసంధానించాం.
- నీతి ఆయోగ్, ప్రపంచ బ్యాంక్, యూఎన్ (ఐక్యరాజ్యసమితి)కు చెందిన ఎఫ్ఏఓ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు మన ఆర్బీకేలను చూసి ప్రశంసిస్తున్నాయి. ల్యాబ్ టూ ల్యాండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్.. వ్యవసాయ రంగంలో పరిశోధనలు, విప్లవాత్మక మార్పులను రైతులకు పొలాల వద్దకు చేరవేసే ఒక గొప్ప మార్పు చోటు చేసుకుంది. ఆర్బీకేల ద్వారా విత్తనం నుంచి పంట అమ్మకం వరకు రైతన్నను చేయి పట్టుకుని నడిపిస్తున్నాం.
- ఆర్బీకేల పరిధిలో గోదాములు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, జిల్లా స్థాయిలో సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు తీసుకొస్తున్నాం. వీటికోసం అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ కింద రూ.17 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- ఉత్పత్తుల నాణ్యతను తెలుసుకునేందుకు నిర్ధారించుకునేందుకు వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ తీసుకొచ్చాం. గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో 13 ల్యాబ్స్‌తో పాటు మరో 4 రీజనల్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. వీటిలో 70 ల్యాబ్‌ల సేవలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. మిగిలినవి డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.
- వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద ప్రతి ఆర్బీకే పరిధిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నాం. రైతు కమిటీకి 40 శాతం సబ్సిడీపై యంత్రాలను అందిస్తున్నాం.
- 10,778 ఆర్బీకేల్లో రూ.15 లక్షల విలువైన సీహెచ్‌సీలు, వరి ముఖ్య పంటగా ఉన్న 1615 మండలాల్లో కంబైన్డ్ హార్వెస్టర్లతో కూడిన రూ.25 లక్షలతో క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే రూ.691 కోట్లు ఖర్చుచేసి ఆర్బీకే స్థాయిలో 6,781, క్లస్టర్ స్థాయిలో 391 కేంద్రాలు ఏర్పాటు చేశాం. వీటి ద్వారా ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్ ఇతర వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశాం.

రూ.6,903 కోట్లతో పంటల కొనుగోలు

వ్యవసాయం, అనుబంధ రంగాలపై చర్చలో సీఎం వైఎస్ జగన్

- ప్రతి పంటకూ మద్దతు ధర లభించేలా చర్యలు
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు అండగా నిలిచాం
- పారదర్శకంగా ఆత్మహత్యల నమోదు.. పరిహారం రూ.7 లక్షలకు పెంపు
- బాబు హయాంలో ఆత్మహత్య చేసుకున్న 473 మంది రైతు కుటుంబాలకూ సాయం
- కౌలు రైతులకు రుణాలు అందేలా చర్యలు
- పగటి పూట ఉచిత విద్యుత్ కోసం మూడేళ్లలో రూ.27 వేల కోట్లు
- విద్యుత్ మీటర్లపై దుష్ట చతుష్టయం దుష్ప్రచారం
- రైతుల వద్ద నుంచి ఒక్క రూపాయి వసూలు చేయలేదు.. ఇకపై చేయము.. చేయబోము
- రూ.87,612 కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తానని మాట తప్పిన బాబు

సాక్షి, అమరావతి: మనందరి ప్రభుత్వంలో రైతులు నష్టపోకుండా వారు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ రూ.6,903 కోట్లతో 20.10 లక్షల టన్నుల పంటలు కొనుగోలు చేశామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. కష్టపడి పండించిన పంటకు ధర పడిపోతే.. రైతులు ఎంతగా నష్టపోతారో తెలిసిన ప్రభుత్వమని స్పష్టం చేశారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి అండగా నిలిచామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల చివరి రోజైన బుధవారం ఆయన వ్యవసాయం–అనుబంధ రంగాలపై స్వల్ప కాలిక చర్చలో మాట్లాడారు. ఆర్బీకే స్థాయిలో సీఎం యాప్ (కంటిన్యూస్ మానిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొడ్యూస్) తీసుకొచ్చి, దీని ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు. పంటల వారీగా మద్దతు ధరల వివరాలతో ఆర్బీకేల్లో పోస్టర్లు ప్రదర్శిస్తున్నామని చెప్పారు. రేటు పడిపోయినప్పుడు రైతులు ఆర్బీకే దృష్టికి తీసుకొస్తే అక్కడున్న వ్యవసాయ సహాయకులు మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్.. జేసీలను అప్రమత్తం చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో ధాన్యానికి సంబంధించి ఏటా రూ.7 వేల కోట్ల నుంచి రూ.8 వేల కోట్లు ఖర్చు చేస్తే మన ప్రభుత్వం రూ.14 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

“విద్యుత్ మోటార్ల విషయంలో టీడీపీ, చంద్రబాబుతో కూడిన దుష్టచతుష్టయం ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5లు పదేపదే దుష్ప్రచారం చేస్తున్నాయి. మోటార్లకు మీటర్లు పెట్టడం ద్వారా ఏ ఒక్క రైతు నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేసే ప్రసక్తే లేదు. మీటర్ల వల్ల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవు. నాణ్యమైన విద్యుత్‌ను ప్రతి రైతుకు అందించగలుగుతాం. ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ సరిపోతుందా.. లేదా.. తెలుసుకుని మార్పులు చేసుకోవచ్చు. డిస్కంలను ప్రశ్నించే హక్కు రైతులకు వస్తుంది.”

- సీఎం వైఎస్ జగన్

చనిపోయిన రైతుల కుటుంబాలకు భరోసా

- గత ప్రభుత్వంలో వరుస కరువుల ప్రభావం, బాబు హామీలు నమ్మి అప్పు కట్టకుండా వడ్డీలు, చక్రవడ్డీలు పెరగడం, ఇతరత్రా కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్న రైతన్న కుటుంబాలను గతంలో ఎన్నడూ లేని విధంగా మానవతా దృక్పథంతో అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం. పరిహారాన్ని రూ.7 లక్షలకు పెంచాం. ఇందుకోసం ప్రతి కలెక్టర్ వద్ద రూ.కోటి పెట్టాం. గత ప్రభుత్వం తరహాలో కాకుండా రైతు ఆత్మహత్యలు కచ్చితంగా నమోదయ్యేలా చూస్తున్నాం. కౌలు రైతులకు కూడా పరిహారం ఇస్తున్నాం.
- చంద్రబాబు హయాంలో 473 మంది రైతు కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాల్సి వస్తుందన్న ఆలోచనతో వారిని పట్టించుకోలేదు. ఆ కుటుంబాలకు కూడా మనం వచ్చాక రూ.5 లక్షల చొప్పున రూ.23.65 కోట్లు ఇచ్చాం.
- 2019 జూన్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు 308 రైతు కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున రూ.21.56 కోట్లు ఇచ్చాం. 2020లో 260 రైతు కుటుంబాలకు రూ.18.20 కోట్లు ఇచ్చాం. 2021లో రైతు ఆత్మహత్యలు తగ్గాయి. ఆ ఏడాది 126 మంది చనిపోతే, వారి కుటుంబాలకు రూ.8.82 కోట్లు ఇచ్చాం. ఇలా ఇప్పటి వరకు రూ.72.14 కోట్లు పరిహారంగా ఇచ్చాం. 2021–22లో రూ.20 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు రూ.15.34 కోట్లు పరిహారంగా ఇచ్చాం.

కౌలు రైతులకు వెన్నుదన్నుగా నిలిచాం

- కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల నుంచి రుణాలు అందించడం కోసం 2019లో పంటల సాగుదారుల హక్కు చట్టం (సీసీఆర్‌సీ)తీసుకొచ్చాం. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బంది కలగని రీతిలో రైతులతో సమానంగా పథకాలు, రుణాలు అందేలా కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు అందిస్తున్నాం.
- వ్యవసాయానికి పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇందుకోసం రూ.1700 కోట్లు ఖర్చు చేసి ఫీడర్లు, సబ్ స్టేషన్‌లను అప్‌గ్రేడ్ చేశాం. ఏటా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తూ 18.70 లక్షల పంపుసెట్లకు ఉచితంగా పగటి పూట విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. మూడేళ్లలో రూ.27 వేల కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన విద్యుత్ బకాయిలు రూ.9 వేల కోట్లు చెల్లించాం. ఆక్వా రైతులకు కరెంట్ సబ్సిడీ కింద రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

“వ్యవసాయ రంగంలో మనం అమలు చేస్తున్న ప్రతి పథకం 87 శాతం రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తోంది. దళారీ వ్యవస్థ నిర్మూలన, నాణ్యమైన ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు.. పంటల కొనుగోలు, యంత్ర పరికరాలు, పాల సేకరణ ధర పెంపు, పశువుల కోసం అంబులెన్స్‌లు, ఉచిత బోర్లు.. ఇలా పలు విధాలా అన్నదాతలకు అండగా నిలిచాం. ఇవి కాకుండా అమ్మ ఒడి, ఆసరా, చేయూత, ఇళ్ల పట్టాలు.. ఇళ్లు, విద్యా దీవెన, వసతి దీవెన.. తదితర నవరత్నాలూ అందజేయడం ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఊతమిచ్చాం. అయితే ఇవన్నీ చంద్రబాబు, ఎల్లో మీడియాకు మాత్రం కనిపించడం లేదు.”

రైతులను నిలువునా మోసగించిన బాబు

- 2014 ఎన్నికలకు ముందు బేషరతుగా రూ.87,612 కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తానని చెప్పిన బాబు.. తీరా గద్దెనెక్కాక రూ.15 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. బాబు హామీని నమ్మిన రైతుల అప్పులకు వడ్డీలు, చక్రవడ్డీలు పెరిగి, సున్నా వడ్డీ పథకం ఎగిరిపోయి.. మరో రూ.87 వేల కోట్ల మేర నష్టానికి గురయ్యారు. బాబు ఎలా మోసం చేశారో ఈ వీడియో ద్వారా చూద్దాం. (వీడియో ప్రదర్శించారు)
- 2014 ఎన్నికల ముందు 'రైతులు తీసుకున్న అన్ని రుణాలను పూర్తిగా మాఫీ చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది' అని చంద్రబాబు చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక 'రుణమాఫీ ఇచ్చేశాం. అంతా మాఫీ చేస్తానని నీకు ఎవరు చెప్పారు?' అంటూ మాట మార్చారు. రుణ మాఫీ ఒక్కటే కాదు. సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఇలా అన్నింటికి సున్నా చుట్టిన ఘనత ఈ పెద్దమనిషి చంద్రబాబుదే.
- మనందరి ప్రభుత్వం వచ్చాక విప్లవాత్మక చర్యలతో రైతన్నలకు అన్ని విధాలా అండగా నిలిచి వ్యవసాయాన్ని పండుగగా మార్చాం.

కన్యాశుల్కం కాపీలను ఆవిష్కరించిన సీఎం జగన్



సాక్షి, అమరావతి/తిరుపతి మంగళం: సీఎం వైఎస్ జగన్‌ని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కలిశారు. మహాకవి గురజాడ అప్పారావు 160వ జయంతి సందర్భంగా ఆయన రచించిన కన్యాశుల్కం నాటకం పుస్తకం ఐదు వేల కాపీలను భూమన ముద్రించారు. ఆ కాపీలను సీఎం జగన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం బుధవారం శాసనసభలోని సీఎం కార్యాలయంలో జరిగింది. విజయనగరంలో గురజాడ ఇంటికి ఆ కాపీలను బహూకరించి సందర్శకులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు భూమన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణ మోహన్, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. 127 ఏళ్ల క్రితం అనాటి సమాజంలో నెలకొన్న వరకట్నం, బాల్య వివాహాలు వంటి వివిధ సామాజిక రుగ్మతలను రూపు మారేందుకు మహాకవి గురజాడ అప్పారావు కన్యాశుల్కం అనే నాటకాన్ని రచించి సమాజం కళ్లు తెరిపించారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు.

ఏపీలో పెట్టుబడులకు టాటా గ్రూప్ ఆసక్తి

- సీఎం జగన్‌ను కలిసిన టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్
- రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చ
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది: సీఎం జగన్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో మరో పారిశ్రామిక దిగ్గజ సంస్థ టాటా గ్రూపు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. సీఎం నివాసంలో బుధవారం టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో పారిశ్రామిక విధానాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామని, పెట్టుబడులకు సంబంధించి ఎటువంటి సహాయ సహకారాలైనా అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని చంద్రశేఖరన్‌కు ఈ సందర్భంగా సీఎం జగన్ హామీనిచ్చారు. పెట్టుబడులకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ సుశిక్షితులైన మానవ వనరులతో పాటు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల్ వలవెన్, ఏపీఈడీబీ సీఈవో జవ్వాది సుబ్రహ్మణ్యం, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

గవర్నర్, సీఎంకు టీటీడీ ఆహ్వానం



సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, భూమన

సాక్షి, అమరావతి/తిరుమల: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్‌ను టీటీడీ ఆహ్వానించింది. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను బుధవారం కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో సతీ సమేతంగా పాల్గొనాలని కోరారు. అలాగే, వెలగపూడి సచివాలయంలోని ముఖ్యమంత్రి చాంబర్‌లో సీఎం వైఎస్ జగన్‌ను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు ధ్వజారోహణం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

గురజాడ అప్పారావుకు సీఎం జగన్ నివాళి

సాక్షి,అమరావతి: దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా అంటూ గురజాడ కలం నుంచి విరబూసిన దేశభక్తి గేయం నేటికీ ప్రతి ఆంధ్రుని మదిలో ప్రతిధ్వనిస్తూనే ఉందని సీఎం వైఎస్ జగన్ అన్నారు. తెలుగు భాష మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఘన నివాళి అంటూ బుధవారం ఆయన ట్వీట్ చేశారు.

ఆర్టీసీ నాన్ ఏసీ స్లీపర్ 'స్టార్ లైనర్'


సాక్షి, అమరావతి: ఏపీఎస్‌ఆర్టీసీ నూతనంగా ప్రవేశపెడుతున్న నాన్ ఏసీ స్లీపర్ బస్సులకు 'స్టార్ లైనర్' అనే పేరును ఖరారు చేసింది. నాన్ ఏసీ స్లీపర్ బస్సులకు కొత్త బ్రాండ్ పేరు సూచించాలని ప్రజలను ఆర్టీసీ కోరగా, విశేష స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,585 పేర్లను సూచించారు. వాటిలో 'స్టార్ లైనర్' అనే పేరును ఆర్టీసీ కమిటీ ఖరారు చేసింది. ఆ పేరు సూచించిన చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లికి చెందిన బి.సుమతి, రెడ్డప్ప దంపతులను ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు విజయవాడలోని బస్ భవన్‌లో బుధవారం సన్మానించారు. వారికి రూ.10వేలు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, కోటేశ్వరరావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.







Target	Gift	Target	Gift
₹ 5,000	Carpet 68 x 106 cm	₹ 60,000	Hardtop Cabin Luggage
₹ 10,000	Bath Towel	₹ 70,000	Smart Watch
₹ 15,000	Double Bed Sheet	₹ 80,000	Silver Coin Worth ₹ 2,000
₹ 20,000	Heavy Carpet 182 x 198 cm	₹ 90,000	Mixer Grinder Set
₹ 25,000	32-U Dinner Set	₹ 1,00,000	3L Water Geyser
₹ 30,000	Kanter Trio	₹ 1,50,000	Silver Coin Worth ₹ 4,000
₹ 35,000	Double Quilt	₹ 2,00,000	4 Burner Stove
₹ 40,000	Wireless Buds	₹ 2,50,000	20L Microwave Oven
₹ 45,000	Duffle Bag Trolley	₹ 3,00,000	Mobile Phone
₹ 50,000	Bluetooth Headphones	₹ 4,00,000	Semi Automatic WM





నిశ్శబ్దం అంటే ఎల్లవేళలా సంభాషించడం లాంటిది;
అది భాషకు సంబంధించిన శాశ్వత ప్రవాహం.
– రమణ మహర్షి

సాక్షి
గురువారం, సెప్టెంబర్, 22

న్యాయమైన ప్రయత్నం!

మరణశిక్షపై మళ్ళీ ఒకసారి చర్చ మొదలైంది. ఒకే అంశానికి సంబంధించి ఒక్కో కేసులో ఒక్కో రకమైన తీర్పులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తమవుతున్న నేపథ్యంలో అతి పెద్ద శిక్షల విధింపుపై ఆలోచన మొదలైంది. మరణశిక్ష తీర్పుల విషయంలో నిర్ణీత నియమాలు ఏర్పరిచే అంశాన్ని సుప్రీమ్ కోర్టు తనకు తానుగా చేపట్టి, అయిదుగురు సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి సోమవారం నివేదించింది. మరణశిక్షపై వాదనలు ఎప్పుడు, ఎలా వినాలనే దానిపై పరస్పర విరుద్ధ తీర్పులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు భారత ప్రధాన న్యాయమూర్తి సారథ్యంలోని ముగ్గురు సభ్యుల బెంచ్ తెలిపింది. ఆలోచించి, అత్యంత సంయమనంతో విధించాల్సిన ఉరిశిక్షను నేరం రుజువైన రోజే ప్రకటిస్తున్న కోర్టులు, కేసులు ఇప్పుడు అనేకం. అందుకే, శిక్ష పడ్డ వ్యక్తికి ప్రతికూలంగా ఉన్న ప్రస్తుత పద్ధతుల్లో మార్పు కోసం సుప్రీమ్ చేపట్టిన ఈ చర్య కచ్చితంగా ఆహ్వానించదగ్గది.

ఇప్పటికి 42 ఏళ్ళ క్రితం 1980లో బచ్చన్ సింగ్ వర్సెస్ పంజాబ్ ప్రభుత్వం కేసులో అయిదుగురు సభ్యుల సుప్రీమ్ ధర్మాసనం మరణశిక్షను సమర్థిస్తూనే, 'అత్యంత అరుదైన' సందర్భాల్లోనే ఉరిశిక్ష వేయాలంటూ రక్షణ కవచం ఇచ్చింది. గత నాలుగు దశాబ్దాలలో అది ఎంత సమర్థంగా అమలైందంటే అనుమానమే. అరుదైన సందర్భాలంటే ఏమిటనే దానికి ఎవరి వ్యాఖ్యానం వారిది కావడమూ దానికో కారణం. తీవ్రవాద కేసుల్లో తప్ప మిగతావాటిలో మరణశిక్ష విధించరాదంటూ, 2015 నాటి లా కమిషన్ నివేదిక ఏకంగా ఉరిశిక్ష రద్దుకు సిఫార్సు చేసింది. ఇప్పటికే 144కి పైగా దేశాలు మరణశిక్షను రద్దు చేశాయి. భారత్‌లో మాత్రం దీనిపై ఇంకా భిన్నాభిప్రాయాలున్నాయి. అంతకన్నా విచిత్రమేమిటంటే – కొద్దికాలంగా మన దగ్గర మరణశిక్ష తీర్పులు ఎక్కువవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అటు పూర్తి ఉరిశిక్ష రద్దుకూ, ఇటు ప్రతి చిన్న నేరానికీ ఉరిశిక్ష విధించే దూకుడుకూ మధ్య సమతూకం అవసరం. ఉరిశిక్ష విధింపునకు సంబంధించిన విధివిధానాలకు మరింత కట్టుదిట్టం చేసి, అంతటా ఒకే రకమైన ఉన్నత ప్రమాణాలు పాటించేలా చూడడం తప్పనిసరి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే ఏకరూప నియమావళిని రూపొందించే పనిని సుప్రీమ్ భుజానికి ఎత్తుకుంది.

కులం, మతం, వర్గం లాంటి దుర్విచక్షణ ఉరిశిక్ష విధింపుపైనా ప్రభావం చూపుతోందనేది నిష్ఠురసత్యం. ఇది వివిధ అధ్యయనాల మాట. ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీకి చెందిన నేర సంస్కరణల అనుకూలవాద బృందం 'ప్రాజెక్ట్ 39ఏ' 2016లో 385 మంది ఉరిశిక్ష ఖైదీల వివరాలను విశ్లేషించింది. ఉరిశిక్ష పడ్డవారిలో 76 శాతం మంది ఎస్సీ, ఎస్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలు, అల్పసంఖ్యాక వర్గాలవారే. ఇక, నాలుగింట మూడొంతుల మంది ఆర్థికంగా వెనకబడ్డవారు. ఒక వర్గంపై సమాజంలో ఉండే చిన్నచూపు మరణశిక్ష విధింపులోనూ కొనసాగుతోందనిపిస్తోంది. ఇక, 2020లో ఆ బృందమే జరిపిన మరో అధ్యయనంలో ఇంకొక చేదునిజం బయటకొచ్చింది. 2000కూ, 2013కూ మధ్య ఢిల్లీలో కింది కోర్టులు 80 ఉరిశిక్షలు విధించగా, తర్వాత హైకోర్టులో 60 శాతానికి పైగా కేసుల్లో ఆ శిక్ష తగ్గడమో, రద్దవడమో జరిగింది. సమాజంలోని భావావేశాలు సైతం కొన్నిసార్లు ఉరిశిక్ష విధింపునకు దారి తీస్తున్నాయట. ఇలా వివిధ ప్రభావాలు, కోర్టు కోర్టుకూ తీర్పులు మారి పోవడంపై ఇప్పటికైనా నిజాయతీగా దృష్టి పెట్టి, సరిదిద్దాల్సిన అవసరం ఉంది.

నిజానికి, ముంబయ్ 26/11 దాడి, 2001లో పార్లమెంట్‌పై దాడి, 'నిర్భయ' లాంటి తీవ్రమైన కేసుల్లోనే నేరస్థులకు ఉరిశిక్ష అమలవుతోంది. కానీ, దిగువ కోర్టులు ఏటా పదులకొద్దీ కేసుల్లో ఉరిశిక్షలు విధిస్తూనే ఉన్నాయి. ఉరిశిక్ష వేయడానికి వీలు కల్పించే భారత శిక్షాస్మృతిలోని 302వ సెక్షన్, చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం (ఉపా), పసిపిల్లలపై లైంగిక అత్యాచారాలకు సంబంధించిన 'పోక్సో' చట్టం వగైరాలను అవసరానికి మించి అతి చొరవతో చేతుల్లోకి తీసుకుంటున్న సందర్భాలూ ఉన్నాయని విమర్శ. సంపన్న వర్గాలతో పోలిస్తే ఆర్థికంగా నిరుపేదలకు నాణ్యమైన న్యాయసేవలు అందవనేది జగద్విదితం. అలాంటి సందర్భంలో మరణశిక్ష పడ్డ అమాయకులు కోర్టులో తమ వాదనను సమర్థంగా వినిపించుకోలేక అన్యాయమైపోతున్నారు. అందుకే, సర్వోన్నత న్యాయ స్థానం సైతం నేరస్థుడి సామాజిక నేపథ్యం, వయస్సు, విద్యార్హతలు, కుటుంబ పరిస్థితులు, మానసిక స్థితి, శిక్షానంతర ప్రవర్తన లాంటివన్నీ చూడాలంటోంది. ఆ కీలక అంశాలను బట్టి నిందితుడికి ఉరిశిక్ష అమలుపై నిర్ణయం తీసుకోవాలని కింది కోర్టులకు నొక్కి చెబుతోంది. ఆ అంశాల రీత్యా నిందితుడికి శిక్షలో ఉపశమన చర్యలు అందించే వీలు పరిశీలించాలనేదే భావం.

చాలా సందర్భాల్లో సుప్రీమ్ మార్గదర్శకాల స్ఫూర్తిని దిగువ కోర్టులు అక్షరాలా పాటిస్తున్నాయనుకోలేం. ఇప్పటికీ రాజద్రోహం లాంటి కాలం చెల్లిన చట్టాలపై సుప్రీమ్ చూపిన మార్గంలో దిగువ కోర్టులు వెళుతున్నట్టు లేదు. ఐటీ చట్టంలోని 'సెక్షన్ 66ఏ' లాంటివి సుప్రీమ్ కొట్టేసినా, కింది కోర్టులకు అది పట్టినట్టు లేదు. ఈ పరిస్థితుల్లో ఉరిశిక్షల విధింపునకు స్పష్టమైన నియమావళిని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించడమే కాక, దిగువ కోర్టుల్లోనూ అది అమలయ్యేలా చూడాలి. వంద మంది దోషులు తప్పించుకున్నా ఫరవాలేదు కానీ, ఒక్క అమాయకుడికైనా శిక్ష పడకూడదనేది అంతటా అంగీకరించే న్యాయసూత్రం. ఉరిశిక్ష పడుతున్న ఖైదీల విషయంలో అది అమలు కావాలంటే, నిందితుడి తరఫు వాదనలూ సాకల్యంగా వినాలి. అందుకు న్యాయబద్ధమైన అవకాశమిస్తూ, మార్గదర్శకాలు రూపొందించే ప్రయత్నమే ప్రస్తుతం జరగనుంది. అది ఎంత త్వరగా జరిగితే అంత మేలు.

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు భాద్రపద మాసం, **తిథి:** బ.ద్వాదశి రా.12.09 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** ఆశ్లేష రా.2.11 వరకు, తదుపరి మఖ **వర్జ్యం:** ప.1.54 నుండి 3.41 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.9.54 నుండి 10.42 వరకు, తదుపరి ప.2.43 నుండి 3.32 వరకు **అమృతఘడియలు:** రా.12.26 నుండి 2.11 వరకు.

సూర్యోదయం : 5.52
సూర్యాస్తమయం: 5.56
రాహుకాలం : ప.1.30 నుంచి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుంచి 7.30 వరకు

'అదే మా విధానం, మా నినాదం'

విశ్లేషణ



కొమ్మినేని శ్రీనివాసరావు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శాసనసభలో రెండు ప్రధాన అంశాలపై సూటిగా, సుత్తి లేకుండా ప్రసంగించారు. తనదైన శైలిలో ఒక అధ్యాపకుడు పాఠం చెబుతున్న రీతిలో విజువల్స్ వేసి వివరించారు. చాలా స్పష్టంగా రాష్ట్ర ప్రజలందరి డబ్బు తెచ్చి కేవలం 29 గ్రామాలలో వ్యయం చేయలేమనీ, అభివృద్ధి అన్ని ప్రాంతాలకు చేరాలనీ, అదే 'మా విధానం, మా నినాదం' అనీ వ్యాఖ్యానించారు. ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబులా వేదనతో, రోదనతో కాకుండా ప్రజలకు ఒక భరోసా ఇచ్చేలా మాట్లాడారు. పాలనను ప్రజల గడప వద్దకు తీసుకు వెళ్లడమే అసలు వికేంద్రీకరణ అంటూ దాన్ని ఆయన నిర్వచించిన తీరు అందరినీ ఆకట్టుకునేలా ఉంది.

వికేంద్రీకరణ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై శాసనసభలో జరిగిన చర్చ నేపథ్యంలో ఏపీ సీఎం జగన్ పూర్తి స్థాయి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలను మరోసారి లేవనెత్తారు. ప్రతిపక్షాలవారిని పెత్తందార్లతో పోల్చారు. ప్రధాన ప్రతిపక్షం గానీ, జగన్‌ను వ్యతిరేకించే ఈనాడు, తదితర మీడియా సంస్థలు గానీ ఆ ప్రశ్నలకు డొంక తిరుగుడు సమాధానాలు ఇస్తున్నాయే తప్ప, నేరుగా జవాబు ఇవ్వలేకపోతున్నాయి.

చంద్రబాబు నాయుడు అప్పట్లో ఏ అవకాశం వచ్చినా ఆంధ్రప్రదేశ్ కష్టాలలో ఉంది, కట్టుబట్టలతో హైదరాబాద్ నుంచి వచ్చేశాం, జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు, కానీ నేను ఇరవై నాలుగు గంటలు పనిచేస్తున్నా అంటూ రోదన స్వరంతో ప్రసంగించేవారు. ఇక రాజధాని గురించి ఏమని చెప్పేవారు! అది ఇంద్రుడి నగరం, దేవతలు నడయాడే ప్రాంతం, ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మిస్తాం, అమరావతిలో భూములకు కోట్ల రూపాయల ధర వచ్చేలా చేశాను, మొత్తం అమరావతే రాష్ట్రానికి ఆధారం, మొత్తం సంపద అంతా ఇక్కడే సృష్టిస్తున్నాము, అయితే మీరంతా విరాళాలు ఇవ్వండి, బ్రిక్స్ ఇవ్వండి... ఇలా ఉండేది. ఆంధ్రప్రదేశ్ అంటే అమరావతి తప్ప ఇంకేదీ లేదేమో అన్న చందంగా ఆయన మాట్లాడుతుండేవారు. ఆయన చెప్పిన విషయాలనూ, ప్రస్తుతం అమరావతిలోనే అన్నీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేస్తున్న వారు ఇచ్చిన నినాదం చూస్తే అసలు విషయం అర్థం అవుతుంది. నారా హమారా! అమరావతి హమారా! అని వారు నినాదాలు ఇస్తూ, ప్లకార్డులు పెట్టుకుని సాగుతున్నారట. అమరావతి మాత్రమే హమారా! ఆంధ్రప్రదేశ్ కాదు అని చెబుతున్నట్లుగా ఉందా? ఆ రకంగా చంద్రబాబు 29 గ్రామాలకు చెందిన నేతగా మాత్రమే మిగిలిపోయారని అనుకోవాలా?

జగన్ వికేంద్రీకరణపై తన స్పష్టమైన విధానాన్ని మరోసారి ప్రకటించారు. తదుపరి ఉత్తరాంధ్రకు చెందిన మంత్రి గుడివాడ అమరనాథ్ వచ్చే విద్యా సంవత్సరం నాటికి విశాఖ పాలన రాజధాని అవుతుందని ప్రకటించడం విశేషం. అమరావతికి గానీ, ఇక్కడి ప్రజలకు గానీ తాము వ్యతిరేకం కాదనీ, ఇక్కడ శాసన రాజధాని ఉంటుందనీ జగన్ తెలిపారు. ఒక్క అమరావతిలోనే అన్నీ కేంద్రీకృతమైతే మిగిలిన ప్రాంతాల సంగతేమిటని అడిగారు. అసలు వికేంద్రీకరణ అంటే ఏమిటన్నది ఆయన నిర్వచించిన తీరు అందరినీ ఆకట్టుకునేలా ఉంది. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా పాలనను ప్రజల గడప వద్దకు తీసుకు వెళ్లడం, వాటిలో మన పిల్లలు లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం వికేంద్రీకరణ అని అన్నారు. పెన్షన్లను వృద్ధుల ఇళ్లవద్దకు తీసుకెళ్లి ఇవ్వడం వికేంద్రీకరణ అని చెప్పారు. ఊరూరా రైతు భరోసా కేంద్రాలు, విలేజీ క్లినిక్స్ ఏర్పాటు వికేంద్రీకరణ అవుతుందని తెలిపారు. అమ్మ ఒడి ద్వారా



తల్లులకు ఏటా పదిహేను వేల రూపాయల చొప్పున ఇవ్వడం ద్వారా విద్యా వ్యాప్తి చేయడం, నాడు–నేడు కింద స్కూళ్లను వేల కోట్ల వ్యయంతో బాగు చేయడం వికేంద్రీకరణ అన్నారు. ఇలా ఆయా అంశాలను గతంలో ఏ ముఖ్యమంత్రీ చెప్పలేని రీతిలో జగన్ చెప్పారన్న భావన కలుగుతుంది. ఆయన చెప్పిన వాటిలో దేనినీ ప్రతిపక్షం తోసి పుచ్చలేని పరిస్థితి. అందుకే సాధ్యమైనంతవరకూ శాసనసభ చర్చలో పాల్గొనకుండా ఏదో రచ్చ చేసి బయటకు వెళ్లిపోతున్నారనిపిస్తుంది.

అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్‌పై మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలుగుదేశం నేతల పేర్లు చదివినప్పుడు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అభ్యంతరం చెప్పారు. అయినా బుగ్గన మాత్రం తన వాదనకు కట్టుబడి ఎక్కడో అనంతపురంలో ఉండే కేశవ్ కుటుంబ సభ్యులు అమరావతి ప్రాంతంలో రాజధాని నోటిఫికేషన్ రావడానికి ముందు ఇక్కడ మారుమూల గ్రామంలో భూములు ఎలా కొనగలిగారని ప్రశ్నించారు. అలాగే చంద్రబాబు నాయుడుకు చెందిన హెరిటేజ్ సంస్థ 14 ఎకరాల భూమిని కొన్న వైనం, ఆ భూమి వద్ద రింగ్ రోడ్డును మలుపు తిప్పిన తీరు మొదలైనవి మరోసారి చెప్పి టీడీపీని ఆత్మరక్షణలో పడేశారు. అయితే టీడీపీ ఒక్క పాయింట్ మాత్రం వేయగలిగింది. కోర్టులో కొట్టేసిన తర్వాత మూడు రాజధానులపై ఎలా ముందుకు వెళతారని ప్రశ్నించింది. దానికి ప్రభుత్వం జవాబు ఇవ్వలేదు. బహుశా వ్యూహాత్మకంగా అలా చేసి ఉండవచ్చు. ఆ తర్వాతి రోజున సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లడం ద్వారా జవాబు ఇచ్చినట్లయింది. రాజధానిపై అసలు చట్టం చేసే అధికారం లేదని ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం ఆక్షేపించింది.

కాగా శ్రీ బాగ్ ఒడంబడిక, శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణన్ కమిటీలు వికేంద్రీకరణపై చేసిన సిఫారసుల గురించీ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్ల గురించీ టీడీపీ ప్రస్తావించడానికి వెనుకంజ వేసింది. అమరావతిలోని ముప్పైవేల మంది రైతులేకాక, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు కూడా తనకు ముఖ్యమేనని జగన్ చెప్పారు. అభివృద్ధి అంతా అమరావతిలోనే ఉండాలంటూ ఉత్తరాంధ్రకు వెళ్లి అక్కడి దేవుడిని మొక్కుతారా? ఇది ఆ ప్రాంతంవారిని రెచ్చగొట్టడం కాదా అని నిలదీశారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలతో అమరావతిని పోల్చడాన్ని ఆక్షేపించి, వాటికీ అమరావతికీ ఉన్న తేడాను జగన్ వివరించారు. విశాఖపట్నంలో పదివేల కోట్లు పెడితే అన్ని వసతులూ సమకూరతాయనీ, అదే అమరావతిలో లక్ష కోట్లు వ్యయం చేసినా సరిపోవనీ తెలియజేశారు. కరోనా పరిస్థితులు ఉన్నా, ఆర్థిక మాంద్యం రాకుండా చేయడంలో, జీడీపీ తగ్గకుండా చేయడంలో ఏపీ సఫలం అయిందంటూ... కేంద్రం అప్పులు, రాష్ట్రం చంద్రబాబు హయాంలో చేసిన అప్పులు, తన హయాంలో చేసిన అప్పులను పోల్చి చూపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ఒక వ్యాఖ్య ఆసక్తికరమైనది. చంద్రబాబు హయాంలో గానీ, తన ప్రభుత్వంలో గానీ రాష్ట్ర బడ్జెట్ దాదాపు ఒకేలా ఉందనీ, కానీ తాను అమలు చేసిన అమ్మ ఒడి, చేయూత, ఆసరా, విద్యా దీవెన, బడులు, ఆస్పత్రుల నాడు–నేడు తదితర కార్యక్రమాలను చంద్రబాబు ఎందుకు అమలు చేయలేకపోయారనీ ప్రశ్నించారు.

ఒక రకంగా జగన్ ధైర్యాన్ని మెచ్చుకోవాలి. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిత్యం రోదనలే వినేవారం. కానీ జగన్ అలా చేయకుండా ఆర్థిక ఆరోగ్యం బాగానే ఉందంటూ, చంద్రబాబు తన ఆరోగ్యం బాగు గురించి చూసుకోవాలని చమత్కరించారు. జగన్ ప్రసంగం తర్వాత ఈనాడు యధాప్రకారం మరో ఏడుపుగొట్టు విశ్లేషణ ఇచ్చింది. ఆర్థిక పరిస్థితి బాగుంటే ఈ కష్టాలు ఎందుకంటూ ఆయా పెండింగ్ బకాయిల గురించి ప్రశ్నించింది. అంతే తప్ప జగన్ తాను చెప్పిన విధంగా హామీలు ఎలా నెరవేర్చారన్న సంగతి రాయడానికి మాత్రం వారికి చేతులు రాలేదు. ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వం అన్నాక పెండింగ్ బకాయిలు ఉంటాయి. ఆర్థిక ఆరోగ్యం బాగుందంటే ఎవరికీ ఒక్క రూపాయీ బకాయి లేదని కాదు. చంద్రబాబు టైమ్‌లో వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టి ప్రభుత్వం దిగిపోతే, వాటిని కూడా ఈ ప్రభుత్వం ఎలా చెల్లించింది? చంద్రబాబు అంత సమర్థుడైతే అలా బాకీలు పెట్టకూడదు కదా. ఆ విషయాలేవీ ఈనాడు ఎందుకు ప్రశ్నించలేదు? టీడీపీ ఓడిపోయాక జగన్ ప్రభుత్వానికి వంద కోట్లే అందుబాటులో ఉన్నాయనీ అదేదో గొప్పగా, భలే అయిందిలే అన్నట్లు రాసింది కదా?

స్థూలంగా చూస్తే జగన్ ఫెయిర్ రాజకీయం చేస్తుంటే, చంద్రబాబు మాత్రం డొంక తిరుగుడు రాజకీయానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. దానికి కారణం తన వద్ద జగన్ అడిగే ప్రశ్నలకు జవాబులు లేవు కాబట్టే! అందుకే ఏదో ఒక సాకుతో సభకు కూడా రావడం లేదు.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

వదిలేయరాదూ!



కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మని నేను మరోసారి రాహుల్ గాంధీని అభ్యర్థిస్తాను అంటున్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్. ఆఆఆఆఆఆపండీ!

– నారాయణీ బసు, రచయిత్రి

ఎదురయ్యే ప్రశ్న



ముంబయి పేయింగ్ గెస్ట్ ఓనర్స్: మీదే కులం?
నా స్నేహితురాలు: మాకు కులం లేదు. మేము ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజనులం.

– తొంగమ్ రైనా, జర్నలిస్ట్

సరైన పెట్టుబడేనా?



ఒకవేళ ముఖేష్ అంబానీ గనక 50 కోట్ల డాలర్ల ఖర్చుతో బహుళ అంతస్థుల భవనం 'అంటీలీయా' నిర్మించకుండా, తన పాత బంగళాలో నివసించివుండి, ఆ సొమ్మును 1998లో అదానీ గ్రూప్ స్టాకుల్లో పెట్టుబడి పెట్టివుంటే, ఆయన ఇప్పుడు ప్రపంచంలోనే రెండో అత్యంత శ్రీమంతుడు అయివుండేవారు.

– గౌరవ్ దాల్మియా, వ్యాపారవేత్త

విప్లవ నాట్యం



"నేను నాట్యం చేయలేకపోతే విప్లవం వచ్చి ఏం ప్రయోజనం?" అని ఒకప్పుడు పొలిటికల్ యాక్టివిస్ట్ ఎమ్మా గోల్డ్‌మాన్ ప్రశ్నించింది. ఇరాన్ మహిళలు వీధుల నుంచి స్పందిస్తున్నారు. నాట్యం చేయండి చెల్లెళ్లూ! అణిచివేత అంతమయ్యేవరకూ నాట్యం చేయండి.

– ఈజే తెమెల్‌కురాన్, టర్కీ జర్నలిస్ట్

నవ్వుల రాజు



తన నవ్వులు, హాస్యం, సానుకూల శక్తితో కమెడియన్ రాజూ శ్రీవాస్తవ మన జీవితాల్ని వెలిగించారు. ఆయన మనల్ని త్వరగా వదిలివెళ్లారు. కానీ సంవత్సరాలుగా ఆయన చేసిన పని అసంఖ్యాక జనాల గుండెల్లో నిలిచే ఉంటుంది. ఆయన మరణం బాధాకరం. ఆయన కుటుంబానికీ, అభిమానులకూ నా సంతాపం. ఓం శాంతి.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

గట్టి నేపథ్యం వల్ల...



వర్ణవివక్ష ఉన్న దక్షిణాఫ్రికాలో సొంతంగా పచ్చల గని కలిగిన కుటుంబం నుంచి ఎలాన్ మస్క్ వచ్చారు. ఐబీఎంతో ఒప్పందం కుదిరేలా బిల్‌గేట్స్ తల్లి మైక్రోసాఫ్ట్‌కు సాయం చేశారు. గరాజ్ తరహాలో మొదలైన జెఫ్ బెజోస్ వ్యాపారానికి ఆయన తల్లితండ్రులు పావు మిలియన్ డాలర్లు సమకూర్చారు. స్వయంకృషితో పైకొచ్చిన కోటీశ్వరులు అనడం మాయ!

– రాబర్ట్ రీచ్, ప్రొఫెసర్

చీతాల పరిచయం



ఇది పునఃపరిచయం కాదు, పరిచయమే. ఇండియాలో ఆ మధ్య అంతరించిపోయిన ఒక జాతిని తిరిగి మనం పునః పరిచయం చేయడం లేదు. దానికి బదులుగా ఇంతకుమునుపు ఎప్పుడూ ఇక్కడ లేని 'చీతా' (చిరుత)లను ఈ అడవులకు 'పరిచయం' చేస్తున్నాం. బహుశా బలూచిస్తాన్ ప్రాంతంలో ఆ రకమైన చీతాలు ఉండేవి; కానీ ప్రస్తుత ఇండియాలో కొన్ని శతాబ్దాల నుంచీ ఇవి లేవు.

– ఆదిత్య డిక్కీ సింగ్, వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

మనువును జయించిన విశ్వనరుడు

సందర్భం




డొక్కా మాణిక్యవరప్రసాద్

"కులమతాలు గీచుకున్న గీతల జొచ్చి / పంజరాన గట్టుపడను నేను నిఖిల లోకమెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను" అంటూ విశ్వమానవతను ప్రకటించాడు తన కవిత్వం ద్వారా జాషువా మహాకవి. తాను నమ్మిన విలువల్ని, సిద్ధాంతాల్ని తన రచనల ద్వారా నిక్కచ్చిగా ప్రకటించాడు. తన సాహితీ ప్రస్థానంలో సామాజికంగా ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా వెనుదిరగలేదు. కులమతాల దాడులకు వెరవక తన ప్రస్థానాన్ని కొనసాగించాడు. 'పలుకాకుల ముూకలు అసూయ చేత నన్ను ఏవిధంగా దూషించిన నా సాహితీ సౌరభం మాయమై పోద'నీ, 'నన్ను వరించిన శారద లేచిపోవునే' అని అన్నాడు. 'ప్రపంచం ఎట్లా నిర్ణయించిన నాకు కొదవలేదు నేను విశ్వనరుడను' అని ప్రకటించాడు. కసరి బుసగొడుతున్న నాగరాజుల వైపు కవితా దివిటీలను విసిరాడు. కేవలం విశ్వమానవతను ప్రకటించడమే కాకుండా తన కవితా ప్రస్థానమంతటా జాగరూకుడై కవిత్వమై ప్రతిస్పందించాడు.

జాతీయోద్యమ కాలంలో జాతి జనుల్లో భారతమాత గొప్పతనాన్ని చాటి చెప్పే అనేక విషయాలను తన కవిత్వంలో పొందుపరచాడు. సింధు గంగా నదులు జీవజల క్షీరాన్ని నిరంతరాయంగా ప్రవహింపజేస్తూ తమ సంతానాన్ని పోషించుకుంటున్నదని పచ్చి బాలింతరాలుగా కన్న దేశాన్ని కీర్తించాడు. తద్వారా ప్రజల్లో దేశభక్తిని పాదుకొల్పాడు. దేశాన్ని గతంలో పాలించిన రాజుల వైభవాన్నీ, తాత్విక మార్గదర్శకులుగా ఉండిన మహనీయుల గురించీ, విశ్వవిఖ్యాతి చెందిన వారి ఘనతను గురించీ ప్రజలకు కనువిప్పు కలిగించే విధంగా, జాతీయభావాలు ఉప్పొంగేలా కవిత్వం రాసిన పద్యాల పరుసవేది జాషువా. బుద్ధుని తాత్విక చింతనలోని సారాంశాన్ని వర్ణిస్తూ... 'రెండు వేల ఐదువందల ఏళ్ళు గడిచినా నీ కమనీయ బోధలకు నిగ్గు రవ్వంత కూడ తగ్గలేదు' అంటాడు. అశోకుని వంటి మహా చక్రవర్తుల గుండెలను సైతం బౌద్ధం పెళ్ళగించి అహింసా సిద్ధాంతం వైపు మళ్ళించిందని పేర్కొన్నాడు. మరో సందర్భంలో భారతీయ సంస్కృతీ ఔన్నత్యాన్ని విశ్వసభల్లో చాటిన మహనీయుడు స్వామి వివేకానంద గొప్పదనం గురించి 'వివేకానంద' అనే ఖండికలో వివరించాడు.

పేదరికం, అవమానాలతో కుంగిపోక ధీరోదాత్తునిలా ఎదుర్కొని విశ్వనరుడి స్థాయికి ఎదిగాడు. నవయుగ కవి చక్రవర్తిగా కీర్తినొందాడు. తెలుగుదనాన్ని తన పద్యంలో జాలువార్చి స్వచ్ఛమైన తెలుగుభాషకు ప్రాణప్రతిష్ఠ చేశాడు. అటు సంప్రదాయ సాహిత్య సంస్కారాన్నీ, ఇటు ఆధునికతనూ మేళవించి తన సాహిత్య ప్రస్థానాన్ని కొనసాగించాడు. కావుననే జాషువా పద్యం జానపదుల నాలుకలపై జీవించి వుంది. ఇంతటి ప్రాచుర్యం పొందిన కవి తెలుగు భాషలో అరుదని చెప్పొచ్చు.

జాషువా సాహిత్యంలో భారత పురాణ పురుషులే గాక, ప్రపంచ శాంతికి సత్యం, అహింస వంటి ఆయుధాలను అందించిన గౌతమ బుద్ధుడు, అహింసామూర్తి గాంధీ, సామాజిక తత్వవేత్త అంబేడ్కర్ వంటి మహనీయులు అందరూ దర్శనమిస్తారు. బుద్ధుని బోధనల్లోని అహింసా తత్వాన్నీ, విశ్వమానవ ప్రేమనూ, ఏసుక్రీస్తు బోధనల్లోని శాంతి, కరుణ, సత్యం, సౌశీల్యాన్నీ ఆయన ప్రజల్లో దేశభక్తిని పాదుకొల్పేవిగా పేర్కొన్నాడు. ఆయన దృష్టిలో జాతీయత అంటే అన్ని మతాలు సహనంతో కలగలసి జీవించడం. ఏసుక్రీస్తు చెప్పినట్లు 'నీవలే నీ పొరుగువారిని ప్రేమించడం'. సామాజిక సమానత, సంక్షేమం కోసం కవిత్వం రాశాడు. 'కాందిశీకుడు' రచనలో 'కపాలం' ద్వారా మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు తొలగిపోయి విశ్వ సమానతా భావం, విశ్వ సోదరభావం పెంపొందినపుడే జాతీయతా భావం ఆవిర్భావం జరుగుతుందని చెబుతాడు.



నా జాతి నాయూరు నాదేశమని పొంగు
స్వార్థీ మానము శూన్యమయిన దాక
విశ్వసౌభ్రాత్రంబు వెలయించునైక్య సం
ఘవ్యాప్తిదిశల పెంపారు దాక... అంటాడు.

మహాత్ముడి అకాల మరణానికి దిగ్భ్రాంతికి గురయిన జాషువా 'బాపూజీ' లఘు కావ్యాన్ని రచించాడు. గాంధీజీ అహింసా సిద్ధాంతాల పట్ల అత్యంత ప్రేమాదరణను కనబరచిన ఆయన ఈ కావ్యానికి ముందు మాటగా 'వినతి'ని రాస్తూ 'ప్రపంచ చరిత్రలో నెట్టివాడు నీయుగమున గడింపని కీర్తి సతదార్జించి, అనుంగు బిడ్డలగు భారతీయుల కంకిత మొనర్చినాడు. ప్రతిఫలముగా తనకు లభించినది బలవన్మరణము. భస్మస్వరూపము. అది తలంపరాని విషమ ఘడియ'. 'నాడు రాలిన యశ్రు కణములే ఈ కావ్యము' అంటాడు. బాపూజీ కావ్యంలో జాషువా హృదిలో ముద్రించుకున్న చిత్రం దృశ్యమానంగా కళ్ళకు కట్టి కనిపిస్తుంది. అహింసావాదిగా కరుణా మూర్తిగా, సంఘ సంస్కర్తగా, హిందూ ముస్లిం సమైక్యతావాదిగా గాంధీజీని చిత్రించాడు.

గోచిపాత గట్టుకొని జాతి మానంబు
నిలిపినట్టి ఖదరు నేతగాడు
విశ్వసామరస్య విజ్ఞాన సంధాత
కామిత ప్రదాత గాంధితాత" అంటాడు.

గాంధీ సైద్ధాంతిక నిష్ఠను, నైతికతను మనఃపూర్వకంగా ఒప్పుకున్నాడు. ఆచరింప దగినవిగా భావించాడు. ఈ నేపథ్యంలో ఆయన 'నివసించుటకొక నిలయము తప్ప గడన చేయుటకు ఆశపడను' అన్నాడు. 'ఆలు బిడ్డలకు ఆస్తి పాస్తులు గూర్చ పెడత్రోవలో కాలు పెట్టను' అన్నాడు. ఈ నైతిక, సామాజిక నిష్ఠను గాంధీజీ దృక్పథం నుండి జాషువా గ్రహించాడు.

ఆయన దృష్టిలో దేశభక్తి, విశ్వమానవత ప్రాధాన్యాలు. నిత్యం అనేక సామాజిక అవరోధాలను ఎదుర్కొన్నా, తాను మాత్రం జాతీయతా దృక్పథంతోనూ, విశ్వమానవ తత్పరతతోనూ రచనా వ్యాసంగాన్ని కొనసాగించాడు. మహాకవి దృష్టిలో దేశభక్తీ, విశ్వమానవతా రెండూ నాణేనికి రెండు వైపుల వంటివి. జీవించినంత కాలం ఈ సైద్ధాంతిక భూమికకు కట్టుబడే పనిచేశాడు. కాబట్టే బుద్ధుడు, మహాత్ముడు తనకు ఆరాధ్యులుగా భావించాడు.

వ్యాసకర్త ఏపీ ప్రభుత్వ విప్, మాజీమంత్రి
(జాషువా జయంతి వారోత్సవాలు నేటి నుంచి ఈ నెల 28 వరకు గుంటూరులో జరుగుతున్న సందర్భంగా)

భగవంతుడు దగ్గరివాడు

ఐతరేయ మహర్షి దర్శించినదవటంవల్ల ఈ ఉపనిషత్తు అతని పేరనే ప్రసిద్ధమై ఐతరేయ ఉపనిషత్తు అనబడింది. ఇందులో ఉన్న మూడు అధ్యాయాల్లో ముప్పై మూడు మంత్రాలు ఉన్నాయి. మొదటి అధ్యాయం ఇలా చెబుతున్నది. మొదట్లో భగవంతుడు తప్ప ఇంకేదీ లేదు. ఆ భగవంతుడు అనుకొన్నాడు, 'నేను లోకాలను సృష్టిస్తాను' అని. అలా అనుకొని ఐదు లోకాలను సృష్టించాడు. తరువాత లోక పాలకులను సృష్టించాడు.

తరువాత దేవుని నుండి విశ్వమూ, సమస్త జీవరాశులూ వచ్చాయి. ఆ జీవుల్లో ఆకలిదప్పులు కల్పించబడ్డాయి. ఆకలిదప్పులకు లోనైన జీవులు సంసారమనే సముద్రంలో పడ్డారు. తరువాత తరువాత బ్రహ్మదేవుడు ఆహారాన్ని సృష్టించాడు. అటు తరువాత మనిషి నడినెత్తిని చీల్చుకొని లోపలికి ప్రవేశించాడు. మనిషి ఆలోచన చేసి తన శరీరంలోనే అంతటా వ్యాపించి భగవంతుడు ఉండటం కనుగొన్నాడు. భగవంతుడు తనకు చాలా దగ్గరివాడు అని తెలుసుకొన్నాడు. ఇలా మొదటి అధ్యాయం పూర్తవుతుంది.



రెండవ అధ్యాయంలో ప్రాణం ఎలా రూపొందుతుందో, మనిషికి ఉన్న మూడు జన్మలు ఏవో వివరించబడింది. మూడవ అధ్యాయంలో ఆత్మను గురించిన విచారణ చేయబడింది. సర్వమూ ఆత్మే. సమస్తానికీ ఆధారం ఆత్మే. ప్రజ్ఞానమే, మహాచైతన్యమే ఆత్మ. ఇట్లా ఆత్మను తెలుసుకొన్న వ్యక్తి, శరీరం నశించగానే స్వర్గానికి వెళ్తాడు. అక్కడ కోరికలన్నింటినీ నెరవేర్చుకొని అమరత్వ సిద్ధిని పొందుతాడు అని ఉపనిషత్తు ముగింపు వాక్యం పలుకుతుంది.

నాలుగు మహా వాక్యాల్లో ఒకటైన 'ప్రజ్ఞానం బ్రహ్మ' ఈ ఉపనిషత్తు నుండే గ్రహింపబడింది.

– దీవి సుబ్బారావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

ఆన్‌లైన్‌లో దసరా దర్శన టికెట్లు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇంద్రకీలాద్రిపై నిర్వహించే దసరా మహోత్సవాల్లో అమ్మవారి దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు ఆలయ అధికారులు బుధవారం తెలిపారు. రూ.100, రూ.300 టికెట్లతో పాటు వీఐపీల కోసం ప్రత్యేకంగా కేటాయించిన రూ.500 టికెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే దసరా మహోత్సవాల్లో వీఐపీల కోసం ప్రతి రోజు 10,000 టికెట్లను అందుబాటులో ఉంచారు. ఆన్‌లైన్‌లో 6,000 టికెట్లతో పాటు ఆఫ్‌లైన్‌లో మరో 4,000 టికెట్లు అందుబాటులో ఉంటాయి. ఆఫ్‌లైన్‌లో టికెట్లు స్టేట్‌గెస్ట్ హౌస్, పున్నమి ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్ వద్ద కౌంటర్లలో అందుబాటులో ఉంటాయి. ఆన్‌లైన్ టికెట్లను www.kanakadurgamma.orgలో బుక్ చేసుకోవాలి.

రెండునెలల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయండి

సీఆర్‌డీఏ అధికారులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: విజయవాడ, గుంటూరు జిల్లాల నుంచి హైకోర్టుకు వచ్చే రహదారుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని సీఆర్‌డీఏ అధికారులు హైకోర్టుకు నివేదించారు. కరకట్ట విస్తరణ పనులు జరుగుతున్నాయని, అందువల్ల విద్యుత్ దీపాల ఏర్పాటునకు కనీసం మూడునెలల సమయం పడుతుందని సీఆర్‌డీఏ తరపు న్యాయవాది వివరించారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. రెండునెలల్లో వీధిదీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ దొనడి రమేశ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. హైకోర్టుకు వచ్చే మార్గంలో విద్యుత్ దీపాలు, తగిన రోడ్లు, భద్రత ఏర్పాటు చేసేలా పురపాలకశాఖ, సీఆర్‌డీఏ, పోలీసు అధికారులను ఆదేశించాలంటూ హైకోర్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అక్కెన వేణుగోపాలరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము, పెనుగంచిప్రోలు, N.T.R. జిల్లా

NIT No. C1/1075/2016 — **టెండరు ప్రకటన** — Dated: 18-09-2022

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు వివిధ అభివృద్ధి పనులకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. వివరముల కొరకు www.tender.apeprocuremetn.gov.in నందు చూడగలరు.

శ్రీ ఇంజం చెన్నకేశవరావు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు — సం/- N.V.S.N. మూర్తి, సంయుక్త కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

శ్రీ దేశమ్మ దేవస్థానము

టి.ఆర్.కండ్రిగ (గ్రా), నగరి (మం), చిత్తూరు జిల్లా.

NIT No.COE/619/2021 — Dt: 28.12.2021

ఇ.-ప్రొక్యూర్‌మెంట్ టెండర్

దేవాలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వార టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

యం.వేణుబాబు, ఛైర్మన్, ధర్మకర్తల మండలి — ఇ.మునిశేఖర్, కార్యనిర్వహణాధికారి

పురపరిపాలనా శాఖ, పిడుగురాళ్ళ పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.220.42లక్షల విలువ గల 12నెం.ల పనులకు టెండరు ఐ.డి. నెంబర్లు 545104,545105, 545106, 545107, 545108, 545109, 545112, 545113, 545116, 545117, 545124, 545548 తేది.22-09-2022 న మునిసిపల్ జనరల్ ఫండ్స్ క్రింద టెండర్లు ఆహ్వానించడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నందు చూడగలరు. టెండరు దాఖలు చేయుటకు చివరి తేది: 29-9-2022

కమీషనరు, పిడుగురాళ్ళ పురపాలక సంఘం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — రెవెన్యూ శాఖ

ఇ.-ప్రొక్యూరమెంట్ టెండరు ప్రకటన

Rc.No.Rev 05-22021/142/2022-K (Resurvey) — తేది:21-09-2022

పని పేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రీసర్వే నిర్వహించుట కోసం 250 GNSS రోవర్స్ సేకరణ. బిడ్ టెండర్ డాక్యుమెంట్ అమ్మకం కోసం తెరుచు తేది, సమయం: 21-09-2022 ఉ.10.30 గం., బిడ్ టెండర్ డాక్యుమెంట్ అమ్మకం కోసం ముగింపు తేది, సమయం: 30-09-2022 మ.3.00 గం., ప్రీ-బిడ్ సమావేశం తేది, సమయం: 26-09-2022 మ.3.00 గం., టెండర్ల దాఖలు కోసం చివరి తేది, సమయం: 30-09-2022 సా.5.00 గం. బిడ్ల ఆన్‌లైన్ డౌన్‌లోడింగ్/ దాఖలు కోసం దర్శించండి: www.apeprocurement.gov.in. సవివరమైన టెండరు ప్రకటన కోసం దర్శించండి: www.ccla.ap.gov.in/ccla

DIPR RO No.6001/CL/Advt/1/1/2021-22, Dt: 21.09.2022 — సం/- కమీషనర్, SS & LRs, విజయవాడ

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice

Tender Notice No. 2-1/NCAP Funds/ EE&SE/Knl/22-23, dt. 21-09-2022 (Short Tender) & Tender Notice No.37-1/General Funds/EE&SE/Knl/22-23, dt. 21-09-2022 (Short Tender)

Name of the Scheme	NCAP Funds	General Funds
No. of Works	01	01
Bid document download starting date	22/09/2022 at 5:30 P.M	22/09/2022 at 5:30 P.M
Bid document download end date	26/09/2022 at 5:30 P.M	30/09/2022 at 5:30 P.M
Last Date & Time for receipt of Bids	26/09/2022 at 5:30 P.M	30/09/2022 at 5:30 P.M
Commercial Bid Opening Date	26/09/2022 at 5:30 P.M	30/09/2022 at 5:30 P.M

Further details can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in. For Contact: 9849908497, 8008403996

Sd/- A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

2వ అంతస్తు, ప్లాట్ నం.9, సర్వే నం.49, IT పార్క్, మంగళగిరి - 522503
ఇ-మెయిల్: aphmhidc@gmail.com & ed.apmsidc16@gmail.com

Tender Notice No.11/APMSIDC/2022-23, తేది: 20-09-2022

దిగువ తెలిపిన పనుల కోసం APMSIDC వారి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం (https://tender.apeprocurement.gov.in) ద్వారా టెండర్లు కోరుతున్నారు. ఎక్విప్‌మెంట్ వింగ్: 1) ఆంధ్రప్రదేశ్‌లోని కొత్త మెడికల్ కాలేజీలకు మేజర్ ఎక్విప్‌మెంట్ సేకరణ మరియు సరఫరా 2) APSACS కు 8 మొబైల్ ICTC వ్యాన్స్ సేకరణ మరియు సరఫరా 3) NHM ఫండ్స్ క్రింద అం.ప్ర లోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్స్‌కు ఎక్విప్‌మెంట్ మరియు ఇతర ఐటమ్స్ సేకరణ మరియు సరఫరా చేయుట. సం/- మేనేజింగ్ డైరెక్టర్

DIPR RO No.1276PP/CL/Advt/1/1/2021-22, Dt: 21.09.2022

పశువుల వేలము నోటీసు

NTR పశు వైద్య కళాశాల, పశుగణక్షేత్రసముదాయము, గన్నవరం నందు తేది: 14.10.2022 శుక్రవారం దిగువన పేర్కొనబడిన పశువులు వేలం వేయబడును.
గేదె-1, పడ్డ-1, దున్నపోతు-1, దున్నపోతు దూడలు-17, మేకపోతులు-3, గొర్రెపోతులు-21, గొర్రె-1 వివరముల కొరకు ఆచార్యులు పశుగణక్షేత్ర సముదాయము, NTR పశువైద్య కళాశాల, గన్నవరం వారిని పని దినములలో సంప్రదించగలరు.

Dr. NTR UNIVERSITY OF HEALTH SCIENCES: A.P
VIJAYAWADA – 520 008

APPOINTMENT OF CONTROLLER OF EXAMINATIONS NOTIFICATION

Applications are invited from the eligible candidates for the post of Controller of Examinations in the University on foreign service deputation as per G.O.(P) No. 10, Finance & Planning (FW.FR-II) Dept., dated 22.01.1993 and its amendments.

Last date for receipt of filled-in application through proper channel alongwith enclosures is **20.10.2022 by 05.00 PM**

Visit University website: http ://ntruhs.ap.nic.in for detailed notification and proforma of application.

VIJAYAWADA
Date : 21.09.2022 — Sd/- (Dr. CH.SRINIVASA RAO) REGISTRAR(FAC)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

No.s 180 to 236/2022-23 — తేది: 21.09.2022

JJM ప్రోగ్రామ్ క్రింద రూ. 31447.47 లక్షల అంచనా వ్యయంతో శ్రీకాకుళం, పి.మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు మరియు కర్నూలు జిల్లాలలో ప్రస్తుతం ఉన్న డిస్ట్రిబ్యూషన్ మరియు రెట్రోఫిట్టింగ్/ స్థాయి పెంపుదల వినియోగించుట ద్వారా FHTC ఏర్పాటు చేయుట కోసం మండలం/ నియోజకవర్గం వారీగా ప్యాకేజింగ్ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్ (రివర్స్ టెండరింగ్) టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ www.tender.apeprocurement.gov.in లో 23.09.2022 నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సంబంధిత అధికారి: సంబంధిత జిల్లాల యొక్క SEs, RWS&S.

సం/- చీఫ్ ఇంజినీర్-II, RWS&S, గొల్లపూడి, విజయవాడ

DIPR RO No.5995/CL/Advt/1/1/2021-22, Dt. 21.09.2022

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్ (APIIC)

ఇ-మెయిల్ ID: chiefengineer2-ap@apiic.in, av.prasadarao@gov.in

ఇ.-ప్రొక్యూరమెంట్ ప్రకటన

సంక్షిప్త టెండరు ప్రకటన నం.17/CE-II/APIIC/2022-23 — తేది:20-09-2022

దిగువ తెలిపిన పనుల కోసం చీఫ్ ఇంజినీర్-II, APIIC లిమిటెడ్, మంగళగిరి వారు బిడ్ కోరుతున్నారు. పని పేరు: ఆంధ్రప్రదేశ్, YSR కడప జిల్లా, గోపవరం (మం), IP-గోపవరం(గ్రా) కు ఎక్స్‌టర్నల్ వాటర్ సప్లై ఫెసిలిటీస్ ఏర్పాటు చేయుట (2వ పిలుపు). ECV: రూ. 28,75,62,114/-. ప్రచురణ తేది: 21-09-2022న ఉ.11.00 గం., బిడ్ దాఖలు కోసం చివరి తేది: 28-09-2022న మ.3.00 గం. టెండర్ ప్రకటన వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్ www.apeprocurement.gov.in (లేదా) https://apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

సం/- చీఫ్ ఇంజినీర్-II, APIIC లిమిటెడ్, మంగళగిరి

DIPR RO No.1273PP/CL/Advt/1/1/2021-22, Dt: 21.09.2022

అది పాదయాత్ర కాదు.. ఉత్తరాంధ్రపై దండయాత్ర

దానిని అడ్డుకుని తీరతాం

- స్పష్టం చేసిన విద్యార్థి జేఏసీ
- విశాఖలో విద్యార్థుల ర్యాలీ, మానవహారం



పరిపాలన రాజధానికి మద్దతుగా విశాఖలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గాజువాక : పరిపాలన రాజధానిని విశాఖలో ఏర్పాటు చేస్తేనే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని.. విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలంటూ విద్యార్థులు నినదించారు. పరిపాలన రాజధానికి మద్దతుగా స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో గాజువాకలో బుధవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఒక్క రాజధాని వద్దు.. మూడు రాజధానులు ముద్దు.. అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కాంతారావు మాట్లాడుతూ అమరావతి రైతుల పేరుతో చేపట్టిన పాదయాత్ర పెట్టుబడిదారుల పాదయాత్ర అని, అది చంద్రబాబు బినామీల పాదయాత్ర అని.. అది ఉత్తరాంధ్రపై దండయాత్రగా చెప్పారు. చంద్రబాబు బినామీలు, ఆయన సామాజికవర్గానికి చెందినవారు అమరావతిలో భూములు కొనుగోలు చేశారని, వారి అభివృద్ధి కోసం ఆయన రాష్ట్ర సమగ్రాభివృద్ధిని అడ్డుకొంటున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని ఓర్వలేక ఈ ప్రాంత ప్రజలపై చంద్రబాబు దండయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతి రైతుల పాదయాత్రను విశాఖలోకి రానిచ్చేదిలేదని, పాయకరావుపేట దగ్గర అడ్డుకుని తీరతామని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు, ఇక్కడి నేతలు పరిపాలన రాజధానిగా విశాఖకు మద్దతు ప్రకటించాలని, లేకుంటే ఆయా నేతల ఇళ్ల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని కాంతారావు స్పష్టం చేశారు. గీతం విద్యా సంస్థల అధిపతి భరత్ అమరావతికి మద్దతు ప్రకటించడాన్ని ఖండిస్తున్నామని, గీతం ద్వారా ఉత్తరాంధ్రలో కోట్లాది రూపాయలు సంపాదించుకుని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా మాట్లాడటం హేయమైన చర్యని చెప్పారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నవీన్‌దాస్, సోమశేఖర్, బాలాజీ, ఉదయ్, జాని, చందు, రాఘవ, వివేక్, జగదీష్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

అమరావతి పాదయాత్రలో వ్యక్తి అనుమానాస్పద మృతి

- రోడ్డుపై కుప్పకూలి మరణించిన కేటరింగ్ బృందం సభ్యుడు
- కృష్ణా జిల్లా ఘంటసాల మండలం లంకపల్లి వద్ద ఘటన
- మృతదేహం అవనిగడ్డ ఆస్పత్రికి తరలింపు



రహదారి పక్కన పడి ఉన్న చెన్నారావు మృతదేహం

అవనిగడ్డ: అమరావతి పాదయాత్రలో భోజనాల కేటరింగ్‌కు వచ్చిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. బుధవారం కృష్ణా జిల్లాలో ఈ ఘటన జరిగింది. విజయవాడకు చెందిన కేటరింగ్ మేస్త్రి కింద పలు ప్రాంతాల నుంచి 35 మంది పాదయాత్రలో భోజనాలు వడ్డించడానికి వచ్చారు. కృష్ణా జిల్లా మాజేరులో బుధవారం భోజనాల అనంతరం సాయంత్రం 5.30 గంటల సమయంలో కొంతమంది కేటరింగ్ సిబ్బందిని వాహనాల్లో మచిలీపట్నం తరలించారు. మిగిలిన వారికి మరో వాహనం వస్తుందని చెప్పారు. ఈలోగా కొంతమంది మాజేరు నుంచి నడుచుకుంటూ మచిలీపట్నం వైపు వెళుతున్నారు. 216 జాతీయ రహదారిపై ఘంటసాల మండలం లంకపల్లి వద్ద గూడూరుకు చెందిన కె.చెన్నారావు కుప్పకూలి రోడ్డు పక్కన పడిపోయాడు. పక్కనే ఉన్న వారు ఫిట్స్ వచ్చి పడిపోయాడనుకుని చేతిలో తాళాలు పెట్టి 108 వాహనానికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 వాహనం టెక్నీషియన్ అతన్ని పరీక్షించి, అప్పటికే మరణించినట్టు చెప్పారు. మృతుని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. అయితే వారు రాకపోవడంతో మృతదేహాన్ని అవనిగడ్డలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సాక్షి టీవీ విలేకరిని బెదిరించిన జేఏసీ లీగల్ అడ్వైజర్

వ్యక్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న జర్నలిస్టులు ఘటన ప్రాంతానికి చేరుకుని వీడియోలు చిత్రీకరిస్తున్నారు. ఇంతలో మచిలీపట్నం వైపు నుంచి 6677 నంబర్ వాహనంలో వచ్చిన పాదయాత్ర జేఏసీ లీగల్ అడ్వైజర్ జమ్మల అనిల్‌కుమార్ 'సాక్షి' టీవీ విలేకరి సుబ్రహ్మణ్యేశ్వరరావుతో వీడియోలు డిలీట్ చేయాలంటూ దురుసుగా ప్రవర్తించారు. ఇందుకు విలేకరి నిరాకరించడంతో ఆగ్రహించిన అనిల్‌కుమార్ 'అయితే నేను చేయాల్సింది చేస్తాను. నీ వ్యవహారం చూస్తాను' అని బెదిరిస్తూ విలేకరిని వీడియో, ఫోటోలు తీసుకుని వెళ్ళారు. ఈ విషయమై చల్లపల్లి సీఐ రవికుమార్‌ని వివరణ కోరగా ఈ ఘటన తన దృష్టికి వచ్చిందని, వెంటనే అనిల్‌కుమార్‌ని పిలిపించి మందలించినట్టు చెప్పారు.

బాలుడిపై లైంగిక దాడి కేసులో 20 ఏళ్లు జైలు

విజయవాడ స్పోర్ట్స్ : బాలుడిపై లైంగిక దాడి చేసిన వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ విజయవాడ పోక్సో కోర్టు(స్పీడ్ ట్రయిల్ కోర్టు) న్యాయమూర్తి డాక్టర్ ఎస్.రజిని బుధవారం తీర్పు ఇచ్చారు. విజయవాడలోని అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన 11 ఏళ్ల బాలుడిపై అదే ప్రాంతానికి చెందిన యువకుడు పతకమూరి కాంతారావు(20) 2018, జూన్ 30వ తేదీన లైంగిక దాడి చేశాడు. బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేసి వెంటనే చార్జ్‌షీట్ దాఖలు చేశారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవీ నారాయణరెడ్డి బాధితుడి తరఫున వాదించి 11 మంది సాక్షులను విచారణ చేశారు. నేరం రుజువు కావడంతో పతకమూరి కాంతారావుకు 20ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.20 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధితుడికి రూ.5 లక్షలు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

టెండరు నం. GTL-EM-17-2022-23 తేది : 21.09.2022

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/మెయిన్ టెనెన్స్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు

క్ర.నం.: 01 టెండరు నం. GTL-EM-17-2022-23 పని పేరు : గుంతకల్ డివిజన్ : GTL డివిజన్‌లోని 49 రైల్వే స్టేషన్ల వద్ద వివిధ కెపాసిటీలలోని సోలార్ ప్లాంట్స్ (రూఫ్ టాప్) ఏర్పాటు చేయుట. సుమారు విలువ : రూ. 29781218.85/-

ముగింపు తేది, సమయం : 10.10.2022 న 15.00 గం.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.inకు లాగిన్ కావలెను. టెండరు సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.

గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనేందుకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటు అగు DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయిన్‌టెనెన్స్, గుంతకల్

టెండరునం. GTL-EM-18-2022-23 తేది : 21.09.2022

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/మెయిన్ టెనెన్స్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు

క్ర.నం.: 01 టెండరు నం. GTL-EM-18-2022-23 పని పేరు : గుంతకల్ డివిజన్ : ADEE/M/GTL మరియు ADEE/M/TPTY అధికార పరిధిలోని GY- రేణిగుంట సెక్షన్స్‌లో ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్‌కు మరమ్మతులు, ఎర్తింగ్ ఏర్పాట్లు పెంపుదల మరియు ప్లాట్ ఫారం ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్ మరియు సర్వీస్ భవనాలకు అభివృద్ధి పనులు. సుమారు విలువ : రూ. 91,99,903/-

ముగింపు తేది, సమయం : 12.10.2022 న 12.00 గం.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.inకు లాగిన్ కావలెను. టెండరు సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.

టెండరు డాక్యుమెంట్‌ను టెండరుదార్లు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనేందుకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటు అగు DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండాలి.

A1117 — సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయిన్‌టెనెన్స్, గుంతకల్

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

పర్యాటక రంగానికి బంగారు గని కొల్లేరు

ఎంఈఈఈ చైర్మన్ ప్రదీప్ శుక్లా



ఆటపాక పక్షుల కేంద్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందం

కైకలూరు : ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పర్యాటక రంగంలో కొల్లేరు ప్రాంతం బంగారు గని వంటిదని కేంద్ర రక్షిత ప్రాంతాల నిర్వహణ అధ్యయన (ఎంఈఈఈ) బృందం చైర్మన్ ప్రదీప్ శుక్లా అన్నారు. వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ) నిర్వహణలో చైర్మన్ ప్రదీప్ శుక్లా, ఎంఐఐ సభ్యులు బీఎస్ అధికారి, నితిన్ బర్మన్ బుధవారం ఆటపాక పక్షుల కేంద్రాన్ని పరిశీలించారు. బోటులో తిరిగి పక్షుల విశేషాలను తెలుసుకున్నారు. పక్షి నమూనా మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం ప్రదీప్ శుక్లా మాట్లాడుతూ ఎకో టూరిజానికి అవసరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక అందించడానికి కొల్లేరు వచ్చామని తెలిపారు. ఇప్పటికే కాకినాడ వద్ద కోరంగి, ఏలూరు సమీపంలో కలకుర్రు వద్ద పర్యాటక ప్రాంతాలను పరిశీలించామని చెప్పారు. మరో మూడేళ్లలో కొల్లేరు ప్రాంతం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్పు చెందుతుందని భావిస్తున్నామన్నారు. పుస్తకాల్లో మాత్రమే కొల్లేరు, చిత్తడి నేలలు, పక్షుల గురించి చదువుతున్నామని, క్షేత్రస్థాయికి వచ్చి ఇక్కడ అందాలను అందరూ ఆస్వాదించాలని సూచించారు. కొల్లేరు, ఇక్కడ ప్రజల జీవన విధానం గురించి కేంద్ర కమిటీకి స్థానిక అటవీ శాఖ అధికారులు వివరించారు.

న్యాయవాదుల దీక్షకు పెరుగుతున్న మద్దతు

కర్నూలుకు న్యాయ రాజధానిని కోరుతూ దీక్ష

పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల న్యాయవాదుల సంఘీభావం

కర్నూలు(లీగల్): ఏపీ హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకు తరలించాలన్న డిమాండ్‌తో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం చేపట్టిన 48 గంటల నిరవధిక నిరాహార దీక్షకు మంచి స్పందన లభిస్తోంది. బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఆర్ కృష్ణ, ఆర్.నరసింహులు, ఓంకార్, బాబుసాహెబ్, రాము తదితరులు నిరవధిక దీక్షలో ఉండగా.. వారికి సంఘీభావంగా సత్యసాయి జిల్లా హిందూపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు దాదాపు 50 మంది వచ్చి మద్దతు పలికారు. డోన్, బనగానపల్లె న్యాయవాదులు కూడా వచ్చి తమ సంఘీభావం ప్రకటించారు. పత్తికొండ పట్టణంలో న్యాయవాదులు ధర్నా నిర్వహించి మద్దతు పలికారు. దీక్ష శిబిరాన్ని నగర మేయర్ బీవై రామయ్య సందర్శించారు. త్వరలో న్యాయ రాజధాని సాధనకు దీక్ష చేపడతానని చెప్పారు. టీడీపీ రెండు నాలుకల ధోరణి మానుకోకుంటే కాలగర్భంలో కలిసిపోతుందన్నారు. కర్నూలు ప్రాంత రైతులు కొన్ని వేల ఎకరాల భూమిని శ్రీశైలం ప్రాజెక్టు కోసం త్యాగం చేశారని, కానీ ఆ నీరు ఈ ప్రాంతానికి దక్కకుండా ఇతర ప్రాంత వాసులకు వరప్రదాయినిగా మారిందన్నారు. సీఎం జగన్ కర్నూలుకు హైకోర్టు ఏర్పాటుతో న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా నేతలు గౌస్‌దేశాయి, కేవీ నారాయణ, రాజశేఖర్, షరీఫ్, రామకృష్ణలు దీక్ష శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పి.రవిగువేరా, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన ఇద్దరు అధికారులు

సాక్షి, అమరావతి/పాలకొండ/పాలకొండ రూరల్: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) బుధవారం అవినీతిపరులైన ఇద్దరు అధికారులను పట్టుకుంది. పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ నగర పంచాయతీలో ఓ దుకాణం మంజూరుకు మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న మున్సిపల్ దుకాణాన్ని లీజుకు ఇచ్చేందుకు వండాన కూర్మారావు అనే వ్యక్తిని లంచం ఇవ్వాలని కమిషనర్ ఎన్.రామారావు కోరారు. ఆ డబ్బును ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కె.వీరభద్రరావుకు అందించాలని సూచించారు. దీంతో కూర్మారావు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో రంగు పూసిన నోట్లు ఇచ్చి ఏసీబీ అధికారులు కూర్మారావును వీరభద్రరావు వద్దకు పంపారు. ఆ లంచం డబ్బు తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు వీరభద్రరావును అరెస్టు చేశారు. అదే సమయంలో నగర పంచాయతీ కార్యాలయంలో ఉన్న కమిషనర్ రామారావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. నిందితులిద్దరినీ విశాఖపట్నం తరలించారు. వీరిని ఏసీబీ కోర్టులో గురువారం హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ బీవీఎస్ఎస్ రమణమూర్తి తెలిపారు. అలాగే నంద్యాల జిల్లా ఉయ్యాలవాడలో జగనన్న హౌసింగ్ కాలనీలో ఇల్లు నిర్మాణ బిల్లు మంజూరు చేసేందుకు రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఉండగా గృహనిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వరరెడ్డిని ఏసీబీ అధికారులు బుధవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

చంద్రబాబుది వింత ధోరణి

ఎంపీ విజయసాయిరెడ్డి విమర్శ



సాక్షి, అమరావతి: 'మీ నియోజకవర్గం పులివెందుల, నా స్థానం కుప్పం' అంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు వింత ధోరణిలో మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి ఒక ప్రకటనలో తప్పుపట్టారు. మీ పులివెందుల నియోజకవర్గానికి నేనే నీళ్లిచ్చా అంటూ కూడా బాబు మాట్లాడారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ స్థానాన్ని నీది అని చంద్రబాబు అన్నారంటే ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. అలాగే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం సీటు ఆయన సొంతమన్నట్టు మాట్లాడట బాధాకరమని అన్నారు. మొత్తం ప్రజల బాగోగులు పట్టించుకోవాల్సిన పెద్ద నేతలు కేవలం రెండు మూడు నియోజవర్గాల గురించే మాట్లాడటం సబబు కాదని చెప్పారు.

MUNICIPAL CORPORATION KADAPA

ap'e' procurement Tender Notice

'ap' e-procurement Tender Notice. 4513, 4515, 4499, 4312,11, 4518, 4519,4500,4521,4522,4523,4524,4525,4526,4527,4528,4529,4530,4531, 4532,4533,4534,4535,4536,4537/15THFCG/GFATO/MCK dt: 20.09.2022

S.No.	Name of the work	No. of Works	Est. Rs. in lakhs
01	15TH FCG (Transformer, Compound Wall, Pipelines, Road Sweeping Machine)	22	299.52
02	General Fund (Park, CC Road, MS Grills)	3	17.55
	Total: -	25	317.07

03. Bid Document Download Start Date : 22.09.2022 @ 10.30 A.M
04. Bid Document Download End Date : 06.10.2022 @ 3.00 P.M
05. Bid Submission Closing Date &Time : 06.10.2022 @ 3.30 P.M.
06. Technical Bid Opening Date : 06.10.2022 @ 4.00 P.M.

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P.

Commissioner, Municipal Corporation, Kadapa.



పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

"గ్రామీణ భారతావనిలోని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పంచాయతీలే సమర్థవంతమైన మార్గాలు. భారత పునర్నిర్మాణంలో అవి ముఖ్య భూమిక పోషిస్తున్నాయి."

అభివృద్ధి దిశగా మీరు చేస్తున్న కృషి గుర్తించదగినది

దిగువ వాటి కోసం మీ గ్రామ పంచాయతీని నామినేట్ చేయండి

జాతీయ పంచాయతీ అవార్డులు 2023

అవార్డు కేటగిరీలు

ఇతివృత్త అవార్డ్
దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ | నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్

ప్రత్యేక కేటగిరీ
గ్రామ్ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కార్ | కార్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయత్ పురస్కార్ | నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్
పంచాయత్ క్షమతా నిర్మాణ్ సర్వోత్తమ్ సంస్థాన్ పురస్కార్ | ఉత్తమ పార్టిసిపెంట్ (రాష్ట్ర / జిల్లా పంచాయతీ)

అవార్డ్ ఇతివృత్తాలు
దారిద్ర్య-రహిత మరియు మెరుగుపరిచిన జీవనోపాధి పంచాయతీ | ఆరోగ్యకరమైన పంచాయతీ | చైల్డ్-ఫ్రెండ్లీ పంచాయతీ | జల సమృద్ధి గల పంచాయతీ | పరిశుభ్రమైన మరియు పచ్చని పంచాయతీ
పంచాయతీలో మౌలిక సదుపాయాలలో స్వయం సమృద్ధి | సామాజిక భద్రత గల పంచాయతీ | ఉత్తమ పరిపాలన గల పంచాయతీ | మహిళాహితమైన పంచాయతీ

ఆన్‌లైన్‌లో దాఖలు చేసేందుకు చివరి తేది : 31 అక్టోబర్, 2022

మరిన్ని వివరాల కోసం దర్శించండి, జాతీయ పంచాయతీ అవార్డుల పోర్టల్ :
https://panchayataward.gov.in

133 కోట్ల డాలర్ల... 'మెగా' జాక్‌పాట్!

ఇద్దరు అమెరికన్లను వరించిన అదృష్టం

షికాగో: అమెరికాలో ఇద్దరు అదృష్టవంతులు మెగా మిలియన్స్ లాటరీలో ఏకంగా 133.7 కోట్ల డాలర్ల జాక్‌పాట్ గెలుచుకున్నారు. జూలై చివర్లో ఓ పెట్రోల్‌బంక్‌లో కొన్న టికెట్‌ను ఈ అదృష్టం వరించిందని లాటరీ సంస్థ పేర్కొంది. ఏకమొత్త చెల్లింపు కింద విజేతలకు 78 కోట్ల డాలర్లు అందుతుంది. దాన్ని వారిద్దరూ పంచుకుంటారు. వారి కోరిక మీద పేర్లను గోప్యంగా ఉంచారు. ఇది అమెరికా చరిత్రలో మూడో అతి పెద్ద జాక్‌పాట్. గత ఏప్రిల్ నుంచి వరుసగా 29 డ్రాల్లో ఒక్కరు కూడా గెలుచుకోకపోవడంతో అది ఇంత భారీగా పెరిగిందట.

క్లుప్తంగా...

పీఎం కేర్స్ ట్రస్టీగా రతన్ టాటా



న్యూఢిల్లీ: కరోనా నేపథ్యంలో అత్యవసర సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏర్పాటైన పీఎం కేర్స్ నిధికి పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా, జస్టిస్ కేటీ థామస్, లోక్‌సభ మాజీ డిప్యూటీ స్పీకర్ కరియా ముండా ట్రస్టీలుగా వ్యవహరించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బుధవారం జరిగిన ట్రస్టు బోర్డు భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు పీఎంఓ వెల్లడించింది. ప్రస్తుత ట్రస్టీలు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులతో అడ్వైజరీ బోర్డు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. మాజీ కాగ్ రాజీవ్ మెహర్షి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధా మూర్తి, పారిశ్రామికవేత్త ఆనంద్ షా సభ్యులుగా ఉంటారు.

ఎన్నికలకు ముందే బలమైన విపక్ష కూటమి: పవార్

ముంబై: సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఒక కూటమిని ఏర్పాటు చేస్తాయని ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ బుధవారం చెప్పారు. జాతి ప్రయోజనాల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీతో తనకున్న విభేదాలను పక్కన పెట్టి చేతులు కలపడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో జట్టు కట్టడానికి బీహార్ సీఎం నితీశ్ కుమార్, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాకి కూడా అభ్యంతరాలు లేవన్నారు.

విచారణ ఎదుర్కొనేందుకు సిద్ధం

విపక్ష నేతలను అరెస్ట్‌చేయడం, కేసులు పెట్టించడంలోనే మోదీ సర్కార్ బిజీగా ఉందని పవార్ విమర్శించారు. ''కేంద్ర ప్రాయోజిక ప్రధాన పథకం ఇదేనేమో. పాత్రా చాల్ కేసులో విచారణను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా. నా పాత్ర లేదని తేలితే నాపై ఆరోపణలు చేసిన బీజేపీ నేతలపై ఏం చర్యలు తీసుకుంటారు'' అని ప్రశ్నించారు.

'ఏబీజీ' అగర్వాల్ అరెస్ట్

న్యూఢిల్లీ: ఎస్‌బీఐని రూ.22,842 కోట్లకు పైగా మోసగించారన్న ఆరోపణలపై గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డ్ లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ రిషి కమలేశ్ అగర్వాల్‌ను బుధవారం సీబీఐ అరెస్ట్ చేసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా చేసిన సంతానం ముత్తుస్వామి, డైరెక్టర్లు అశ్విని కుమార్, సుశీల్ కుమార్ అగర్వాల్, రవి విమల్ నెవెటియాపై ఫిబ్రవరి 7న కేసులు నమోదు చేసింది. విచారణకు కమలేశ్ సహకరించకపోవడంతో అరెస్ట్ చేసినట్టు చెప్పింది.

ఖరీఫ్ వరి సేకరణ లక్ష్యం 5.18 కోట్ల మెట్రిక్ టన్నులు

సాక్షి, న్యూఢిల్లీ: ఖరీఫ్ ధాన్యం సేకరణకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ సీజన్‌లో 5.18 కోట్ల మెట్రిక్ టన్నుల మేర సేకరణ చేయాల్సి ఉంటుందని అంచనా వేసింది. గతేడాది సేకరించిన 5.09 కోట్ల టన్నుల కంటే ఇది కాస్త ఎక్కువ. వాస్తవానికి ప్రస్తుత సీజన్‌లో జూన్‌లో రుతుపవనాల మందగమనం, జూలైలో అసమాన వర్షాల నేపథ్యంలో వరి సాగు తగ్గింది. సాగు తగ్గిన ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆగస్టు నెల నుంచి వరినాట్లు పుంజుకోవడంతో దేశవ్యాప్తంగా 3.67 కోట్ల హెక్టార్లలో సాగు జరిగింది. ఇది గత ఏడాది సాగు కన్నా 5.5 శాతం తక్కువగా ఉంది. దిగుబడిలో తగ్గుదల ఉండదని, ఏటా పెరుగుతున్న సగటు సేకరణ దృష్ట్యా ఈ సీజన్‌లో గత ఏడాది కన్నా కాస్త ఎక్కువే ఉంటుందని కేంద్రం అంచనా వేసింది.

పేవ్‌మెంట్‌పైకి ట్రక్కు దూసుకొచ్చి... ఢిల్లీలో నలుగురి దుర్మరణం

న్యూఢిల్లీ: ఢిల్లీలో రహదారి వెంట నిద్రిస్తున్న అభాగ్యుల ప్రాణాలు గాల్లో కలిశాయి. మంగళవారం అర్ధరాత్రి డివైడర్‌పై నిద్రిస్తున్న వారిపై నుంచి ట్రక్కు దూసుకెళ్లిన ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ట్రక్కు డ్రైవర్‌ను ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్‌చేశారు. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందని డీసీపీ సత్యసుందరం చెప్పారు. మానవ తప్పిదాల కారణంగా జరిగే ప్రమాదాలను ఇకపై 'యాక్సిడెంట్' అని కాకుండా 'క్రాష్' అని నమోదుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో కొత్త విధానంలో నమోదైన తొలి కేసు ఇదేనని చెబుతున్నారు. రహదారులపై అనివార్యమైన పరిస్థితుల్లో జరిగే ఘటనలనే ఇకపై 'యాక్సిడెంట్'గా నమోదుచేస్తారు.

హిజాబ్ హీట్

హిజాబ్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌లో వెల్లువెత్తుతున్న నిరసనలు
- 15 నగరాల్లో ఆందోళనలు
- జుట్టు కత్తిరించుకుంటూ, హిజాబ్‌లు దగ్ధం చేస్తూ అమ్మాయిల నిరసన
- నిరసనల్లో ఆరుగురు మృతి





టర్కీలోని ఇస్తాంబుల్‌లో ఇరాన్ దౌత్య కార్యాలయం వద్ద మహిళల ఆందోళన దృశ్యం

ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. వారం రోజుల క్రితం 22 ఏళ్ల యువతి మోరల్ పోలీసుల కస్టడీలోనే ప్రాణాలు కోల్పోవడంతో యువతరం భగ్గుమంది. లక్షలాది మంది అమ్మాయిలు రోడ్డెక్కి జుట్టు కత్తిరించుకుంటూ, హిజాబ్‌లను ఇక ధరించే ప్రసక్తే లేదని తగులబెడుతున్నారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. కర్ణాటకలో ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించడం మతపరంగా తమ హక్కు అని, వాటిని ధరించే విద్యాసంస్థలకు వస్తామని డిమాండ్ చేస్తూ ఉంటే, ఇరాన్‌లో పూర్తిగా భిన్నమైన వాతావరణం నెలకొంది.

పోలీసు కస్టడీలో ఏం జరిగింది ?

కుర్దిష్ ప్రాంతంలోని సాకేజ్ నగరానికి చెందిన 22 ఏళ్ల వయసున్న మహస అమిని టెహ్రాన్‌కు వచ్చింది. హిజాబ్ సరిగా ధరించలేదన్న కారణంతో సెప్టెంబర్ 13న మోరల్ పోలీసులు మెట్రోస్టేషన్ బయట ఆమెని అదుపులోనికి తీసుకున్నారు. పోలీసులు కొట్టే దెబ్బలకు తాళలేక నిర్బంధ కేంద్రంలో కోమాలోకి వెళ్లిపోయిన అమిని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 15వ తేదీన ప్రాణాలు కోల్పోయింది. వ్యాన్‌లోకి ఎక్కించేటప్పుడే మహిళా పోలీసులు ఆమెను చితకబాదుతూ కనిపించారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అయితే అమిని అప్పటికే అనారోగ్యంతో ఉందని గుండె పోటుతో మరణించిందని పోలీసుల వాదనగా ఉంది. పోలీసుల వాదనను ఆమె కుటుంబ సభ్యులు తోసిపుచ్చారు. తమ అమ్మాయికి ఎలాంటి ఆరోగ్య సమస్యల్లేవని వారు చెబుతున్నారు. ఇటీవల కాలంలో జరిగిన అరెస్ట్‌ల్లో అమ్మాయిల ముఖం మీద గట్టిగా కొడుతూ, లాఠీలు ఝుళిపిస్తూ, వారిని వ్యాన్‌లలోకి తోసేస్తున్న ఘటనలు ఎక్కువైపోతున్నాయంటూ ఐక్యరాజ్యసమితి హక్కుల సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అమిని మరణానికి గల కారణాలపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేసింది.

మహిళల్ని ఎలా చూస్తారు ?

ఇరాన్‌లో మహిళలు చదువుకోవడానికి, ఉద్యోగాలు చెయ్యడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ప్రభుత్వ అధికారులుగా కూడా మహిళలున్నారు. కానీ ఇల్లు దాటి బయటకు వచ్చినప్పుడు వస్త్రధారణపై కఠినమైన షరియా చట్టాలను అమలు చేస్తారు. జుట్టు కనిపించకుండా హిజాబ్ ధరించడం, శరీరం కనిపించకుండా పొడవైన వదులుగా ఉండే వస్త్రాలను ధరించాలన్న నిబంధనలున్నాయి. పెళ్లికాని అమ్మాయిలు, అబ్బాయిలు ఒకరితో ఒకరు కలిసిమెలిసి తిరగకూడదు. 1979లో ఇస్లామిక్ రివల్యూషన్ వచ్చి మత ఛాందసవాదులు అధికారంలోకి వచ్చిన తర్వాతే మహిళలపై ఈ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. అంతకు ముందు మహిళలు స్వేచ్ఛగా తమకిష్టమైన దుస్తులు ధరించేవారు. ఇరాన్‌లో అమ్మాయిల వస్త్రధారణపై ఫిర్యాదుల్ని పరిశీలించడానికి 2005లో మోరల్ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇటీవల మోరల్ పోలీసులు అత్యంత దారుణంగా అమ్మాయిల పట్ల వ్యవహరిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. 2017లో హసన్ రౌహని అధ్యక్షుడయ్యాక మోరల్ పోలీసుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశారు. డ్రెస్‌కోడ్ నిబంధనల్ని అమ్మాయిలు ఉల్లంఘించినా వారిని అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది మత ఛాందసవాది అయిన ఇబ్రహీం రైజి అధ్యక్ష పగ్గాలు చేపట్టాక మోరలిటీ పోలీసులు చెలరేగిపోతున్నారు. షరియా చట్టాలపై అవగాహన పెంచాల్సిన పోలీసులు అమ్మాయిలపై జులుం ప్రదర్శిస్తున్నారు.

గతంలోనూ నిరసనలు

ఇరాన్‌లో మహిళలు హిజాబ్ చట్టాలను వ్యతిరేకిస్తూ 2014లో పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ఉద్యమం నడిపించారు. మై స్టెల్తీ ఫ్రీడమ్ పేరుతో పెద్ద సంఖ్యలో నెటిజన్ల హిజాబ్‌ను ధరించబోమంటూ ఫోటోలు , వీడియోలు చేశారు. వైట్ వెడ్నస్‌డేస్, గర్ల్స్ ఆఫ్ రివల్యూషన్ స్ట్రీట్ అన్న పేరుతో కూడా షరియా చట్టాలకు వ్యతిరేకంగా అమ్మాయిలు ఉద్యమాలు నిర్వహించారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

నిరసనల్లో ఏడుగురు మృతి

హిజాబ్ వ్యతిరేక నిరసనలతో ఇరాన్‌లో టెహ్రాన్‌తో దాదాపు 15 నగరాలు దద్దరిల్లుతున్నాయి. అమ్మాయిలు, వారికి మద్దతుగా యువకులు కూడా రోడ్లపైకి వస్తున్నారు. పలుచోట్ల నిరసనలు హింసాత్మకంగా మారాయి. పోలీసుల కాల్పుల్లో గత ఐదారు రోజుల్లో ఇద్దరు యువకులు సహా ఏడుగురు మరణించారు. నిరసనలు కుర్దిష్ వేర్పాటువాదుల పనేనని ప్రభుత్వం అంటోంది.



నిరసనగా జుత్తు కత్తిరించుకుంటున్న మహిళ

చిన్న పరిశ్రమలపై కుట్ర

అందుకే నోట్ల రద్దు, జీఎస్టీ
- బడా పారిశ్రామికవేత్తల కోసమే
- మోదీ సర్కార్‌పై రాహుల్ విమర్శలు



రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న దివ్యాంగుడు

కొచ్చి: తమకు ఆప్తులైన బడా పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులకు మేలు చేసేందుకే మోదీ సర్కార్ నోట్ల రద్దు, జీఎస్టీలను అమలుచేసిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. కేరళలో బుధవారం భారత్ జోడో యాత్ర సందర్భంగా కొచ్చిలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు రాహుల్ గాంధీని కలిశారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి రాహుల్ ప్రసంగించారు. 'చిరు వ్యాపారుల పొట్ట కొట్టడమే మోదీ సర్కార్ పని. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఛిద్రం చేసి కేవలం తమకు అత్యంత దగ్గరివారైన అతి కొద్దిమంది భారీ పారిశ్రామిక వేత్తలకు లాభం వచ్చేలా ప్రభుత్వం పథకరచన చేసింది. ఈ కుట్రలో భాగంగానే మోదీ సర్కార్ పెద్ద నోట్లను రద్దు చేసింది. వస్తుసేవల పన్ను(జీఎస్టీ)ని అమల్లోకి తెచ్చింది. నోట్ల రద్దు, జీఎస్టీ ధాటికి అసంఘటిత రంగం అతలాకుతలమైంది. మోదీ మిత్రులకు కావాల్సింది ఇదే' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. చిన్న సంస్థలకు అనుమతుల మంజూరులో జాప్యం చేస్తూ పెద్ద తలకాయలకు లబ్ధిచేకూరుస్తున్నారని ఆరోపించారు. కేరళలో సుగంధ ద్రవ్యాలు, రబ్బర్ తోటల రైతుల సమస్యలు, పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతాల పరిరక్షణ బాధ్యతలను రాష్ట్ర సర్కార్ విస్మరించడం వంటి సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ బృందం రాహుల్‌ను వివరించింది. ఈ అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతానని రాహుల్ వారికి హామీ ఇచ్చారు. మరోవైపు రాహుల్.. సంఘ సంస్కర్త శ్రీ నారాయణ గురుకు నివాళులర్పించి కొచ్చి సమీపంలోని మాదవనలో బుధవారం భారత్ జోడో యాత్రను కొనసాగించారు. రాహుల్‌తోపాటు రాజస్తాన్ కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ పాల్గొన్నారు.

అందరూ కోరితే రెడీ

- కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపై గెహ్లాట్ వ్యాఖ్యలు
- 'ఒకే పదవి' వర్తించేది నామినేటెడ్ పోస్టులకే
- రాజస్తాన్ సీఎంగా కూడా కొనసాగుతానంటూ సంకేతాలు
- అధ్యక్షునిగా ఎన్నికైతే సీఎంగా తప్పుకోవాల్సిందే: దిగ్విజయ్



అశోక్ గెహ్లాట్



శశి థరూర్

సాక్షి, న్యూఢిల్లీ: ''అధినేత్రి సోనియాగాంధీ కుటుంబంతో పాటు కాంగ్రెస్‌లో చాలామంది నేతలకు నాపై ఎంతో నమ్మకముంది. వారంతా కోరితే అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు సిద్ధం'' అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. సీఎంగా కొనసాగమన్నా, అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయమన్నా తోసిపుచ్చలేనన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో సోనియాతో భేటీ అయ్యారు. అధ్యక్ష ఎన్నికపై చాలాసేపు చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగా గెహ్లాట్ మీడియాతో మాట్లాడారు. ''50 ఏళ్లుగా పార్టీ నాకెన్నో పదవులిచ్చింది. నాకు పదవులు ముఖ్యం కాదు. ఏ బాధ్యత అప్పగించినా నిర్వర్తిస్తా'' అని చెప్పారు. అయితే, ''ప్రస్తుతం రాజస్తాన్ సీఎంగా నాకప్పగించిన బాధ్యతను నెరవేరుస్తున్నా. ఇకముందు కూడా నెరవేరుస్తూనే ఉంటా'' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలూ చేశారు. తద్వారా అధ్యక్షునిగా ఎన్నికైనా సీఎంగా కొనసాగుతానంటూ సంకేతమిచ్చారు. జోడు పదవులు కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు విరుద్ధం కాదా అని ప్రశ్నించగా, ''ఆ నిబంధన నామినేటెడ్ పదవులకే వర్తిస్తుంది. అధ్యక్ష పదవికి బహిరంగ ఎన్నిక జరుగుతుంది గనుక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల్లో ఎవరైనా పోటీ పడవచ్చు'' అని బదులిచ్చారు. ''నేనెక్కడుండాలో కాలమే నిర్ణయిస్తుంది. పార్టీకి సేవ చేయడమే నా లక్ష్యం. పార్టీకి ఉపయోగపడే చోటే ఉండాలన్నది నా అభిమతం'' అన్నారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా బరిలో దిగుతుండటాన్ని ప్రస్తావించగా అలాంటి పోటీ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి చాలా మంచిదన్నారు. పోటీకి రాహుల్‌గాంధీని ఒప్పించేందుకు చివరగా మరోసారి ప్రయత్నిస్తానని చెప్పారు. ఇందుకోసం ఆయన గురువారం కేరళ వెళ్లనున్నారు. మరోవైపు గెహ్లాట్ అభిప్రాయంతో కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ విభేదించారు. ''ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం జోడు పదవుల్లో కొనసాగేందుకు వీల్లేదు. పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైతే సీఎం పదవికి రాజీనామా చేయాల్సిందే'' అని అభిప్రాయపడ్డారు. తాను కూడా బరిలో దిగే అవకాశముందని దిగ్విజయ్ అన్నారు! ''ఇద్దరే పోటీ చేయాలా? నేను చేయొద్దా?'' అని జాతీయ మీడియాతో ప్రశ్నించారు.

రాహులే సారథి కావాలి: పైలట్


మరోవైపు, రాహులే మళ్లీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని రాజస్తాన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సచిన్ పైలట్ కోరారు. సగటు కాంగ్రెస్ కార్యకర్తలంతా అదే కోరుతున్నారన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి గెహ్లాట్ గనక పార్టీ అధ్యక్షుడైతే రాజస్తాన్ సీఎం ఎవరవుతారన్న ప్రశ్నకు బదులిచ్చేందుకు నిరాకరించారు. రాహుల్‌ను ఒప్పించేందుకు పార్టీ నేతలందరం ప్రయత్నిస్తున్నామని సల్మాన్ ఖుర్షీద్ కూడా అన్నారు.

మిస్త్రీతో థరూర్ భేటీ

కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చీఫ్ మధుసూదన్ మిస్త్రీని శశి థరూర్ కలిశారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. థరూర్‌కు అన్ని విషయాలూ వివరించినట్టు అనంతరం మిస్త్రీ చెప్పారు. 24న నామినేషన్ పత్రం తీసుకుంటానని చెప్పారన్నారు.

'ఓపెన్'లో ఖాళీలు తగ్గవా?

ఈడబ్ల్యూఎస్ కోటాపై కేంద్రానికి సుప్రీం ప్రశ్నలు



న్యూఢిల్లీ: ఆర్థికంగా వెనకబడ్డ వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) విద్యా సంస్థలు, ప్రభుత్వోద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు బుధవారం పలు ప్రశ్నలు సంధించింది. ఈ కోటా వల్ల ఓపెన్ కేటగిరీలో అందుబాటులో ఉండే సీట్లు, ఖాళీలు 40 శాతానికి తగ్గిపోతాయన్న వాదనను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, న్యాయమూర్తులు జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ బేలా ఎం.త్రివేదీలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ప్రస్తావించింది. ఓపెన్ కేటగిరీలోని 50 శాతం ఖాళీలను తగ్గించడానికి వీల్లేదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పులను గుర్తు చేసింది. ''ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల్లోని పేదలను కులం ప్రాతిపదికన ఈడబ్ల్యూఎస్ కోటా నుంచి నహాయించడం వాస్తవమేనా? ఈ కోటా వల్ల ఓబీసీల్లోని క్రీమీ లేయర్‌కు అందుబాటులో ఉండే ఖాళీలు కూడా 40 శాతానికి తగ్గుతాయన్నది నిజమేనా? మెరిట్ ఉన్న వారందరికీ ఓపెన్ కేటగిరీలో పోటీపడేందుకు అవకాశం ఉండాలి కదా'' అంటూ ప్రశ్నించింది. ఓపెన్ కేటగిరీ ఖాళీలకు ఏ విధంగానూ కోత పడని రీతిలోనే ఈడబ్ల్యూఎస్ కోటాను రూపొందించినట్టు కేంద్రం తరఫున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు నివేదించారు. ఓపెన్, రిజర్వుడు కేటగిరీలు ప్రత్యేకమైన విభాగాలు. ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు 50 శాతం రిజర్వుడు కేటగిరీలో తగిన ప్రాతినిధ్యం దక్కిందని వేణుగోపాల్ వివరించారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా ఈడబ్ల్యూఎస్ వర్గానికి కూడా ఎన్నికల్లో కొన్ని స్థానాలు రిజర్వు చేయగలరా అని ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ గురువారం కూడా కొనసాగనుంది.

ఇక ప్రత్యక్ష ప్రసారాలు

సాక్షి, న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో కీలక కేసుల విచారణ ప్రక్రియ ఇకపై ప్రత్యక్షప్రసారం కానుంది. తొలుత రాజ్యాంగ ధర్మాసనాల విచారణలు 27వ తేదీ నుంచి ప్రసారం కానున్నాయి. ప్రస్తుతానికి యూట్యూబ్ ద్వారా ప్రసారాలు ఉంటాయని సమాచారం. త్వరలో సుప్రీంకోర్టు సొంత ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తుందని కోర్టు వర్గాలు తెలిపాయి. గుజరాత్, ఒడిశా, కర్ణాటక, జార్ఖండ్, పట్నా, మధ్యప్రదేశ్ హైకోర్టులు ఇప్పటికే తమ యూట్యూబ్ ఛానళ్ల ద్వారా విచారణలు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నాయి.

పాపం తిమింగలాలు



ఆస్ట్రేలియాలోని టాస్మానియా ద్వీప తీరానికి కొట్టుకొచ్చిన 230 చిన్న తిమింగలాలు. పర్యావరణ కార్యకర్తలు ఇలా వాటికి సపర్యలు చేస్తూ తిరిగి సముద్రంలోకి పంపే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఉక్రెయిన్‌కు 3 లక్షల రిజర్వు సేనలు

- ఎదురుదెబ్బల నేపథ్యంలో రష్యా కీలక నిర్ణయం
- అవసరమైతే అన్ని రకాల ఆయుధాలూ ప్రయోగిస్తాం: పుతిన్
- ఇది అణు దాడి బెదిరింపే
- మండిపడుతున్న పశ్చిమ దేశాలు
- 6 వేల మంది సైనికులను కోల్పోయాం: రష్యా



రష్యా సేనలపై ఉక్రెయిన్ దళాల దాడి



జాతినుద్దేశిస్తూ పుతిన్ ప్రసంగం

మాస్కో: ఉక్రెయిన్‌లో భారీ ఎదురుదెబ్బల నేపథ్యంలో ఏకంగా 3 లక్షల రిజర్వు దళాలను తక్షణం యుద్ధ రంగానికి తరలించాలని రష్యా కీలక నిర్ణయం తీసుకుంది. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ మేరకు ఆదేశించారు. బుధవారం ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉక్రెయిన్‌తో పాటు మొత్తం పాశ్చాత్య దేశాల సంఘటిత యుద్ధ వ్యవస్థతో తాము పోరాడుతున్నామని ఈ సందర్భంగా వాపోయారు. ''పోరు బాగా విస్తరించింది. సరిహద్దుల్లోనూ, విముక్త ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ నిత్యం కాల్పులకు తెగబడుతోంది. దాంతో ఈ చర్య తీసుకుంటున్నాం'' అని ప్రకటించారు. అమెరికా సారథ్యంలో పాశ్చాత్య దేశాలు అణు బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ''రష్యాను బలహీనపరిచి, విభజించి, అంతిమంగా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. 1991లో సోవియట్ యూనియన్‌ను ముక్కలు చేశామని ఇప్పుడు బాహాటంగా ప్రకటించుకుంటున్నాయి. రష్యాకూ అదే గతి పట్టించాల్సిన సమయం వచ్చిందంటున్నాయి'' అంటూ ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో తమ భూభాగాలను, సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకునేందుకు అన్ని రకాల ఆయుధ వ్యవస్థలనూ వాడుకుంటామంటూ నర్మగర్భ హెచ్చరికలు చేశారు. ఇది అన్యాపదేశంగా అణు దాడి హెచ్చరికేనంటూ యూరప్ దేశాలు మండిపడుతున్నాయి. రష్యా అంతటి దుస్సాహసం చేయకపోవచ్చని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్ ప్రకటనను రష్యా బలహీనతకు ఉదాహరణగా, దురాక్రమణ విఫలమవుతోందనేందుకు రుజువుగా అమెరికా, బ్రిటన్ అభివర్ణించాయి. ఉక్రెయిన్‌తో పోరులో ఇప్పటిదాకా 5,937 మంది రష్యా సైనికులు మరణించినట్టు వెల్లడించారు. అయితే ఉక్రెయిన్ అంతకు పదింతల మంది సైనికులను కోల్పోయిందని చెప్పుకొచ్చారు.

రష్యాను వీడుతున్న యువత

పుతిన్ తమనూ నిర్బంధంగా యుద్ధానికి పంపుతారేమోనని రష్యా యువకులు భయపడుతున్నారు. బుధవారం ఆయన ప్రకటన వెలువడగానే వారు భారీ సంఖ్యలో అందుబాటులో ఉన్న విమానాల్లో దేశం వీడారు. దాంతో టికెట్లకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. మాస్కో–ఇస్తాంబుల్ టికెట్ ఏకంగా 9 వేల డాలర్లు దాటింది. అయినా కొనేందుకు ఎగబడటంతో టికెట్లన్నీ హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. రానున్న కొద్ది రోజుల దాకా అన్ని విమానాల్లోనూ సీట్లన్నీ నిండిపోయాయి. దాంతో రైలు తదితర మార్గాల వెదుకులాట మొదలైంది.

కమెడియన్ శ్రీవాస్తవ కన్నుమూత



న్యూఢిల్లీ: హాస్యంతో కోట్లాది మంది ప్రేక్షకులకు చిరపరిచితుడైన ప్రముఖ కమెడియన్ రాజు శ్రీవాస్తవ(58) కన్నుమూశారు. వ్యాయామం చేస్తూ గుండెపోటుకు గురై ఢిల్లీ ఎయిమ్స్‌లో 40 రోజులు కోమాలో ఉన్న శ్రీవాస్తవ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆగస్ట్ పదో తేదీన ఢిల్లీలోని ఓ హోటల్ జిమ్‌లో ఉన్నప్పుడు గుండెపోటు రావడంతో ఎయిమ్స్‌కు తరలించి యాంజియోప్లాస్టీ చేశారు. 'గుండెపోటు తర్వాత మెదడులో రక్తస్రావం కారణంగా ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించింది. కోమాలోకి వెళ్లిన ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స కొనసాగించినా ఫలితం లేకుండా పోయింది. ఉదయం 10.20కి ఆయన కన్నుమూశారు' అని ఆయన సోదరుడు దీపూ వెల్లడించారు. శ్రీవాస్తవకు భార్య శిఖ, కుమారుడు ఆయుష్మాన్, కుమార్తె అంటారా ఉన్నారు. అంత్యక్రియలు గురువారం ఉదయం ఢిల్లీలో నిర్వహించనున్నారు. శ్రీవాస్తవ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పంజాబ్ సీఎం మాన్, హరియాణా సీఎం ఖట్టర్, బాలీవుడ్ ప్రముఖులు అజయ్ దేవగణ్, హృతిక్ రోషన్, అనిల్ కపూర్, సోనూ సూద్, సెన్సార్ బోర్డ్ చైర్మన్ ప్రసూన్ జోషి, దర్శకుడు మాధుర్ భండార్కర్ తదితరులు శ్రీవాస్తవ మృతి పట్ల సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మృతికి నివాళిగా ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. యూపీలోని కాన్పూర్‌లో జన్మించిన శ్రీవాస్తవ ఆ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్‌గా గతంలో సేవలందించారు.

రాజకీయాల్లోనూ..

మైనే ప్యార్ కియా, బాజీఘర్ వంటి ఎన్నో సూపర్‌హిట్ హిందీ సినిమాల్లో శ్రీవాస్తవ అద్భుతమైన కామెడీ పండించారు. 2005 ఏడాదిలో 'ది గ్రేట్ ఇండియన్ లాఫర్ చాలెంజ్' ఫస్ట్ సీజన్ ద్వారా స్టాండ్‌అప్ కామెడీని తనదైన శైలిలో చేసి మెప్పించారు. హిందీలో బిగ్‌బాస్ మూడో సీజన్‌లో పాల్గొన్నారు. కామెడీ సర్కస్, కపిల్ శర్మ షో, శక్తిమాన్ తదితర కార్యక్రమాల్లోనూ అలరించారు. ఆయన రాజకీయల్లోనూ తన అదృష్టం పరీక్షించుకున్నారు. మొదట సమాజ్‌వాదీ పార్టీలో చేరిన ఆయన 2014 ఏడాది నుంచి బీజేపీలో కొనసాగారు.

సాక్షి

విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

గురువారం । 22 । సెప్టెంబర్ । 2022



దసరా ఉత్సవాలకు ఆహ్వానం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో జరిగే దసరా ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా కోరుతూ రాష్ట్ర డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డికి ఆలయ ఈఓ భ్రమరాంబ బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు.



నగరోత్సవ సేవకు ఛత్రాలు

ఇంద్రకీలాద్రి: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవ సేవకు అవసరమైన ఆరు ఛత్రాలను చెన్నైకు చెందిన దాత ఆర్ఆర్ గోపాల్‌జీ బుధవారం దేవస్థానానికి అందజేశారు.



రామలింగేశ్వరుడి సేవలో..

పెనమలూరు: మండలంలోని యనమలకుదురులో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామిని జస్టిస్ కె.విజయలక్ష్మి, దంపతులు బుధవారం దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

న్యూస్‌రీల్

త్రోబాల్ రాష్ట్ర జట్ల ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్: జాతీయ జూనియర్ త్రో బాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర బాల బాలికల జట్లను ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ త్రో బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.సులోచన బుధవారం తెలిపారు. బాలుర జట్టుకు ఐ.రవి వర్మ, ఎస్.చిన్నా, పి.నరేంద్ర, జె.జగదీష్, ఎన్.ఖాదర్‌వలి, ఆర్.కార్తీక్. టి.రత్నకుమార్, కె.మునిమల్లికార్జునరెడ్డి, బి.వంశీ, జి.వి.రాంబాబు, ఎస్‌కే వెంకటఖాసీం, బి.సింహాద్రి, ఎం.ఈశ్వర్, వి.రూపసాయి ఎంపికయ్యారు. బాలికల జట్టుకు పి.సౌమ్యఅన్నపూర్ణాదేవి, బి.భవాని, సీహెచ్.పల్లవి, ఎం.అనురాధ, జి.శ్రావణి, వి.మధుశ్రీ, ఎస్.జగదీశ్వరి, ఎస్.రజియా, అబ్దుల్ జనిమాబేగం, ఎం.కె.పవిత్ర, టి.ఐశ్వర్య, జి.ఐ.ఎస్.డి.భవాని, పి.జోషిత, ఎస్.హర్షియ, కె.సాయిదుర్గ ఎంపికయ్యారు. బాలుర జట్టు కోచ్‌గా ఎం.ఎస్.శ్రీనాథ్, బాలికల జట్టు కోచ్‌గా కె.లక్ష్మీదేవి వ్యవహరిస్తారని సులోచన తెలిపారు. ఈ జట్లు ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు తమిళనాడులోని దిండిగల్‌లో జరిగే 32వ జాతీయ పోటీల్లో పాల్గొంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ట్రాఫిక్, స్పోర్ట్స్ చైర్మన్ పి.శిరీష అభినందించారు.

నరసింహుడికి రూ.39.84 లక్షల ఆదాయం

వేదాద్రి (జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసి యున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి బహిరంగ వేలం ద్వారా రూ.39.84 లక్షల ఆదాయం వచ్చిందని ఈఓ నాగరాజు తెలిపారు. ఆలయ ఆవరణలో బుధవారం కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడం, తులసి మాలలు, పూలు, స్వామి వారి పటాలు, కూల్‌డ్రింక్స్, కొబ్బరి కాయలు, కిరాణా సామగ్రి విక్రయ హక్కులకు వేలం నిర్వహించారు. గతేడాది కంటే ఈసారి రూ.11.48 లక్షల ఆదాయం పెరిగిందని ఈఓ తెలిపారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ అనురాధ, సూపరింటెండెంట్ బొగ్గ వరపురవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ. 2.12 కోట్లు



ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు భక్తులు హుండీల ద్వారా రూ.2.12 కోట్ల నగదును కానుకలు, మొక్కుబడుల రూపంలో సమర్పించారు. ఆది దంపతులకు భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం మహామండపం ఆరో అంతస్తులో లెక్కించారు. 14 రోజులకు 42 హుండీల ద్వారా రూ.2,12,74,220 నగదు, 691 గ్రాముల బంగారం, 4.830 కిలోల వెండి లభ్యమైనట్లు ఆలయ ఈఓ భ్రమరాంబ తెలిపారు. హుండీల ద్వారా రోజుకు సరాసరిన రూ.15.19 లక్షల ఆదాయం సమకూరిందని వివరించారు. ఆన్‌లైన్ ద్వారా దేవస్థానానికి రూ.20,237లను భక్తులు కానుకలుగా సమర్పించారని పేర్కొన్నారు. కానుకల లెక్కింపులో ఆలయానికి చెందిన వివిధ విభాగాల సిబ్బంది, సేవా సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు



ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ జవహర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.కరికల్ వలవెన్, ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ (ప్రొటోకాల్) ఎం. బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ప్రముఖులను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈఓ భ్రమరాంబ అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుల బాధ్యతల స్వీకారం

మొవ్వ (పామర్రు): జన విజ్ఞాన వేదిక(జేవీవీ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మొవ్వ మండలానికి చెందిన మాటూరి కృష్ణకళ, పాగోలు రవి ప్రసాద్‌లను ఎంపిక చేసినట్లు జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు జంపా కృష్ణ కిషోర్ ఓ ప్రకటలో పేర్కొన్నారు. ఇటీవల కానూరు నాగార్జున హాస్పిటల్‌లో జరిగిన ఈ మేరకు నియామకం చేసినట్లు ప్రకటించారు. బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణకళ, రవి ప్రకాష్‌లను జేవీవీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, సంకులగోపి, తెనాలి చింతయ్య అభినందించారు.

బెజవాడ.. ఇక స్వచ్ఛం

- నగరంలో స్వచ్ఛ్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు
- ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన
- ప్రతి సచివాలయం పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు
- అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగనున్న వైనం



స్వచ్ఛ భారత్ మిషన్‌ను జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెలంపల్లి, కలెక్టర్ ఢిల్లీరావు, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ తదితరులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయవాడ: జిల్లా కేంద్రమైన విజయవాడ నగరంలో స్వచ్ఛత అడుగులు వడివడిగా పడుతున్నాయి. స్వచ్ఛ్ భారత్ మిషన్‌లో భాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛ్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలనే భావనతో 15 రోజుల పాటు పలు కార్యక్రమాలు చేస్తున్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలను, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేస్తున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో చెత్త, పిచ్చి మొక్కలు తొలగింపు, డ్రెయిన్లలో పూడిక తీత వంటి పనులు చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే స్వచ్ఛత కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బంది, కార్పొరేటర్లు, ప్రజలు, యువత పాల్గొంటున్నారు. పరిసరాలను శుభ్రం చేయక ముందు, చేసిన తరువాత ఆ ప్రాంతం ఎలా ఉందో స్పష్టంగా తెలిసేలా 'నాడు–నేడు' పేరుతో ఫొటోలు తీస్తున్నారు. మొక్కలు నాటడం, గోడలకు రంగులు వేయడం వంటి పనులు కూడా చేపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడ నగరం మూడో స్థానంలో నిలిచిన విషయం విదితమే. ఆ స్థానాన్ని మెరుగు పరుచుకుని తొలి, లేదా ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకొనేందుకు వీలుగా నగర ప్రజలను చైతన్యపరిచి, స్వచ్ఛ పనుల్లో వారిని భాగస్వాములను చేస్తున్నారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జూట్, క్లాత్ సంచులను వాడాలని సూచిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టంచేస్తున్నారు.

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా..

జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిషేధించారు. ఈ నిషేధంలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు విభాగాల భాగస్వామ్యంతో నల్ కమిషనర్ టీం లీడర్‌గా 12 మంది సభ్యులతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి షాపును తనిఖీ చేసి జ్యూట్, క్లాత్ బ్యాగులను ఇస్తున్నారు. వ్యాపారులందరూ తమ వద్ద ఉన్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను స్వచ్ఛందంగా అప్పగించాలని ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. హోల్‌సేల్ ప్లాస్టిక్ అసోసియేషన్ బాధ్యులు స్పందించి తమ వద్ద మిగిలినపోయిన టన్ను ప్లాస్టిక్‌ను ఇప్పటికే నగరపాలక సంస్థకు అప్పగించారు. ప్లాస్టిక్ వినియోగంపై ఎవరైనా ఫిర్యాదు చేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబరు 81819 60909ను ఏర్పాటు చేశారు.



స్వచ్ఛ భారత్‌లో భాగంగా మొక్కలు నాటుతున్న మేయర్, కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ (ఫైల్)

స్వచ్ఛ నగరమే లక్ష్యం



బెజవాడను స్వచ్ఛ నగరంగా నిలపడమే లక్ష్యం. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. నగరంలోని అన్ని సచివాలయాల పరిధిలో 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. చెత్త, పిచ్చి మొక్కలు, డ్రెయిన్లలో పూడిక తొలగిస్తున్నాం. గోడలను రంగులువేసి అందంగా తీర్చిదిద్దుతున్నాం. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– కె.వి.సత్యవతి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్), విజయవాడ నగర పాలక సంస్థ

బార్లపై నిరంతర నిఘా



సాక్షి ప్రతినిధి, విజయవాడ: బార్లలో మద్యం విక్రయాలపై నిరంతర నిఘా ఉంటుందని ఎన్టీఆర్ జిల్లా ఎక్సైజ్ అధికారి శౌరి తెలిపారు. 'సాక్షి'తో ఆయన బుధవారం మాట్లాడారు. జిల్లాలో 122 బార్ల లైసెన్సుల కోసం నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. జగ్గయ్యపేటలో ఓ బార్‌కు సంబంధించి ఎవరూ టెండర్లలో పాల్గొనలేదని, మిగిలిన 121 బార్లకు లైసెన్సులు ఇచ్చామని తెలిపారు. అవి ఈ నెలలోనే అమలులోకి వచ్చాయని పేర్కొన్నారు. బార్లలో మద్యం విక్రయాలకు సంబంధించి కచ్చితంగా సమయపాలన పాటించేలా బార్ల యజమానులకు దిశానిర్దేశం చేశామని చెప్పారు. బార్లు, వాకిన్ స్టోర్స్, రిటైల్ అవుట్‌లెట్లలో అన్ని రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. తెలంగాణ కంటే ఏపీలో మద్యం ధరలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ, ఎన్‌డీపీఎల్(నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్) మద్యం విక్రయాలను నిరోధించడంతోపాటు, వాటి విక్రయాలకు పాల్పడే వ్యక్తులపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో జిల్లాలో 150కి పైగా మద్యం షాపులు ఉండగా, ఈ ప్రభుత్వం వచ్చాక వాటిని 117కు పరిమితం చేసిందన్నారు. గతంలో ఉన్న బార్ల సంఖ్య మేరకే, కొత్త లైసెన్సులు ఇచ్చామన్నారు. బార్ల సంఖ్య పెరగలేదని స్పష్టంచేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్)తో కలిసి సంయుక్తంగా అక్రమ మద్యం, సారా నిరోధానికి కఠిన చర్యలు తీసుకొంటున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సారా వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు.

విద్యాశాఖలో కోలాహలం

- ఎంఈఓలుగా ఉద్యోగోన్నతులకు ఏర్పాట్లు
- అర్హుల జాబితా విడుదల
- ప్రమోషన్ అందుకోనున్న 104 మంది
- ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ ప్రారంభం



సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమంలో మాట్లాడుతున్న అజీజ్

మచిలీపట్నం: విద్యాశాఖలో ప్రమోషన్ల కోలాహలం మొదలైంది. ఎంఈవో పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని విద్యాశాఖాధికారులు ఇప్పటికే సీనియార్టీ జాబితాలను విడుదల చేయగా, అర్హులను ధ్రువీకరించే క్రమంలో బుధవారం మచిలీపట్నం డీఈవో కార్యాలయంలో ప్రభుత్వ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను ప్రారంభించారు. గురువారం నుంచి జెడ్పీ మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయులకు వెరిఫికేషన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

104 మందికి ఉద్యోగోన్నతి..

ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రభుత్వ, జెడ్పీ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో పనిచేస్తున్న 104 మంది స్కూల్ అసిస్టెంట్‌లకు ఉద్యోగోన్నతులు కల్పించేలా విద్యాశాఖాధికారులు జాబితా సిద్ధం చేశారు. ఈ మేరకు తొలుత ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లకు స్కూల్ అసిస్టెంట్ నుంచి గ్రేడ్–2 హెచ్‌ఎం, అదే విధంగా ఎంఈవో పోస్టులకు ఉద్యోగోన్నతులు ఇవ్వనున్నారు. ఇందుకోసం 68 మందితో కూడిన జాబితా ప్రకటించారు. ఉమ్మడి కృష్ణా పరిధిలో 53 ఎంఈవో క్యాడర్ స్ట్రెంత్‌గాను, ప్రస్తుతం 25 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 28 ఎంఈవో ఖాళీల భర్తీకి గాను తొలుత గ్రేడ్–2 హెచ్‌ఎంగా పనిచేసే వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం 11 మంది గ్రేడ్–2 హెచ్‌ఎంలుగా పనిచేస్తుండగా, ఇందులో ఎవరైనా ఎంఈవోగా పనిచేసేందుకు ఆప్షన్ ఇచ్చినట్లయితే, వారి ఖాళీలు, అదే విధంగా మిగిలిన ఎంఈవో ఖాళీలను స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి కల్పించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రెండో ఎంఈవో పోస్టు వారికే..

ప్రతి మండలంలో రెండో ఎంఈవో పోస్టును మంజూరు చేసిన ప్రభుత్వం, వాటిలో జెడ్పీ పాఠశాలల్లో పనిచేసే స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి కల్పించేలా విధి విధానాలు ప్రకటించింది. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో 53 ఎంఈవో పోస్టులతో పాటు, ఖాళీగా ఉన్న 23 గ్రేడ్–2 హెచ్‌ఎం పోస్టుల భర్తీకి అర్హులైన స్కూల్ అసిస్టెంట్ల జాబితా సిద్ధం చేశారు. జెడ్పీ మేనేజ్‌మెంట్ పరిధిలో 285 మంది గ్రేడ్–2 హెచ్‌ఎంలు ప్రస్తుతం పనిచేస్తుండగా, వీరి నుంచి ఆప్షన్లు కోరిన నేపథ్యంలో 53 మంది తాము ఎంఈవోలుగా వెళ్తామని అంగీకార పత్రాలను అందజేశారు. ఇలా ఏర్పడే 53, ప్రస్తుతం ఉన్న 23 ఖాళీలు కలిపి మొత్తం 76 పోస్టుల్లో అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పించేలా ధ్రువీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేశారు.

పారదర్శకంగా ఉద్యోగోన్నతులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఉమ్మడి కృష్ణా జిల్లా డీఈవో తాహెరా సూచనలకు అనుగుణంగా ఉద్యోగోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ అజీజ్ తెలిపారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు వచ్చిన స్కూల్ అసిస్టెంట్లకు బుధవారం మచిలీపట్నంలోని డీఈవో సమావేశ మందిరంలో ప్రక్రియపై అవగాహన కల్పించారు. జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ముందుగానే తెలియజేయాలన్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ పవన్ కుమార్, ఏఎస్‌వో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌పీఓలతో స్టార్టప్ కంపెనీలను అనుసంధానించాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓ)తో స్టార్టప్ కంపెనీలను అనుసంధానం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. రాఘవయ్య పార్కు సమీపంలోని యూటీఎఫ్ భవనంలో నాబార్డ్ సహకారంతో హైదరాబాద్ సీనియర్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ డాక్టర్ సత్యేంద్ర కుమార్ అధ్యక్షతన 'ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లు (ఎఫ్‌పీఓ), రైతులు, స్టార్టప్ కంపెనీల అనుసంధానం' అన్న అంశంపై బుధవారం సదస్సు జరిగింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతు సంఘాల ప్రతినిధులు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఢిల్లీరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను స్టార్టప్ కంపెనీలతో అనుసంధానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీని వల్ల రైతులు తాము పండించిన ఉత్పత్తులను లాభసాటిగా విక్రయించుకోవచ్చని సూచించారు. రైతు తమ ఉత్పత్తుల విక్రయానికి స్టార్టప్ చక్కటి వేదికగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించి రైతులకు మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లాలో యువత స్టార్టప్ కంపెనీల స్థాపనకు ముందుకు రావాలని సూచించారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు చెందిన ఐడియా – ఐసీఏఆర్, నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ మేనేజ్‌మెంట్ ద్వారా మద్దతు ఇచ్చే సుమారు 18 స్టార్టప్ కంపెనీలు, తమ ఉత్పత్తుల సేవలను అందించిన ఎఫ్‌పీఓలు, తాము అందించిన సేవల ద్వారా లబ్ధి పొందిన రైతులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం సీఈఓ ఆషాకిరణ్, ఐడియా సీఈఓ ఎస్.సెంథిల్ వినాయగం, నాబార్డ్ జనరల్ మేనేజర్ ఎస్.ఎస్.మూర్తి, పలువురు రైతు సంఘ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మతిమరుపు.. అశ్రద్ధ వద్దు

అవగాహన సదస్సులో డాక్టర్ అయోధ్య



అల్జీమర్స్ డే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ అయోధ్య, డాక్టర్ మానస, శంకరరావు

లబ్బీపేట(విజయవాడ తూర్పు): వృద్ధుల్లో వచ్చే మతిమరుపు సమస్యను అశ్రద్ధ చేయకూడదని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్‌కే అయోధ్య అన్నారు. అది తీవ్రమైన అల్జీమర్స్ డిమోన్షియాకు దారితీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రపంచ అల్జీమర్స్ డేను పురస్కరించుకుని బుధవారం అవగాహన సదస్సు జరిగింది. సూర్యారావుపేటలోని మానస మానసిక వైద్యశాలలో జరిగిన ఈ సదస్సులో డాక్టర్ ఆర్‌కే అయోధ్య మాట్లాడుతూ వృద్ధులను కలవరపెట్టే మతిమరుపు జబ్బు రావడానికి చాలా రకాల కారణాలు ఉంటాయన్నారు. అందులో 70 శాతం మందిలో అల్జీమర్స్ డిమోన్షియా అని ఆయన పేర్కొన్నారు. దీనిని తొలిదశలో గుర్తించి మందులు వాడటం ద్వారా సమస్య పెరగకుండా చూడవచ్చన్నారు. అల్జీమర్స్ సోకిన వారికి గతంలో జరిగిన ఘటనలు గుర్తుంటాయని, కానీ ప్రస్తుతం జరిగేవి ఏవీ గుర్తుండవని పేర్కొన్నారు. అనంతరం అడల్ట్స్ అండ్ చైల్డ్ సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస మాట్లాడుతూ.. అల్జీమర్స్ సోకిన వారి విషయంలో కుటుంబ సభ్యుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. ఈ సందర్భంగా అల్జీమర్స్ లక్షణాలపై ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

రక్తదాతలు అభినందనీయులు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

లబ్బీపేట (విజయవాడ తూర్పు): ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు అభినందనీయులని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. దేశ వ్యాప్త రక్తదాన శిబిరాల నిర్వహణలో భాగంగా లయన్స్ క్లబ్, వరుణ్ మోటార్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. బెంజిసర్కిల్ సమీపంలోని వరుణ్ బజాజ్ షోరూమ్‌లో నిర్వహించిన ఈ శిబిరాన్ని కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా లక్ష యూనిట్ల రక్తం సేకరించేందుకు జిల్లాలో ప్రత్యేక మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని 15 బ్లడ్ బ్యాంకుల్లో భద్రపరిచి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన రోగులకు ఉచితంగా అందిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు వైద్యులు సకాలంలో రక్తం అందించి ప్రాణాలను కాపాడుతున్నట్లు పేర్కొన్నారు. అపోహలను వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం వరుణ్ మోటార్స్ సంస్థ ఉద్యోగులకు మొక్కలను పంపిణీ చేసి, నేత్రదానంపై నిర్వహించిన అవగాహనా ర్యాలీని జెండా ఊపిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ సంస్థ ప్రతినిధులు బి.గిరిబాబు, సీజీఎం టి.శ్రీనివాసరావు, జీఎం వి.పద్మజ, సీహెచ్ గంగాధర్, లయన్స్ ప్రతినిధి శంకర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

లీజుకు ఆర్టీసీ ఖాళీ స్థలాలు

బస్టాండ్ (విజయవాడ పశ్చిమ): కృష్ణాజిల్లా చల్లపల్లి, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, మైలవరం, విద్యాధరపురంలోని ఆర్టీసీ ఖాళీ స్థలాలను 15 ఏళ్ల కాల వ్యవధికి అద్దె ప్రాతిపదికన లీజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.వై.దానం బుధవారం ప్రకటించారు. ఆసక్తి ఉన్న వారికి ఈ నెల 23న ఉదయం 11.30కి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

పెద్ద జమాలప్ప జీవిత సంగ్రహం పుస్తకాన్ని ఆవిష్కరించిన స్పీకర్



సాక్షి, అమరావతి: ప్రభుత్వం చీఫ్ విప్ ఓఎస్డీ ఎం.ప్రభాకర్ రచించిన వయోలిన్ విద్వాంసుడు 'పెద్ద జమాలప్ప జీవిత సంగ్రహం', వి.ఆర్.రెడ్డి రచించిన 'చదవడం – వ్రాయడం' పుస్తకాలను శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం తన చాంబరులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, శాసన సభ కార్యదర్శి పి.బాలకృష్ణమాచార్యులు, రచయిత వి.ఆర్.రెడ్డి, ప్రభుత్వం చీఫ్ విప్ ఓఎస్డీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ కళలను పరిరక్షించుకోవాలి



కళాకారిణి నృత్య ప్రదర్శనను తిలకిస్తున్న పోటీల న్యాయనిర్ణేతలు

విజయవాడ కల్చరల్: సంప్రదాయ కళలు, సంగీత, నృత్య సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.గోవిందరాజన్ సూచించారు. నగరంలోని సంగీత కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయిలో నిర్వహించిన సంప్రదాయ పోటీలను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 9, 10 తేదీల్లో విజయనగరం జిల్లా మహోత్సవాల సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సంప్రదాయ పోటీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, విజయనగరంలో జరిగే ఉత్సవాల్లో ప్రదర్శనకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. కూచిపూడి, భరతనాట్యం, శాస్త్రీయ సంగీతం అంశాలుగా జూనియర్, సీనియర్ విభాగాల్లో 75 మంది పోటీపడ్డారని పేర్కొన్నారు. ఈ పోటీలకు విశేష స్పందన కనిపించిందన్నారు. విజేతలు విజయనగరంలో జరిగే సెమీఫైనల్స్ పాల్గొంటారని తెలిపారు.

పోటీల విజేతలు వీరే..

శాస్త్రీయ సంగీతం జూనియర్ విభాగంలో ఎం.శివానంద యశస్వీ, ఎం.సింధూ రాగేశ్వరి, సీనియర్ విభాగంలో ఎం.లోహితదత్త, ఎ.సునీత, కూచిపూడి జూనియర్స్‌లో కె.శృతి సమన్వి, కె.కృష్ణవేణి, కూచిపూడి సీనియర్స్‌లో ఎం.కోమల్ బాబు, సీహెచ్.తన్మయి, భరతనాట్యం జూనియర్స్‌లో కె.వైష్ణవి, పి.గాయత్రి, సీనియర్స్‌లో ఎస్.లలిత, ఎస్.జయదుర్గాభవాని వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

సివిల్ సర్వీసెస్ జిల్లా జట్టు ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

మచిలీపట్నం: రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు పురుషులు, స్త్రీల విభాగంలో జిల్లాస్థాయి జట్లను ఎంపిక చేసినట్లు క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఝాన్సీలక్ష్మి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళ, బుధవారాల్లో మచిలీపట్నంలోని క్రీడాప్రాధికార సంస్థ ప్రాంగణంలో ఎంపికలు చేశామన్నారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, ల్యాండ్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్ జట్ల ఎంపిక కోసం పోటీలు నిర్వహించామన్నారు. జిల్లాస్థాయి నుంచి ఒక్కొక్క క్రీడా విభాగం నుంచి ముగ్గురు క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో త్వరలో జరిగే అఖిల భారత సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన క్రీడాకారులను ఆమె అభినందించారు.

నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇళ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ శ్రీవాస్

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): జిల్లాలోని జగనన్న లే అవుట్లలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, గృహ నిర్మాణశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు ప్రతి వారం లక్ష్యాలను సమీక్షిస్తున్నారన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి 30 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో ఈ వారం 2,941 ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా 1,334 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. లక్ష్యాల సాధనలో వెనుకబడిన సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలను వివరణ కోరారు. కాన్ఫరెన్స్‌లో డీఆర్వో కె. మోహన్ కుమార్, హౌసింగ్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి. శ్రీదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రవికాంత్ పాల్గొన్నారు.

ఆర్బీకేలతో బహుళ ప్రయోజనాలు



పరిటాల ఆర్బీకే వద్ద మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులతో ట్రైనీ కలెక్టర్ల బృందం

రాష్ట్ర మార్క్‌ఫెడ్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ కిశోర్

కంచికచర్ల(నందిగామ): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ కిశోర్ అన్నారు. కంచికచర్ల మండలం పరిటాలలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ఎనిమిది మంది శిక్షణ పొందుతున్న కలెక్టర్ల బృందం బుధవారం మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ భూసారం నుంచి వాతావరణం వరకు, విత్తనం నుంచి అమ్మకం వరకు, పాడి నుంచి పంట వరకు అన్నివేళలా రైతులకు రైతు భరోసా కేంద్రాలు అండగా ఉంటాయన్నారు.

సీఎం యాప్‌తో మేలు..

వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సీఎం యాప్(కంటిన్యూస్ మోనటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రైసెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్), సీఎం ఎయిడ్ యాప్(కంటిన్యూస్ మోనటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ఇన్‌పుట్ డిస్ట్రిబ్యూషన్)లను ప్రవేశపెట్టిందని కిశోర్ అన్నారు. గ్రామంలో రైతులు తూర్పారబడుతున్న పెసలు పంట ఎంత మేరకు దిగుబడి వచ్చిందని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆర్బీకేలో విత్తనాలు, ఎరువులు నిల్వ ఉన్న గోడౌన్‌ను పరిశీలించారు. ఆర్బీకేలో యాప్‌లు పనిచేస్తున్న విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల మేనేజర్లు కె. నాగమల్లిక, బి. మురళీ కిశోర్, మండల వ్యవసాయ అధికారి కె. విజయ కుమార్, పరిటాల వీపీఏలు రఘు, ఎం. చంద్రశేఖర్, సొసైటీ చైర్‌పర్సన్ మాగంటి వినయభూషణరావు, ఎంపీటీసీ సభ్యురాలు కర్ల మాధవి, కర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

29న వాహనాల వేలం

భవానీపురం(విజయవాడ పశ్చిమ): స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) భవానీపురం స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ అయిన 12 ద్విచక్ర వాహనాలను ఈ నెల 29వ తేదీ ఉదయం 9 గంటలకు స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగలవారు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రిఫండబుల్)గా రూ.5వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంలో వాహనాన్ని పాడుకున్న నగదుకు అదనంగా 18 శాతం జీఎస్టీ రుసుం కట్టాల్సిందని తెలిపారు. వేలం పాటకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పి. వంశీరామ్ (ఎస్ఈబీ సబ్ ఇన్‌స్పెక్టర్) 9182979919, వీవీ వేణుగోపాలరావు (హెడ్ కానిస్టేబుల్) 9949369538లను సంప్రదించాలని కోరారు.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగిపై హత్యాయత్నం చేసిన ముగ్గురు నిందితులను ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ) బుధవారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 17న రాత్రి 12.30 గంటల సమయంలో విశాఖపట్నం నుంచి వస్తున్న కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలుకు విజయవాడ అవుటర్‌లో సిగ్నల్ పడటంతో బల్బు క్యాబిన్ వద్ద నిలిచింది. ఆ సమయంలో సమీపంలోనే ఉన్న రాజరాజేశ్వరిపేటలో నివాసముంటున్న బత్తుల హరికృష్ణ, మింగి పండు, పసుపులేటి సాయిబాబు అనే ముగ్గురు యువకులు గంజాయి మత్తులో జోగుతూ నిలిచి ఉన్న రైలులోని బీ1 కోచ్‌లో ఎక్కారు. ఏసీ కోచ్‌లో బెడ్ రోలర్‌గా కాంట్రాక్ట్ విధులు నిర్వర్తిస్తున్న రాజ్‌కుమార్ అక్కడ ఉండటంతో అతని వద్దకు వెళ్లి వాగ్వావాదానికి దిగారు. రైలు దిగి వెళ్లిపోవాలంటూ ఎంత వారించినా వినకుండా తమనే దిగిపోమంటావా అంటూ బత్తుల హరికృష్ణ తన వద్ద ఉన్న కత్తితో రాజ్‌కుమార్ ఛాతిలో పొడిచాడు. అనంతరం ముగ్గురు రైలు దిగి పారిపోయారు. దీంతో అదే రైలులోని తోటి ఉద్యోగులు రాజ్‌కుమార్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో చికిత్స అందిస్తున్నారు. దీనిపై ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు విజయవాడ జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను గుర్తించారు. వారు విశాఖపట్నంలో ఉన్నట్లు తెలుసుకుని అక్కడకు వెళ్లి అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన జీఆర్‌పీ సిబ్బందితో పాటు సహకరించిన ఆర్‌పీఎఫ్ సిబ్బందిని రైల్వే ఎస్పీ విశాల్‌గున్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

జి.కొండూరు(మైలవరం): యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధి గడ్డమణుగు గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధి గడ్డమణుగు గ్రామానికి చెందిన రావూరి వెంకటేష్(19) పదో తరగతి వరకు చదివి రాడ్ బెండింగ్ పనులకు వెళ్తూ ఉండేవాడు. కాగా చెడు వ్యసనాలకు బానిసైన వెంకట్ గత కొన్ని రోజులుగా తనకు వివాహం చేయాలంటూ తల్లిదండ్రులతో గొడవపడుతున్నాడు. గత మూడు రోజులుగా పనికి కూడా వెళ్లకుండా మద్యం తాగుతూ ఇంట్లోనే ఉండి గొడవ కొనసాగిస్తుండటంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటేష్ బుధవారం సాయంత్రం 3గంటల సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి రావూరి ఇజ్రాయేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మరాజు తెలిపారు.

ముగిసిన రాజభాష వారోత్సవాలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న చీఫ్ వర్క్‌షాపు మేనేజర్ శ్రీనివాసరావు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు చీఫ్ వర్క్‌షాపు మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ నెల 14న ప్రారంభమైన రాజభాష వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు వేడుకల్లో ముందుగా ప్రముఖ హిందీ సాహితీవేత్త భారతేందు హరిశ్చంద్ర జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వర్క్‌షాపు అధికారులతో కలసి చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం..

కార్యక్రమంలో పాల్గొన్న డెప్యూటీ చీఫ్ రాజభాష అధికారి హేమరాజ్ మీనా హిందీ దినోత్సవం నుంచి మొదలుకొని నేటి వరకు వర్క్‌షాపులోని అన్ని విభాగాల్లో పనిచేసే కార్మికులకు రాజభాష ప్రాముఖ్యతను తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు, హిందీ వర్క్‌షాపులు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వారోత్సవాలలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన కార్మికులకు బహుమతులను అందజేశారు. వర్క్‌షాపు సీనియర్ సెక్షన్ ఇంజినీర్ వి.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి



తిరువూరు: స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం రాత్రి మృతి చెందాడు. 55 ఏళ్ల వయసున్న వ్యక్తి అనారోగ్యస్థితిలో ఉండగా 108 అంబులెన్సులో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇతను గత కొంతకాలంగా బస్టాండ్ వద్ద యాచన చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. దీంతో ఆ వ్యక్తికి అతనికి సంబంధించిన వివరాలు తెలిస్తే తిరువూరు పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ దుర్గాప్రసాద్ కోరారు.

ఇద్దరు విద్యార్థినుల అదృశ్యం

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): స్కూల్‌కు వెళ్లిన తన ఇద్దరు కుమార్తెలు కనిపించడం లేదంటూ తల్లి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్టినగర్ రాయప్ప రాజు వీధికి చెందిన షేక్ రజియా అలియాస్ కుమారి.. భర్త మౌలాలి పదేళ్ల కిందట విడిపోయారు. రజియాకు ఇద్దరు సంతానం. తాపీ పని చేసుకుని ఇద్దరు పిల్లలను చదివిస్తోంది. పెద్ద కుమార్తె నేహన, షేక్ షబియలు టీనర్‌పేట టీఎంహెచ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నారు. 20వ తేదీ ఉదయం స్కూల్‌కు వెళ్లిన ఇద్దరు బాలికలు సాయంత్రం అయినా తిరిగి రాలేదు. దీంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

శుభదర్శి చిట్‌ఫండ్ చందాదారులు (సబ్‌స్క్రైబర్స్)కు ప్రకటన

విజయవాడ నగరము నందు శుభదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ అను సంస్థ మూసివేయబడిన కారణంగా వారి తరపున నన్ను అఫీషియల్ రిసీవర్‌గా డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, విజయవాడ వారు అపాయింట్ చేసియున్నారు. సదరు చిట్‌ఫండ్ వారు మూసివేసేనాటికి 14 గ్రూప్స్ పెండింగ్‌లో వున్నవి. అవి వరుసగా 1) SLTSSS, 2) SLT44T, 3) SLT45T, 4) SLT46T, 5) SLT47T, 6)SLT51BS, 7) SLT52BS, 8) SLT53BS, 9) SLT54BS, 10) SLT91MS, 11) SLT92MS, 12) SLT93MS, 13) SLT94MS, 14) SLT95MS. పై గ్రూపులలో చిట్ పాడుకుని నెలవారీ సబ్‌స్క్రిప్షన్స్ కట్టని వారందరికీ నోటీసులు పంపగా వారిలో కొంతమంది కొంత పైకము చెల్లించినారు. సదరు చిట్‌ఫండ్ వారికి ప్రైజ్డ్ సబ్‌స్క్రైబర్స్ ఎవరైనా ఇంకనూ బాకీ వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలో పూర్తి పైకము చెల్లించగలరు. లేనిచో అట్టి వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొనబడును. శుభదర్శి చిట్ ఫండ్ వారి నుండి పైన పేర్కొన్న గ్రూపులకు సంబంధించి కొంతమంది తమకు చిట్ ఫండ్ వారు బాకీ ఉన్నారని తెలియజేస్తూ ఆధారాలతో లెటర్స్ ఇచ్చియున్నారు. వారందరికీ శుభదర్శి చిట్‌ఫండ్ తరఫున అమౌంట్ చెల్లించవలసి వుంది. ఇంకా ఎవరికైననూ పైన పేర్కొన్న గ్రూపులకు సంబంధించి శుభదర్శి చిట్ ఫండ్ వారు బకాయి వున్న యెడల ఈ క్రింద పేర్కొన్న చిరునామాకు ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలో తగిన ఆధారాలతో రాతపూర్వకముగా తెలియజేయగలరు.

ఇట్లు: ఎ. ప్రసూన్‌కుమార్, అఫీషియల్ ఆఫీసర్ / అడ్వకేట్
శుభదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ, డోరు నెం. 56-6-7ఎ. ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ ఎదురు, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ. సెల్: 80197 81685

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Medical PG MD & MS Seats available in Very low package & three instalments. Contact immediately ✆ 81053 65900, 93907 55100

■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 06940

■ డైరెక్ట్ 10th, వన్ సిట్టింగ్ ఇంటర్ (APOSS ద్వారా), డైరెక్ట్ డిగ్రీ, వన్ సిట్టింగ్ డిగ్రీ (లేటరల్ ఎంట్రీ ద్వారా) అడ్మిషన్లు జరుగుచున్నవి. పాస్ గ్యారంటీ కోచింగ్. R.C. రెడ్డి స్టడీ సర్కిల్ VJA ✆ 99120 83832

■ RR's Academy, NEET & IIT Longterm Coaching. 25 No's Boys & Girls Separate Batch. B.Tech, Inter & Polytech Tuitions. all Competative Exams. ✆ 99852 87455

■ ఇంటర్ ఫెయిలయ్యారా? చింతించవద్దు- Academic Year Waste కాకుండా ఇంటర్‌తో పాటు B.B.A. కోర్సు రెగ్యులర్‌గా చేయు అవకాశం. వివరాలకు & అడ్మిషన్లకు సంప్రదించండి. ఫోన్: 95813 84578

COACHING

■ GK's Learning Hub (By IIT Alumni): Online Coaching for IIT-JEE (Main & Advenced), IIT-JEE Foundation for IX & X Students. Join us for free demo sessions. 83339 14567

REAL ESTATE

FLAT FOR SALE

■ VJA సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీకి దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK ఫ్లాట్ లిఫ్ట్, కార్ పార్కింగ్, జనరేటర్‌తో అమ్మకానికి కలదు సంప్రది 90006 30293

PLOT FOR SALE

■ కంకిపాడు బైపాస్ అనుకొని CRDA లే అవుట్ ఓపెన్ ప్లాట్స్ గజం 11,000/-, ఇండిపెండెంట్ హౌస్ 167 చ॥గ॥ 43 లక్షలు విత్ కవర్డ్ లోన్ సౌకర్యం ఉంది. ✆ 94909 24647

■ బందర్‌రోడ్డు కంకిపాడు టోల్ ప్లాజా హైవేకి 300 మీటర్స్ మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ ఓపెన్ ప్లాట్స్ మరియు ఇండిపెండెంట్ హౌస్ కలవు. 167, 183, & 200 గజాలు కలవు. ✆ 78740 60720

■ మైలవరం అనుకొని సెంటు 1.2L,చ.గ. నున్నకి దగ్గర 6500/-, పెద్దఅవుటపల్లిలో 8500/- ఆగిరిపల్లిలో: 3500/-, బందర్ రోడ్ గోశాలలో: 16000 (CRDA). Ph: 9676215456

SERVICES

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 78930 55350

■ తేజ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్: స్లాబ్ లీకేజి బాత్‌రూమ్స్, గోడచెమ్మలు, క్రాకులు, ట్యాంక్స్, బీడ్రాస్, లీకేజీలు ఇంజనీర్ పర్యవేక్షణలో 100% గ్యారంటీతో మరమ్మత్తులు & Pest Cotrole, పెయింట్ వర్క్స్ చేయబడును. 80960 28175

BUSINESS OFFER

■ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ కాకినాడ ఆవరణలో సోమవారం 26వ తేదీన రొజా ఎండిన చేపల డ్రైయర్ యంత్రాల ప్రదర్శన వివరాల కోసం సంప్ర: జగన్: 63743 88941

■ తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో అత్యధికమైన రాబడుల కోసం ఆకర్షణీయమైన మార్గం ద్వారా రోజువారి సంపద అందరికీ అవకాశం కలదు. ఇంట్రెస్ట్ ఉన్న వారు మావాట్సాప్ డిటెయిల్స్ పెట్టగలరు. 7396068910

■ వెస్ట్రన్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్‌తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి.ఫోన్: 7288821115/1116

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర ✆ 96590 57777

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

■ సంప్ర : సెల్ : 70955 77775, బంగారం కొనబడును. బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

■ బంగారం కొనబడును. 100% జన్యూన్. అన్ని బ్యాంక్‌లు, ముత్తూట్, మణప్పురం, ఏ ఇతరసంస్థలలో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును ✆ 77999 91915

■ బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నది మా డబ్బుతో విడిపించి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, జన్యూన్. ✆ 88978 87700

ASTROLOGY

■ తాళపత్రములు చూసి మీ బొటన వేలి ముద్రతో మీ పేర్లు, మీ కుటుంబ సభ్యుల పేర్లు మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. విజయవాడ. ✆ 8317684903

PEST CONTROL

■ చెదల నివారణకు వాసనలేని, మరకలు పడని కెమికల్స్‌తో నివారించి 5 సం॥ గ్యారంటీ ఇచ్చే సంస్థ హిందూస్థాన్ పెస్ట్ కంట్రోల్. ✆ 94901 79238, 94417 15731

WANTED

■ రిసెప్షనిస్ట్, హౌస్‌కీపర్స్, బిల్లింగ్ అసిస్టెంట్స్, కిచెన్ సూపర్ వైజర్, కెప్టెన్స్, వెయిటర్స్ (ఫుల్‌టైం / పార్ట్‌టైం) వెంటనే సంప్రదించండి. హోటల్ కృష్ణా రెసిడెన్సీ, రాజగోపాలచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ. ✆ 0866-2575301

■ సెక్యూరిటీ గార్డులు హనుమాన్ జంక్షన్ గన్నవరం (పొట్టిపాడు టోల్‌ప్లాజా దగ్గర)కి కావలెను. జీ : 8500 + 3000 PF, ESI, 10th, 45Y, 8 గం॥ ✆ 86882 35975

■ Female accountant required, B.com, 2-4 Years of accounting experience software & Advanced MS Excel skills inculding Vlookups & pivot tables. English fluency is must. Salary : 10K-12K. Drop your resume at : hr.infotaxgroup22@gmail.com

■ స్త్రీ/పు టెలీకాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. రోహిణి, VJA-3, 15 రో॥ అన్ని కులముల వారికి తగిన సంబంధములు చూపించగల అతి పెద్ద సంస్థ. ✆ 94401 57931.

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు నిడమానూరు రామవరప్పాడు పరిసర ప్రాంతాలకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 11, 12, 14 వేలు. వ: 45 సం.లోపు. Q: 10th P/F ✆ 89893 47406.

■ కానూరులో బిల్డింగ్ మెటీరియల్స్ కంపెనీలో లోడింగ్ & అన్‌లోడింగ్ చేయుటకు వర్కర్స్ , డ్రైవర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 85220 87441, 90597 34496.

■ బ్యాంకు అనుబంధ సంస్థలలో పనిచేయుటకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో రిటైర్డ్అయిన వారు, గృహిణులు, టీచర్లు కావలెను. అర్హత: SSC to PG, Salary: 30K+PF, ESI ✆ 94916 49175

■ Wanted Teachers to Teach UKG, Asst. Teachers, PET Teachers. Contact: KL Rao Park Lane, Chitti Nagar, Vijayawada. ✆ 9291398877, 93912 73539

■ గుడివాడలో గల మా VRK Wellness సెంటర్ నందు PRO పని చేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. అర్హత Degree Good & Fair looking persons. ✆ 92472 47798

■ Urgently requires Dietician (Female) for a Endocare Hospital in Vijayawada. Qual: M.Sc (Nutrition). Exp. 1-3 yrs. Contact: 90146 88184

■ Wanted Tele Callers Female with Good Communication Skills with min 1 year exp. Anu Enterprises, Chammanagiripeta, Machilipatnam ✆ 70366 40887

■ లక్ష్మీ భవాని ఏజెన్సీస్ భవానీపురం నందు పని చేయుటకు Degree / Inter+Tally A.C/OC అభ్యర్థులు (Male) కావలెను. జీతం: 11000-13000/- ✆ 94408 39728, 90320 89366

■ లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే సంప్రదించగలరు. 63041 63553

■ Moon Light Lifts Company Requires Marketing Executives for Krishna, Prakasam Dist. Contact: 9492079290, 8801226633

■ విజయవాడ గవర్నర్‌పేటలో డ్రైవ షాపులో పనిచేయుటకు 35 సం॥లోపు ఇంటర్ / డిగ్రీ చదివిన డ్రైవ యువతి / యువకులు కావలెను. టైమింగ్స్ : 10 am to 8.30 pm. జీతం : 9000/-. ఫోన్: 72072 42672, 98662 68791 (whatsapp)

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000 - 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 83099 74722

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000 - 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 9133999019

■ మీ ఇంటివద్దనే వుంటు మా కంపెని ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ వ్రాయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం:12000. ఫోన్: 80084 01243

■ Wanted Asst. Counsellor, Female Tele Callers, Salary 10,000/- to 16,000/- Any Degree, Job Location: Vijayawada: Contact: 8978180842, 8978180832

■ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ యందు పర్మినెంట్‌గా చేయుటకు B.Tech, డిప్లమా, ITI (ALL), Any డిగ్రీ, MBA (HR) స్త్రీ/ పు కావలెను. జీ: 15-45 వేలు. 91105 62794.

■ సెక్యూరిటీ గార్డ్స్ స్త్రీ/పు, పార్కింగ్ డ్రైవర్స్, ఆఫీస్ క్లర్క్స్ (స్త్రీ), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. వయస్సు, చదువుతో పనిలేదు. వసతి కలదు. సంప్ర. ✆ 92472 71222, 96423 13999

■ స్నేహ హోంకేర్ సర్వీస్ నందు పెద్దవారికి సేవ చేయుటకు 24 Hr. ఇంటి, వంట పని, బేబీకేర్ టేకర్స్, ఆటెండర్, హెల్పర్స్, ఏజెంట్స్ స్త్రీ/పు కావలెను. జీ॥ 20-25 వేలు, ఫ్రీ రూం+మెస్ ఫ్రీ, సంప్రు॥ 85209 00992, 91217 22069

■ Karthik Modulars: All Types of Modular Kitchens & Interior Works. Manufacturing Factory నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 95812 94146, 95059 09511

■ Wanted lady P.E.T Teacher and Asst. Teachers. Contact. ChittiNagar, Vijayawada. Phone. 8179990508, 9391273539

■ విజాన్ టెక్నోలో EM హైస్కూల్, గుడివాడ నందు 3rd-8th Maths, Telugu Social, 6th-10th- Social, Maths, PS, Hindiలు బోధించుటకు అర్హత, అనుభవం కలిగిన టీచర్స్ కావలెను. ✆ 99480 05457, 98483 97797

■ మెట్రోపాలిటన్ హోటల్‌లోకి స్టాఫ్ కావలెను. 1.వెయిటర్- సర్వీస్ 2. బెల్‌బాయ్స్ 3.సెక్యూరిటీ గార్డ్స్ 4. ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ 5. కిచెన్ స్టాఫ్ కావలెను. VJA సంప్ర॥ 7288885598

■ ప్రముఖ సంస్థ నందు ఇంటివద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. పార్ట్‌టైం/ఫుల్ టైం స్త్రీలకు ప్రత్యేకంగా జీతం: 18000/- జెన్యూన్ జాబ్. 9515855341

■ Wanted Male Principals Qualification Graduation Age 30 to 50. Must be Married. 5 years Experience in Education or Any Other Sector. Salary 30000 to 35000 Place of Work Guntur. Master Minds, Institutions. Contact Number. 9100024059

■ ప్రముఖ కంపెనీకి ఇంటివద్దనే ఉంటూ Phone ద్వారా వర్క్ చేయుటకు టెలికాలర్స్ స్త్రీ/పు॥ కావలెను. Qul: 10th, జీతం: 16,000/- సం: 9177142980

■ 10th క్లాస్ పాసైన వారికి అదనంగా ఆదాయం కొరకు LIC ఏజెంట్‌గా చేరండి. సంప్ర: 8374255267

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, డ్రైవర్లు, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యభర్తలు కావలెను. ఫోన్ 9391036931 / 9246585901.

■ FREE: 30 సం॥లోపు గల 6th to Xth E/M లేడీ ట్యూటర్స్‌కు, లేడీ కంప్యూటర్ ట్రైనర్స్‌కు, పేద మహిళలకు క్రిస్టియన్ సంస్థ హైదరాబాద్ కూకట్‌పల్లిలో HR + కమ్యూనికేషన్ + సోషల్ మీడియా + టీమ్ డిజిటల్ మార్కెటింగ్ + అకౌంట్స్‌లో 120 రోజుల ఫ్రీ-ప్రాక్టికల్ ట్రైనింగ్ + ఫ్రీ-వసతి + ఫ్రీ - సర్టిఫికేషన్ ఇచ్చి స్వయం - ఉపాధి కల్పించబడును. Q: ఏదేని డిగ్రీ/ PG పాస్/ ఫెయిల్ సె॥ 10k - 40k ఫోన్: 9391907771, 8008292245.

■ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో వర్క్ చేయుటకు కార్గో సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లోడర్స్ అర్జెంట్‌గా కావలెను. జీ: 18,000/- to 30,000/-. Q: 5th to Any Degree రూం+భోజనం ఫ్రీ. 9642264336

■ VIP'sఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. 7995385999



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం సంప్రదించవలసినదిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అధీకృత అధికారి వివరాలు : పేరు : శ్రీ సి. రవి శంకర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in మొబైల్ నెం.8008222340.

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, సికింద్రాబాద్ (బ్రాంచి కోడ్ : 04106), 5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్.బి.ఐ ఎదురుగా, అమరావతి ఎల్.హెచ్.ఓ. చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండరీ, హైదరాబాద్ - 500 001.

అనుబంధం-IV A (రూల్ 6(2) & 8(6) లోని ప్రొవిజన్స్ చూడండి)

చర & స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) మరియు రూల్ 8(6)లోని ప్రొవిజన్స్‌తో కలిపి చదవబడే ప్రకారం చర & స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి వారు ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్ (పూర్వపు శ్రీనివాస ప్రొఫైల్స్ & ఎక్స్‌ట్రూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్), సర్వే నెం.1/2, 1/3, 1/7, 1/8, 6/8 & 6/3, సిరిపురం గ్రామం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా మరియు హామీదారులు : 1) శ్రీ వి.వి.సత్యనారాయణ, తండ్రి : వి.నరసింగరావు, ఫ్లాట్ నెం.18, అల్లియెడ్ హౌసింగ్ సొసైటీ, ఎస్.పి. బంగ్లా దగ్గర, మయూరి జంక్షన్, విజయనగరం-3. 2) శ్రీ వి.వి.కామేశ్వరరావు, తండ్రి : వి.నరసింగరావు, ఫ్లాట్ నెం.18, అల్లియెడ్ హౌసింగ్ సొసైటీ, ఎస్.పి. బంగ్లా దగ్గర, మయూరి జంక్షన్, విజయనగరం-3. 3) శ్రీ బాదం కృష్ణ మూర్తి, తండ్రి : బి.పెంటయ్య, ఎఫ్.ఎఫ్-2, 4-47-8, బాదం రెసిడెన్సీ, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17. 4) శ్రీమతి బాదం రత్నమాల, భర్త : శ్రీ బాదం కృష్ణ మూర్తి, ఎఫ్.ఎఫ్-2, 4-47-8, బాదం రెసిడెన్సీ, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17. 5) శ్రీ బాదం సాంబమూర్తి, తండ్రి : బి.పెంటయ్య, డి.నెం.11-169ఎ, గర్భం గ్రామం, భైరిపురం పోస్ట్, మెరకముడిదం మండలం, విజయనగరం జిల్లా-535102. 6) శ్రీమతి బాదం పార్వతి, భర్త : బి.సాంబమూర్తి, డి.నెం. 11-169ఎ, గర్భం గ్రామం, భైరిపురం పోస్ట్, మెరకముడిదం మండలం, విజయనగరం జిల్లా-535102. 7) శ్రీ వి.వేణుగోపాల్, తండ్రి : వి. నరసింగ రావు, ఫ్లాట్ నెం.35, శ్రీనివాస్ నగర్, ఎస్ సి ఎస్ రోడ్డు, విజయనగరం-1. 8) శ్రీ జల్లు కళ్యాణ్ రామ్, తండ్రి. జె.రామారావు, 15-155, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. 9) మెస్సర్స్ వి వి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ వి వి సత్యనారాయణ, డైరెక్టర్, సర్వే నెం.65 భాగం, రాజుల తాళ్ళవలస, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా-531163 వారి నుండి తేది.20.10.2016 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.21,08,61,076/- (అక్షరాల ఇరవై ఒక కోట్ల ఎనిమిది లక్షల అరవై ఒక వేల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.20.10.2016 నుండి సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొదలగునవి (డిమాండ్ నోటీసు జారీ చేసిన పిదప ఋణగ్రహీత / హామీదారులు మరియు కంపెనీ వారిచే ఏదేని చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన చర మరియు స్థిరాస్తులు "అక్కడ ఏమి ఉన్నదో అదే", "అక్కడ ఎలా ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏదైతే ఉన్నదో అదే" పద్ధతి పై తేది.12.10.2022 న విక్రయించబడునని సూచించడమైనది.

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరములు

గమనిక : లాటు నెం.1 నుండి 4 వరకు చెప్పిన ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పేరున మొదటి తనఖా ఛార్జ్ చేయబడినది మరియు రెండవ తనఖా కెనరా బ్యాంక్ (పూర్వపు సిండికేట్ బ్యాంక్) వారికి చేయబడినది. లాటు నెం.5 ఆస్తికి సంబంధించి సమాన నిష్పత్తిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కెనరా బ్యాంక్ (పూర్వపు సిండికేట్ బ్యాంక్) వారికి తనఖా ఉంచబడినది.

లాట్ నెం.1 : విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, సిరిపురం గ్రామం, సర్వే నెం.1/2, 1/3, 1/7, 1/8, 6/8 & 6/3లో ఉన్న ప్రస్తుత ఆస్తులు, ముడి సరుకులు, పూర్తయిన గూడ్స్, స్టాక్స్ స్పేర్స్, మొత్తం ప్లాంట్ & మిషనరీ మెస్సర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందినది.

రిజర్వు ధర : రూ.6,64,00,000/- ధరావత్తు : రూ.66,40,000/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/-

ఇ-వేలం తేది : 12.10.2022 సమయం : మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

లాట్ నెం.2 : (లాట్ 2 యొక్క అమ్మకపు ధృవీకరణ లాట్ 1 యొక్క అమ్మకపు నిర్ధారణకు లోబడి ఉంటుంది). విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్, గంట్యాడ మండలం, సిరిపురం గ్రామం, సర్వే నెం.1/2, 1/3, 1/7, 1/8, 6/8 & 6/3లోని ఎ.3.491/3 సెంట్ల భూమి అందు గల మెస్సర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి భవనం మరియు ఇతర స్థిరాస్తులు మెస్సర్స్ శ్రీనివాస బంగారమ్మ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున కలవు. దస్తావేజు నెం.1364/2009, తేది.02.06.2009 ప్రకారం హద్దులు : ఉత్తరం : శ్రీ సి.హెచ్. శ్రీరామ మూర్తి & శ్రీ అవతారం యొక్క భూమి, దక్షిణం : రోడ్డు, తూర్పు : శ్రీ ఎస్.బంగారయ్య మరియు శ్రీ యు. అప్పల స్వామి యొక్క భూమి, పడమర : రోడ్డు. దస్తావేజు నెం.1365/2009, తేది.15.06.2009 ప్రకారం హద్దులు : ఉత్తరం : శ్రీ వి.వి.సత్యనారాయణ యొక్క భూమి, దక్షిణం : గోర్జ, తూర్పు : శ్రీ వి.వి.సత్యనారాయణ యొక్క భూమి, పడమర : శ్రీ వి.వి.సత్యనారాయణ యొక్క భూమి.

రిజర్వు ధర : రూ.2,70,00,000/- ధరావత్తు : రూ.27,00,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం తేది : 12.10.2022 సమయం : మ॥ 12.15 ని॥ల నుండి మ॥ 1.15 ని॥ల వరకు

లాట్ నెం.3 : విశాఖపట్నం జిల్లా, ఆనందపురం సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయము, భీమునిపట్నం మండలం నందు తాళ్ళవలస గ్రామము యొక్క సర్వే నెం.65 మరియు 65/సి ప్రకారం, పట్టా నెం.395, మొత్తము ఎ. 1.03 సెంట్ల భూమి నందు ఉన్న ఎ. 0.83 సెంట్లు భూమి విస్తీర్ణం గల ఒక కోల్డ్ స్టోరేజి యూనిట్ మరియు ఎ. 0.20 సెంట్ల విస్తీర్ణం గల ఆర్.సి.సి. క్రింది మరియు మూడు అంతస్తులతో ఉన్న భవనము మెస్సర్స్ వి వి కోల్డ్ స్టోరేజ్ ప్రై॥, వారికి చెందిన ఆస్తి. (డాక్యుమెంట్ నెంబ.441/2009, తేది.25.03.2009 మరియు 602/1998, తేది.30.03.1998 ప్రకారం) హద్దులు : ఉత్తరం : ఉమ్మడి దారి, దక్షిణం : కె. అప్పల స్వామి & ఇతరులకు చెందిన ఆస్తి, తూర్పు : హక్కుదారునికి చెందిన భూమి, పడమర : గెడ్డ.

రిజర్వు ధర : రూ.4,49,00,000/- ధరావత్తు : రూ.44,90,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం తేది : 12.10.2022 సమయం : మ॥ 12.30 ని॥ల నుండి మ॥ 1.30 ని॥ల వరకు

లాట్ నెం.4 : విజయనగరం టౌన్, పాకి వీధి, టౌన్ సర్వే నెం.41/ఎ భాగం, 41/ఇ, 41/ఎఫ్ భాగంలోని ఎ.0.45 సెంట్లు లేదా 2178 చ॥గ॥ల స్థలం శ్రీ వి.వి.కామేశ్వర రావు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెంబ.3512/1984, తేది.17.09.1984 ప్రకారం) హద్దులు : ఉత్తరం : గోడౌన్‌కు అనుకొని ఉన్న గోడ, దక్షిణం : అమ్మకందారునికి చెందిన భూమి, తూర్పు : రోడ్డు, పడమర : అమ్మకందారునికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.1,18,00,000/- ధరావత్తు : రూ.11,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేది : 12.10.2022 సమయం : మ॥ 12.45 ని॥ల నుండి మ॥ 1.45 ని॥ల వరకు

లాట్ నెం.5 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్, మచిలీపట్నం, మాచవరం, ఈడేపల్లి, ఆర్.యస్.నెం.359లోని డోర్ నెం.15/155-7తో గల 3233 చ॥గ॥ల ఖాళీ నివాస భూమి శ్రీ జల్లు కళ్యాణ్ రామ్ గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.3382/2014, తేది.25.06.2014 ప్రకారం) హద్దులు : ఉత్తరం : ఐటమ్ నెం.4, దక్షిణం : ఆర్.యస్.నెం.359లోని స్థలం, తూర్పు : ఐటమ్ నెం.1& 2, పడమర : 40 అ॥ల మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.3,66,00,000/- ధరావత్తు : రూ.36,60,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం తేది : 12.10.2022 సమయం : మ॥ 1.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

ధరావత్తు చెల్లింపు : ఆస్తికి గల బిడ్డర్లు మా పోర్టల్, INDIAN BANKS AUCTION PROPERTIES INFORMATION (IBAPI) (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) పోర్టల్ నందు ఇ-వేలం విధానము నందు పాల్గొనుటకు తమంతట తామే నమోదు చేసికొనవలెను. పోర్టల్ నందు వేలం తేదీ కన్నా తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తామే నమోదు చేసికొనవలెను. ఎందుకనగా ఈ పోర్టల్ నందు మీ నమోదు కొరకు మూడు (3) పని దినములు అవసరమగును మరియు మీ నమోదు కూడా సులభముగా పూర్తగును. కాగోరు ఆసక్తి గల బిడ్డర్లు తమ ఇ.ఎమ్.డి వారి యొక్క బ్యాంక్ ఖాతా నుండి ibapi పోర్టల్‌తో గల (IBAPI) వాలెట్ నందు జమ చేయవలసినదిగా కోరడమైనది.

ఆస్తులు తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏదేని సందేహముల కొరకు ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ : 8008222340 లేదా బ్యాంక్ యొక్క ఆమోదిత రిజల్యూషన్ ఏజెంటు శ్రీ జి. నాగేశ్వర రావు, మెస్సర్స్ శ్రద్ధ సొల్యూషన్స్, విశాఖపట్నం, ఫోన్ : 0891-2799925, సెల్ : 9849636969 / 8790911184 నందు కూడా సంప్రదించవచ్చును.

గమనిక : ఇ-వేలం తేది ముందుగా ఈ పై బకాయిలు పూర్తిగా చెల్లించబడని ఎడల పైన చెప్పబడిన ఆస్తులు ఇ-వేలం అమ్మకం జరుపబడునని తెలియచేయు నోటీసుగా కూడా ఋణగ్రహీత/హామీదారులు ఈ నోటీసు ద్వారా గమనించవలెను.

అమ్మకం యొక్క పూర్తి వివరములు మరియు నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి (ఎ) https://www.sbi.co.in (బి) https://ibapi.in నందు ఇవ్వబడిన లింక్ దయచేసి చూడండి.

తేది : 21.09.2022, ప్రదేశం : హైదరాబాద్ సం/- శ్రీ సి. రవి శంకర్, అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

పరిశుభ్రతకు సహకరించాలి



చెత్తను తరలిస్తున్న కార్పొరేటర్ రాజేష్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): నగర పరిశుభ్రతకు అందరూ సహకరించాలని 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ అన్నారు. అమృత్‌మహోత్సవంలో భాగంగా ఇండియా రోడ్ గర్బాజ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డివిజన్‌లోని పిచ్చి మొక్కలు తొలగింపు, చెత్తను తరలించి మొక్కల నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రజలందరూ అవగాహనతో ముందుకు సాగితే పారిశుధ్య సమస్య లేకుండా ఉంటుందన్నారు. సచివాలయం సిబ్బంది, పారిశుధ్య విభాగ అధికారులు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు హిందీ తోడ్పాటు



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న హెచ్‌ఎం కోటయ్య, హిందీ ఉపాధ్యాయినులు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): దేశ సమైక్యతకు హిందీ భాష తోడ్పడుతుందని డీఎస్ఎమ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాతంగి కోటయ్య అన్నారు. ఈ నెల 14 నుంచి 21 వరకు పాఠశాలలో హిందీ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతి ప్రదానోత్సవం చేశారు. కోటయ్య మాట్లాడుతూ హిందీ వచ్చినట్లయితే దేశ వ్యాప్తంగా విద్య, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో హిందీ కీలకమైన పాత్ర వహించిందన్నారు. రోజుకు ఒక హిందీ పదాన్ని నేర్చుకోవడం ద్వారా హిందీ భాషపై పట్టు సాధించవచ్చన్నారు. హిందీ పండితులు డి.కిరణ్ కుమారి, పి.వాణి నిర్వహించారు.

టీడీపీ నేతల అరెస్ట్

గుణదల (విజయవాడ తూర్పు): విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు వ్యవహారంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడిన టీడీపీ నాయకులను ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మాచవరం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. సీఐ ఎం.ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు కోసం సవరణ బిల్లును ప్రవేశపెట్టగా దీనిని నిరసిస్తూ టీడీపీ నాయకులు బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో హెల్త్ యూనివర్శిటీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు ఉపక్రమించిన కారణంగా సంబంధిత ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో 27 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

హెల్త్ యూనివర్శిటీకి వైఎస్సార్ పేరు హర్షణీయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడలోని హెల్త్ యూనివర్శిటీకి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్ షేక్ తెలిపారు. ఆయన బుధవారం సాక్షితో మాట్లాడుతూ పేదల నాడి తెలిసిన వైద్యుడు డాక్టర్ వైఎస్సార్ పేరును హెల్త్ యూనివర్శిటీకి పెట్టడం సముచితంగా భావిస్తున్నామన్నారు. స్వయంగా వైద్యులు అయిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్య పథకాన్ని ప్రారంభించి కోట్లాది మంది నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రిల్లో ఉచితంగా వైద్యసేవలు అందించారన్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు ప్రభుత్వ వైద్య కళాశాలలు వైఎస్సార్ హయాంలో ఏర్పాటు చేయగా, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏకంగా 16 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఒక్క ప్రభుత్వ వైద్య కళాశాల కూడా ఏర్పాటు చేయలేని టీడీపీకి ఈ విషయంలో మాట్లాడే అర్హత లేదన్నారు.

రైల్వే సిబ్బందిని అడ్డుకున్న రైతులు

మైలవరం: స్థానికంగా రైల్వేలైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు మరోసారి రైల్వే సిబ్బందిని బుధవారం అడ్డుకున్నారు. రెండు పంటలు పండే పంట పొలాలు జీవనాధారమైన పశు సంపదకు ఆటంకం కలిగించే విధంగా కొత్త రైల్వే లైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని రైతులు కొన్ని రోజులుగా కోరుతున్నారు. ఇటీవల రైల్వే లైన్ ఏర్పాటుకు మట్టి పరీక్షలు నిర్వహించే ఎందుకు యంత్రాలతో వచ్చిన సిబ్బందిని అడ్డుకున్నారు. మళ్లీ రైల్వే సిబ్బంది యంత్రాలతో రావడంతో రైతులు అడ్డుకుని వెనక్కి తిప్పి పంపించేశారు. కార్యక్రమంలో కోటా వేణుగోపాలరెడ్డి, జమలయ్య, ఏ. రాంబాబురెడ్డి, చిన్ని నాగేశ్వరరావు, కోట భాస్కరరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

• ప్రారంభానికి సిద్ధంగా రైతుబజార్లు

విజయవాడలోని పలు ప్రాంతాల్లో అధునాతన సదుపాయాలతో నిర్మించిన రైతుబజార్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. సాంబమూర్తి రోడ్డు, ఏలూరు లాకులు హనుమంతరాయ గ్రంథాలయం వద్ద నూతన రైతుబజార్లు నెలకొల్పారు. వాటిలో అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. స్టోరేజీ దుకాణాలు సైతం అందుబాటులోకి తెచ్చారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ









నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ తరగతులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) జిల్లా అధికారి పి.నరేష్ ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో తరగతులు జరుగుతాయని తెలియజేశారు. ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగి యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన వారికి జిల్లాలో స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హతలు ఉన్న వారు ఈ నెల 25 తేదిలోగా 93477 79032, 79819 27092 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అక్టోబర్ 10 తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెలంపల్లి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

పూర్ణనందంపేట(విజయవాడ పశ్చిమ): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం 34వ డివిజన్ 219 వ సచివాలయం పరిధిలోని ఖుద్దుస్‌నగర్‌లో నిర్వహించారు. డివిజన్‌లోని రైల్వే లోకోషెడ్డు వీధి, నక్షత్రం బిల్డింగ్‌రోడ్డు, ఆరు పంపుల బావి వీధుల్లో పర్యటించి స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎటువంటి పథకాలైనా కేవలం టీడీపీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చేవారన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎటువంటి పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. టీడీపీ నేతలకూ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి గడపలో ప్రజలు జగనన్న పథకాలను మెచ్చుకుంటున్నారని చెప్పారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు చేతిలో కీలు బొమ్మన్నారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనాన్ని చేయడాన్ని ఎందుకు వ్యతిరేకించ లేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ 175 సీట్లలో ఘన విజయం సాధిస్తుందన్నారు. 34వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ప్రజలు సూచించిన సమస్యలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పథకాలు అందని అర్హులైన వారు ఎవరైనా ఉంటే సచివాలయంలో వలంటీర్లను సంప్రదించాలని సూచించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ బండి నాగేంద్ర పుణ్యశీల, 56వ డివిజన్ కార్పొరేటర్ ఎలకల చలపతిరావు, పార్టీ నాయకులు మాబు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో చైతన్యం



చిత్రకళా ప్రదర్శనను తిలకిస్తున్న నాస్తిక కేంద్రం బాధ్యులు రష్మి తదితరులు

కృష్ణలంక(విజయవాడ తూర్పు): సాంస్కృతిక ప్రదర్శనలతో యువతలో చైతన్యం కలిగించవచ్చని నాస్తిక కేంద్రం బాధ్యులు జి.రష్మి అన్నారు. జాషువా 127 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో బుధవారం గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో వేమన పద్యాల చిత్రకళా ప్రదర్శన, ప్రారంభ సభ నిర్వహించారు. చిత్రకళా ప్రదర్శనను రష్మీ ప్రారంభించి మాట్లాడారు. ఒక్క జాషువా జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని గురజాడ జయంతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం ఒక విశాల దృక్పథాన్ని తెలియజేస్తుందన్నారు. అన్ని సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అందరినీ కలుపుకుపోయే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జాషువా సాంస్కృతిక వేదికను అభినందించారు. వేమన పద్యాలను చిన్నప్పటి నుంచి చదువుకుంటున్నా వాటితో బొమ్మలు గీయటం చూస్తే వాళ్లలో ఉన్న సృజనాత్మకత అర్థం అవుతుందన్నారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతకు ఒక వేదికను ఇలాంటి సాంస్కృతిక కేంద్రాలు ఇవ్వటం చాలా సంతోషదాయకమన్నారు. ఎంబీవీకే బాధ్యుడు యువి రామరాజు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజు గురజాడ జయంతి రోజున చిత్రాలకు పిలుపునిస్తే 180 చిత్రాలు, మహిళా సమస్యలపై 500 చిత్రాలు, వేమన పద్యాలపై 100 చిత్రాలు వచ్చాయన్నారు. కులం, మతంకు వ్యతిరేకంగా, మూఢ నమ్మకాలపై పద్యాలను రాయడం ద్వారా వేమన ప్రజల మన్నలను పొందారన్నారు. అటువంటి పద్యాలను చిత్రాలరూపంలో ముందుకు తెచ్చి బొమ్మలు గీసిన వారందరికీ అభినందనలు తెలిపారు. జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు మాట్లాడుతూ జాషువా ఉత్సవాలు 28 వరకు జరుగుతాయన్నారు. అనంతరం వేమన పద్యాలపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జాషువా సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు ఎ.సునీల్‌కుమార్, అరసం నాయకులు కృష్ణ , కళాసాగర్ ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలించి సూచనలు ఇస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లలో నాణ్యత ఉండాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆలయ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి ఉత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భవానీఘాట్, పున్నమి ఘాట్, సీతమ్మ వారి పాదాలు, కేశకండన శాలల వద్ద పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్సవాలకు మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉండటంతో వేగంగా పనులను పూర్తి చేయడంతో పాటు నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా చూడాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉండేలా పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పశ్చిమ తహసీల్దార్ మాధురి, దుర్గగుడి ఈఈ రమాలతో పాటు పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

28న సీజ్ చేసిన వాహనాలకు వేలం

పాయకాపురం(విజయవాడరూరల్): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు 28న వేలం వేస్తామని సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. నున్న, అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో మొత్తం 26 వాహనాలకు వేలం వేస్తామని పేర్కొన్నారు. ద్విచక్రవాహనాలు-20, ఆటోలు-2, నాలుగుచక్రాల వాహనాలు-4 ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనవచ్చన్నారు. నగదుకు అదనంగా 18 శాతం జీఎస్టీ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలకు రూ.5 వేలు, మూడు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.10 వేలు చొప్పున చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొనేందుకు ఫోన్ నంబర్లు 99897 86100(నున్న), 8074434810 (ఏఎస్‌నగర్) రైటర్లు, ఎస్‌హెచ్‌ఓలు 9440627037 (ఏఎస్‌నగర్), 9490619463 (నున్న)లో సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): భవానీపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ హౌసింగ్‌బోర్డ్‌కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టీవీ సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఎమ్ఐజీ-2 బ్లాక్‌లు, పోలీస్ స్టేషన్ రోడ్, వీఎమ్‌సీ కల్యాణమండపం ఏరియా, హెచ్ఐజీ బ్లాకులు, రిలయన్స్ ఫ్రెష్ ఏరియా, హెచ్ఆర్‌టీ సాయి నిర్మాణ్ పరిసర ప్రాంతాలు, కోళ్ల ఫారం రోడ్, మానవమందిరం రోడ్, అమృత అపార్ట్‌మెంట్ రోడ్ ప్రాంతాల్లో కరెంటు ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

109 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): రైస్ మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసిన ఘటనపై కొత్తపేట పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. కొత్తూరు తాడేపల్లి గ్రామ శివారులోని రాఘవేంద్ర రైస్ మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు సమాచారం అందింది. దీంతో సర్కిల్-1 ఎఎస్‌ఓ శ్రీలక్ష్మీ, ఇతర పౌర సరఫరాల శాఖ అధికారులు మిల్లుపై దాడి చేశారు. రవాణాకు సిద్ధంగా ఉన్న 109.85 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించారు. నిందితుడు తమ్మిశెట్టి శ్రీనివాసరావుపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఆహ్వానం

మధురానగర్(విజయవాడ సెంట్రల్): అక్టోబర్ 5వ తేదీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేయనున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఇ ఎస్ఎస్ఇ నారాయణ మాస్టారు బుధవారం ఒక ప్రకటనో తెలిపారు. సాహిత్యం, సాంస్కృతిక, క్రీడలు, సామాజిక సేవ తదితర రంగాల్లోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు వచ్చేనెల 14వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖుల చేతులమీదుగా పురస్కారం అందజేస్తామన్నారు. మరింత సమాచారం కోసం 9652347207 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన



మాట్లాడుతున్న అశ్విని

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య ఆరోగ్య భద్రతకు సంబంధించిన పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఏపీ ఆరోగ్యశ్రీ జిల్లా టీమ్ లీడర్ ఐ అశ్విని అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఏపీ ఆరోగ్యశ్రీ విభాగం సౌజన్యంతో ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ తదితర పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్‌భారత్ కార్యక్రమాన్ని అందిస్తుందన్నారు. దీనికి సంబంధించిన వెబ్‌సైట్‌పై అవగాహన పెంచుకొని నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకాలకు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు, వైద్య సేవలు అవసరమైనప్పుడు ఆయా పథకాల్లో ఉన్న కార్డుల ఆధారంగా ఉచితంగా చికిత్స అందిస్తారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది జగత్, శివరామప్రసాద్, శ్యామ్ బాబు, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్‌లో పూడిక తొలగింపు



డ్రెయిన్‌లో పూడికలు తీస్తున్న కార్పొరేటర్లు బుల్లా విజయ్‌కుమార్, అత్తులూరి ఆదిలక్ష్మి

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): పరిశుభ్రమైన విజయవాడే లక్ష్యంగా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని 48, 49వ డివిజన్ కార్పొరేటర్లు అత్తులూరి ఆదిలక్ష్మీ, బుల్లా విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చిట్టినగర్ సెంటర్ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత స్కూల్ విద్యార్థులతో కలిసి రోడ్లను శుభ్రం చేయడంతో పాటు సైడ్ డ్రెయిన్‌లోని పూడిక తొలగించారు. అంతకు ముందే తొలగించిన పూడిక మట్టిని వాహనంలోకి తరలించారు. అనంతరం అత్తులూరి ఆదిలక్ష్మీ చిట్టినగర్ మోతీ మసీదు ఈద్గా గ్రౌండ్‌ను శుభ్రం చేశారు. ఖాళీ స్థలంలో పేరుకుపోయిన మొక్కలను విద్యార్థులతో కలిసి తొలగించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ నాయకులు అత్తులూరి పెదబాబు, లక్ష్మీ, వరలక్ష్మీ, అమరనాథ్, హరిలతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, గుర్రం నరసింహారావు, షేక్ ఆయూబ్, రామ్మోహనరావు, మీసాల రవిశంకర్‌లతో పాటు శానిటరీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రజకులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని రజకులకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి దోభీ ఘాట్ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెన్నూరి చెన్నయ్య కోరారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల్లో రజక సామాజికి వర్గానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాలు కేటాయించాలన్నారు.

బయో ఇన్ఫర్మేటిక్స్ శిక్షణతో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న రామకృష్ణ మేడూరి

లబ్బీపేట(విజయవాడతూర్పు): జీవశాస్త్రంలో డిగ్రీ చదివే విద్యార్థులు బయో ఇన్ఫర్మేటిక్స్‌లో శిక్షణ పొందితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అమెరికాలోని కాన్సెనొ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ న్యూరోసైన్సెస్‌లో పరిశోధకులుగా ఉన్న మేడూరి రామకృష్ణ అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాల జీవశాస్త్ర, కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం బయోఇన్ఫర్మేటిక్స్ అంశంపై సదస్సు నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ అమెరికాలోని నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజికల్ ఇన్ఫర్మేషన్‌లో బయోమెడికల్, జీనోమిక్ ఇన్ఫర్మేషన్‌ను అందించే టూల్స్ బ్లాస్ట్, ఫాస్ట, కోబాల్ట్‌ను ఉపయోగించి డీఎన్ఏ, ప్రోటీన్‌ల మల్టీపుల్ ఎలైన్‌మెంట్ సీక్వెన్సింగ్ తెలుసుకునే విధానంపై 150 మంది విద్యార్థులు శిక్షణ పొందినట్లు తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో బయోఇన్ఫర్మేటిక్స్ విద్య ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కల్పన, అధ్యాపకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన పారిశుద్ధ్యం



38వ డివిజన్‌లో చెత్తను తొలగిస్తున్న కార్పొరేటర్ రెహమతున్నీసా, పక్కన ఏసీజీ శ్యామల

భవానీపురం(విజయవాడ పశ్చిమ): పరిసరాల శుభ్రత, మెరుగైన పారిశుధ్యం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా అన్నారు. స్వచ్ఛ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆమె డివిజన్ పరిధిలోని పలు వీధులను ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలలో స్థానికులతో కలిసి చెత్తను తొలగించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) ఎం.శ్యామల, శానిటరీ సూపర్‌వైజర్ శివరాం ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, సచివాలయ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. విద్యాధరపురం 45వ డివిజన్ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ అమృత్ మహోత్సవ్ కార్యక్రమం జరిగింది. కబేళా రోడ్‌లో పలు వీధులను ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే ఖాళీ స్థలాల్లోని పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. పార్టీ నాయకులు ముత్తా వాసు, ముత్యాల రాంబాబు, బోర మల్లేశ్వరరెడ్డి,యు వెంకట్రావు, కిరణ్, నాగు, శానిటరీ సూపర్‌వైజర్ శివరాం ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ ఉషారాణి, మేస్త్రి కొండా రామిరెడ్డి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

ఇబ్రహీంపట్నం: ప్రసవ వేదనతో బాధపడుతున్న గర్భిణి 108 వాహనంలో మంగళవారం రాత్రి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఒడిశాకు చెందిన మాధురి దొనబండలో క్వారీ కార్మికురాలు. నిండు గర్భిణిగా ఉన్న ఎం.మాధురికి పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. జి.కొండూరుకు చెందిన వాహనం అక్కడకు చేరుకుని మాధురిని వైద్యశాలకు తరలిస్తున్నప్పుడు మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. ఈఎంటీ పి.అశోక్, పైలెట్ శ్రీనివాసరావు బంధువుల సాయంతో ప్రసవం చేశారు. కాన్పులో పండంటి ఆడబిడ్డ జన్మించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ అశోక్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

సత్తా చాటిన ఎస్‌టీవీఆర్ విద్యార్థి

మధురానగర్:దుర్గాపురం ఎస్‌టీవీఆర్ నగర పాలక సంస్థ పాఠశాల విద్యార్థి టెంటు దిలీప్ ఉమ్మడి కృష్ణా జిల్లా జూనియర్స్ అండర్ 19 ఇయర్స్ షూటింగ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగే రాష్ట్ర షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు దిలీప్ వెళ్లనున్నాడు. హెచ్‌ఎం ఎం.సూర్యప్రభ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జె.వెంకట్రావు దిలీప్‌ను అభినందించారు. మరింత మెరుగైన ప్రదర్శన చేసి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ వెస్ట్ : 90102 10386

Office mail : sakshiads@gmail.com





డేటా చౌర్యంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు

- సభాసంఘం నివేదికపై స్పీకర్ తమ్మినేని రూలింగ్

సాక్షి, అమరావతి: గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని అక్రమంగా బయటి సంస్థలకు తరలించారని డేటా చౌర్యం కేసులో పోలీసులు లేదా అధీకృత సంస్థ ద్వారా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం రూలింగ్ ఇచ్చారు. టీడీపీ పాలనలో 2016–19 మధ్య కాలంలో ప్రజలకు చెందిన కీలక సమాచారం చౌర్యానికి గురైనట్లు శాసనసభ ఉప సంఘం మంగళవారం సభకు నివేదికను సమర్పించింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

మీడియా పాయింట్

వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో ఆదుకున్నారు

- మంత్రి విడదల రజిని

సాక్షి, అమరావతి: ఒకప్పుడు వైద్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి. అలాంటి పేదలను వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో ఆదుకున్నారు. రూపాయి డాక్టర్‌గా అనేక మందికి వైద్య సేవలందించారు. వైద్య రంగం అభివృద్ధికి పరితపించిన వైఎస్సార్ గురించి భావితరాలకు తెలియాలనే యూనివర్సిటీకి ఆయన పేరు పెడుతున్నాం. ఎన్టీఆర్ పేరెత్తే నైతిక అర్హత టీడీపీకి లేదు. ఒకవేళ టీడీపీ వాళ్లు రాజీనామా చేస్తే అది వారి వ్యక్తిగతం. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నారు.

లోకేశ్‌ను ప్రజలు నమ్మరు

- మంత్రి జోగి రమేష్



లోకేశ్, ఇంకోకాయన కలిసి పాదయాత్ర చేద్దామనుకున్నారట, పాదయాత్ర కాదు కదా పొర్లు దండాలు పెట్టినా వారిని ప్రజలు నమ్మరు. కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెడతామని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. నిలబెట్టుకున్నారు. పేదలకు సేవ చేశారు కాబట్టే హెల్త్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెడుతున్నాం.

కుప్పం ప్రజల జీవన విధానంలో మార్పు

- ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాస్



ఎన్నడూ కనీవినీ ఎరుగనంతగా సంక్షేమం అందడంతో కుప్పం ప్రజలు మాకు అండగా నిలిచారు. వారి జీవన ప్రమాణాల్లో మార్పులొచ్చాయి. 14 ఏళ్ల సీఎంగా చేసిన చంద్రబాబు ఓ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టాలన్న ఆలోచన చేయలేదు.

ఎన్టీఆర్ పేరుతో టీడీపీ రాజకీయ వ్యభిచారం

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



ఎన్టీఆర్ పై అపారమైన ప్రేమ ఉన్నట్లు టీడీపీ నేతలు నటిస్తున్నారు. ఎన్టీఆర్ పేరు చెప్పి రాజకీయ వ్యభిచారం చేయాలని చూస్తున్నారు. ఎన్టీఆర్ పట్ల అంత ప్రేమ ఉంటే పథకాలకు ఎందుకు ఆయన పేరు పెట్టలేదు?

స్పీకర్‌కు టీడీపీ క్షమాపణ చెప్పాలి

- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



స్పీకర్ పట్ల టీడీపీ నేతలు అమర్యాదగా ప్రవర్తించారు. స్పీకర్‌కు టీడీపీ నేతలంతా క్షమాపణ చెప్పాలి. హెల్త్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెడుతుంటే టీడీపీ భయపడుతోంది. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ నుంచి ఎన్టీఆర్ పేరు తీసేస్తానని చెప్పింది చంద్రబాబు కాదా? ఇప్పుడెందుకు ఉలిక్కి పడుతున్నారు?

అనేక అంశాలపై చర్చించాం

- ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు



అసెంబ్లీలో అనేక అంశాలపై చర్చించాం. కానీ టీడీపీ సభ్యులు ప్రతి రోజూ సభకు ఆటంకం కలిగించారు. కావాలనే సస్పెండ్ చేయించుకుని బయటకు పోయారు. 26 గంటలు, 50 ప్రశ్నలు, 6 షార్ట్ ప్రశ్నలు, 21 బిల్లులే ప్రభుత్వ సంస్కరణలకు నిదర్శనం.

ప్రతిపక్షం చేతులెత్తేసింది

- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



ప్రజల పక్షాన మాట్లాడటం చేతగాక ప్రతిపక్షం చేతులెత్తేసింది. బలహీన వర్గాలకు చెందిన స్పీకర్‌పై కాగితాలు చించి వేశారు. మార్షల్స్‌పై దాడి చేశారు. సంయమనం పాటించిన మార్షల్స్‌ను అభినందిస్తున్నాం.

నారా టీడీపీ అని పెట్టుకోండి

- ఎమ్మెల్యే సుధాకర్‌బాబు



లోకేశ్... నీది కాని పార్టీని నందమూరి కుటుంబానికి అప్పగించి మాట్లాడాలి. అంత పౌరుషం ఉంటే నారా తెలుగుదేశం పార్టీ అని పెట్టి ఒక ఎమ్మెల్యే సీటు గెలువు. ఎన్టీఆర్ చనిపోయే ముందు అన్నం పెట్టిందెవరు? వైస్రాయ్ హోటల్‌లో చెప్పులు వేయించిందెవరు? చెప్పండి.

ఎన్టీఆర్ ను కించపరిచే ఉద్దేశం లేదు

- ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్



వైఎస్సార్ పేరు పెట్టాలనే అనుకున్నాం గానీ ఎన్టీఆర్‌ను కించపరిచే ఉద్దేశం ఏమాత్రం లేదు. వైద్య రంగంలో వైఎస్ చేసిన సేవలకు గుర్తింపుగానే వర్సిటీకి ఆయన పేరు పెట్టాం. బాబు పెట్టిన మానసిక క్షోభ వల్లే ఎన్టీఆర్ చనిపోయారు.

టీడీపీకి వినే ఓపిక లేదు

- ఎమ్మెల్యే కిలారు రోశయ్య



రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలన గురించి వినే ఓపిక టీడీపీకి లేదు. ప్రజలను నిరంతరం మోసం చేయడమే చంద్రబాబు నైజం. అసెంబ్లీ స్పీకర్ పై కాగితాలు వేసి, దూషించిన వారిపై చర్యలు తప్పవు.

హెల్త్ వర్సిటీ పేరు మార్చడంలో అర్థం లేదు

పవన్‌కళ్యాణ్

సాక్షి, అమరావతి/న్యూఢిల్లీ : హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంలో అర్థం లేదని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేరు మార్పు చేయడం ద్వారా ఏమి సాధించాలనుకుంటున్నారు.. అనే విషయంపై పాలకులు సహేతుకమైన వివరణ ఇవ్వాలన్నారు.

బీజేపీ వ్యతిరేకం : సోము వీర్రాజు

హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం అంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మంటకలపడమేనని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి : ఎంపీ సీఎం రమేష్

హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ కోరారు. ఆయన బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఖండించారు.

వైఎస్సార్ గొప్పతనం

భావితరాలకూ తెలియాలి

- హెల్త్ యూనివర్సిటీకి మహానేత పేరు పెట్టడం ప్రశంసనీయం
- రాష్ట్రానికి అప్పట్లో 3 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైఎస్సార్‌దే
- సీఎం జగన్ ఏకంగా మరో 17 మెడికల్ కాలేజీలు తెస్తున్నారు
- అసెంబ్లీలో హెల్త్ యూనివర్సిటీపై చర్చలో మంత్రి విడదల రజిని



సాక్షి, అమరావతి: హెల్త్ యూనివర్సిటీకి డాక్టర్ వైఎస్సార్ పేరు పెట్టడం సముచితం, ప్రశంసనీయం, ఆహ్వానించాల్సిన విషయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చేందుకు సంబంధించిన బిల్లును మంగళవారం ఆమె అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్సార్ విజయాలు, ఆయన అందించిన సేవలు, ఆయన చూపిన దాతృత్వం, మంచితనం, గొప్పదనం భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే హెల్త్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని స్పష్టం చేశారు. 'వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొచ్చి అనేక మంది ప్రాణాలు కాపాడారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించారు. మరీ ముఖ్యంగా రాష్ట్రానికి మూడు మెడికల్ కాలేజీలు తెచ్చారు. ఈ నేపథ్యంలో హెల్త్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడంలో తప్పేంటి? ఎన్టీఆర్‌ను వాడు, వీడు అని సంబోధించిన వ్యక్తి చంద్రబాబు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ ఫొటో, పేరు కనిపించకూడదని మాట్లాడతారు. ఎన్టీఆర్ గురించి చంద్రబాబు మాట్లాడిన మాటలు ఇప్పటికీ ఈ రాష్ట్ర ప్రజలు, తెలుగువారు ఎవరూ మర్చిపోలేదు. (2019 ఎన్నికల ముందు మాట్లాడిన వీడియోను అసెంబ్లీలో ప్రదర్శించారు) చంద్రబాబు, రాధాకృష్ణ మనసులో ఎంత దుర్మార్గమైన ఆలోచనలు ఉన్నాయో ఈ వీడియో చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఆ మాటలు చంద్రబాబువి కాదా? 'ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీయే ఉందా ఇంకా.. అని రాధాకృష్ణ అడిగితే, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పేరు మారుస్తాం.. అది ఎప్పుడో మరిచిపోయారు.. వాడిది అయిపోయింది.. వాడిది అప్పుడు' అని ఎన్టీఆర్ గురించి చంద్రబాబు మాట్లాడారు. వీ డోంట్ నీడ్ ఎన్టీఆర్ అని అప్పట్లో చంద్రబాబు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. గతంలో ప్రచురితమైన పత్రికల్లో ఇది కనిపిస్తుంది. ఇదీ చంద్రబాబుకు ఎన్టీఆర్ మీదున్న గౌరవం. (ఆ క్లిప్పింగ్స్ ప్రదర్శించారు) సీఎం వైఎస్ జగన్‌కు ఎన్టీఆర్ మీద అపార గౌరవం ఉంది కాబట్టే ఒక జిల్లాకు ఎన్టీఆర్ జిల్లా అని పేరు పెట్టారు' అని చెప్పారు.

ప్రజలతో విడదీయలేని బంధం

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అంటేనే తెలుగు ప్రజలకు విడదీయలేని ఒక బంధం.. ఒక భావోద్వేగం అని మంత్రి రజిని చెప్పారు. 'వైఎస్సార్ మరణవార్త విని తట్టుకోలేక గుండె పగిలి చనిపోయిన 800 మంది అందుకు సాక్ష్యం. ఒక మనిషి శాసిస్తే.. గాడి తప్పిన ఒక రాష్ట్రం పట్టాలెక్కుతుందంటే ఆ వ్యక్తి డాక్టర్ వైఎస్సార్. వైఎస్సార్ గొప్ప మానవతావాది. పరిపాలన దక్షుడు. ప్రజల కోసమే బతికాడు. ప్రజల కోసం వెళ్తూనే మరణించాడు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 8 మెడికల్ కాలేజీలు ఉంటే.. వైఎస్సార్ 3 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. ఇప్పుడు ఆయన తనయుడుగా సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో మరో 17 మెడికల్ కాలేజీలను తీసుకురాబోతున్నారు. మొత్తం మన రాష్ట్రంలో 28 మెడికల్ కాలేజీలు ఉండబోతున్నాయి. వైఎస్సార్ ఎన్నో గొప్ప పనులు చేసినందున మనం క్రెడిట్ తీసుకోవడంలో తప్పు లేదు' అని చెప్పారు.

ఔరంగజేబుకు, చంద్రబాబుకు తేడా లేదు

- నారాయణ స్వామి, డిప్యూటీ సీఎం



చంద్రబాబు, ఔరంగజేబు ఒక్కటే. మామను వెన్ను పోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు. తమ్ముడిని కూడా మానసిక సంక్షోభంతో ఇంటికే పరిమితం చేశాడు. చంద్రబాబు పగ, ఈర్ష్య, ద్వేషంతో పుట్టాడు. ఎస్సీలకు ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబు. దమ్ముంటే పోలీసులు లేకుండా రావాలని సవాల్ విసరడం కాదు.. జడ్ కేటగిరీ భద్రత లేకుండా నువ్వు రావాలి. పేద వారిని దగ్గరకు తీసుకున్న చరిత్ర చంద్రబాబుకు ఉందా? సత్య హరిశ్చంద్రుడిని వైఎస్ జగన్ రూపంలో చూశాం. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు గెలిచేందుకు కుప్పం నాంది పలుకుతుంది.

ఎన్టీఆర్ అంటే మాకు గౌరవం

- గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో గౌరవం. వైద్యానికి సంబంధించి అనేక సంస్కరణలు తెచ్చిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిదే. అందుకే హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెడుతున్నాం. రాజకీయంగా ఏమీ లేక, టీడీపీ సభ్యులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేస్తున్నారు.

బాబు హయాంలో ఎన్టీఆర్ పేరుపై ఒక్క పథకం లేదు

- అబ్బయ్య చౌదరి, దెందులూరు ఎమ్మెల్యే



సభలో టీడీపీ సభ్యుల తీరు చాలా బాధాకరం. స్పీకర్ వద్దకు వచ్చి అసభ్యంగా ప్రవర్తించారు. అధికారం కోల్పోతేనే టీడీపీకి ఎన్టీఆర్ గుర్తుకు వస్తారు. అధికారంలో లేనప్పుడే ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. 'ఎన్టీఆర్ పేరును ఆరోగ్యశ్రీ పథకంలో తీసేస్తా, వాడి పేరు కనబడకుండా చేస్తా, ఇక ఏ పథకానికి వాడి పేరు పెట్టను' అని చెప్పింది చంద్రబాబే. ప్రతి పథకానికి చంద్రన్న పేరు పెట్టుకున్న వీళ్ల ఎన్టీఆర్‌పై ప్రేమ ఉన్నట్లు నటించడం తగదు. బాబు హయాంలో ఎన్టీఆర్ పేరుపై ఒక్క పథకం లేదు. ఎన్టీఆర్‌ను మా పార్టీ గౌరవించింది. హెల్త్ వర్సిటీకి ఎందుకు వైఎస్సార్ పేరు పెట్టాలనుకున్నామో తెలుసుకోకుండా ఆందోళన చేయడం తగదు.

వైఎస్సార్ పేరు ఆమోదయోగ్యం

- మంత్రి, మేరుగు నాగార్జున



దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి భారతదేశంలోనే మంచి ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో ఆరోగ్యశ్రీ పేదల ఆరోగ్యానికి అండగా నిలిచింది. పేద ప్రజల కోసం ఆలోచన చేసే రూపాయి డాక్టర్‌గా వైఎస్సార్‌కు పేరుంది. అలాంటి మహనీయుడి పేరు హెల్త్ యూనివర్సిటీకి పెడితే బాగుంటుందని భావించాం. సీఎం వైఎస్ జగన్ ఏ మండలానికి వెళ్లినా బ్రహ్మాండమైన ఆస్పత్రి, జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హెల్త్ యూనివర్సిటీకి రాజశేఖరరెడ్డి పేరు ఆమోదయోగ్యం అని భావిస్తున్నాం. ఇక టీడీపీ వాళ్ల బాగోతం గురించి ఎంత చెప్పినా తక్కువే. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పయ్యావుల కేశవ్, బాల వీరాంజనేయులు, రామానాయుడులు సెక్యూరిటీ ఇన్‌చార్జ్‌ను బహిరంగంగానే కొట్టారు. వీధి రౌడీగా ఉండి మర్డర్ కేసు వల్ల విజయవాడ నుంచి వెళ్లి విశాఖపట్నంలో స్థిరపడిన రామకృష్ణబాబు కూడా చేయి చేసుకున్నారు. పయ్యావుల కేశవ్ సభలో రౌడీలా ప్రవర్తించారు.

ఎన్టీఆర్ పట్ల బాబుకు గౌరవం లేదు

- మంత్రి, అంబటి రాంబాబు



తెలుగుదేశం సభ్యుల ప్రవర్తన చాలా దురదృష్టకరం. రెడ్ లైన్ దాటి, స్పీకర్ పోడియం వద్దకు వచ్చి, దౌర్జన్యం చేస్తూ, కాగితాలు చించి పైకి విసరడం ఏమిటి? ఎన్టీఆర్ బొమ్మతో ఉన్న పచ్చ కాగితాలు తెచ్చి చించి పడేయడం చూస్తే వారికి వాళ్ల నాయకుడి మీద ఉన్న గౌరవం ఏమిటో తెలుస్తోంది. ఎన్టీఆర్‌కు గౌరవం ఇవ్వకూడదని ఎప్పుడూ అనుకోలేదు. మా ప్రభుత్వం ఒక జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టింది. వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యులు, ఎన్నో సంస్కరణలు తెచ్చారు. ఆరోగ్యశ్రీని తెచ్చిన ఆ మహానుభావుడి పేరును హెల్త్ వర్సిటీకి పెట్టాలని భావిస్తున్నాం. ఎన్టీఆర్‌ను అవమానించింది చంద్రబాబే. ఎన్టీఆర్‌కు నమ్మక ద్రోహం చేసిన చంద్రబాబు నాయకత్వంలో ఉన్న టీడీపీకి ఎన్టీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

శాసన సభలో టీడీపీ ఎమ్మెల్యేల వీరంగం

సాక్షి, అమరావతి: శాసన సభ సమావేశాల్లో చివరిరోజైన బుధవారం టీడీపీ ఎమ్మెల్యేలు వీరంగం సృష్టించారు. చట్ట సభ ఖ్యాతిని దిగజార్చేలా వ్యవహరించారు. స్పీకర్ పట్ల అమర్యాదగా వ్యవహరించారు. మార్షల్స్‌పైనా దాడికి పాల్పడ్డారు. బుధవారం ఉదయం ప్రశ్నోత్తరాలతో సభ ప్రారంభమైంది. సభ ప్రారంభంలోనే ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం చట్ట సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోందని, దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఎమ్మెల్యేలు ఆందోళన చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. బిల్లు ఇంకా ప్రవేశపెట్టలేదని స్పీకర్ తమ్మినేని సీతారాం చెప్పారు. దానిని ప్రవేశపెట్టినప్పుడు అభిప్రాయాలు తెలిపి, చర్చించండని స్పీకర్ సూచించినా పట్టు వీడలేదు. ఓ వైపు సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇస్తుంటే.. టీడీపీ ఎమ్మెల్యేలు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరారు. పోడియం పైకి ఎక్కి స్పీకర్ చైర్‌ను ఆనుకుని నినాదాలు చేశారు. వారి స్థానాల్లోకి వెళ్లాలని స్పీకర్ సూచించినా పట్టించుకోలేదు.

తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన స్పీకర్

టీడీపీ ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, డోలా బాలవీరాంజనేయ స్వామి, అశోక్, ఇతరులు కాగితాలు చించి స్పీకర్ పైకి విసిరారు. అయినా స్పీకర్ సంయమనం పాటించారు. స్పీకర్‌పై కాగితాలు విసరడాన్ని తప్పుబడుతూ అధికారపక్ష సభ్యులు పోడియం వద్దకు వస్తుండగా స్పీకర్ రావద్దని సూచించారు. దీంతో వారు ఆగిపోయారు. టీడీపీ సభ్యుల తీరు శ్రుతి మించడంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శాసనసభ గౌరవాన్ని దిగజార్చేలా వ్యవహరిస్తున్నారని వారిపై మండిపడ్డారు. ఈ క్రమంలో స్పీకర్‌కు, టీడీపీ ఎమ్మెల్యేలకు మధ్య మాటల యుద్ధం నడిచింది. దీంతో సభను స్పీకర్ వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశం అయ్యాక కూడా టీడీపీ ఎమ్మెల్యేల తీరు మారలేదు. ప్లకార్డులతో నేరుగా స్పీకర్ పోడియం పైకి వెళ్లారు. స్పీకర్ చైర్‌ను చుట్టుముట్టి నినాదాలు చేశారు. కాగితాలు చించి స్పీకర్‌పై వేశారు. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలను సభ నుంచి సస్పెండ్ చేయాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రతిపాదించారు. ఈ మేరకు స్పీకర్ తమ్మినేని టీడీపీ సభ్యులను ఒక రోజు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయినా టీడీపీ సభ్యులు బయటకు వెళ్లకుండా స్పీకర్ పోడియం వద్దే నినాదాలు చేశారు. వారిని బయటకు తరలించాలని మార్షల్స్‌ను స్పీకర్ ఆదేశించారు. వారిని తరలించడానికి మార్షల్స్ ప్రయత్నించగా.. పయ్యావుల, బాలవీరాంజనేయ స్వామి, ఏలూరు సాంబశివరావు సహా పలువురు ఎమ్మెల్యేలు మార్షల్స్‌పైనే దాడికి పాల్పడ్డారు. స్పీకర్, అధికారుల టేబుళ్లపై ఉన్న బిల్లు ప్రతులను చించి గందరగోళం సృష్టించారు. చివరికి వారిని మార్షల్స్ ఎత్తుకుని బయటకు తీసుకువెళ్లారు.





శాసనసభలో స్పీకర్‌ను చుట్టుముట్టి పేపర్లు విసురుతున్న టీడీపీ సభ్యులు, మండలిలో కాగితాలు విసురుతున్న టీడీపీ ఎమ్మెల్సీలు

హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై చర్చించని టీడీపీ

హెల్త్ యూనివర్సిటీకి డాక్టర్ వైఎస్సార్ పేరు పెడుతూ ప్రభుత్వం శాసన మండలిలో ప్రవేశపెట్టిన బిల్లుపై టీడీపీ సభ్యులు చర్చ కంటే రచ్చకే ప్రాధాన్యం ఇచ్చారు. సభా సమయాన్ని వృథా చేయ డం తగదని, బిల్లుపై చర్చలో పాల్గొని అభిప్రాయం చెప్పాలని చైర్మన్ మోషేన్‌రాజు సూచించారు. బిల్లును పెట్టవద్దని అడ్డు చెప్పే అధికారం లేదని చైర్మన్ చెప్పినా టీడీపీ సభ్యులు వినలేదు. పెద్దపెట్టున నినాదాలు చేస్తూ కాగితాలు చించి, వాటర్ బాటిల్స్‌తో బల్లలపై కొడుతూ గందరగోళం సృష్టించారు. సభను పలుమార్లు వాయిదా వేశారు. అయినా టీడీపీ సభ్యుల తీరు మారలేదు. దీంతో బిల్లులను ఆమోదించి సభను నిరవధిక వాయిదా వేశారు.

టీడీపీ సభ్యుల తీరుపై ప్రివిలేజ్ కమిటీ విచారణ

- స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశం
- మార్షల్స్‌పై దాడి దురదృష్టకరమని వ్యాఖ్య

సాక్షి, అమరావతి: శాసన సభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై స్పీకర్ తమ్మినేని సీతారాం తీవ్ర మనోవేదన చెందారు. బుధవారం సభలో జరిగిన ఘటనలపై ప్రివిలేజ్ కమిటీ విచారించి, ఒక నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజూ సభ జరగకుండా పోడియంను చుట్టుముట్టి కాగితాలు విసురుతూ, అసభ్య పదజాలంతో మాట్లాడటం దారుణమన్నారు. బుధవారం సభ నిరవధిక వాయిదా వేసే ముందు స్పీకర్ మాట్లాడుతూ టీడీపీ సభ్యుల ప్రవర్తనను తప్పుపట్టారు. విధులు నిర్వహిస్తున్న మార్షల్స్‌పై భౌతిక దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సభ ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. చర్య తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రతిపక్షం ఇంతలా రెచ్చగొడుతున్నా అధికారపక్ష సభ్యులు చాలా హుందాగా ప్రవర్తించారని అన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపాలని, కానీ వారి మాటే నెగ్గాలంటూ గొడవలు సృష్టించడం సరికాదన్నారు. ప్రభుత్వ నిర్ణయాలపై అభ్యంతరాలు ఉంటే చెప్పవచ్చని, ఇలా దౌర్జన్యాలు చేయడం సరికాదన్నారు.

ఆర్బీకేలు ఆధునిక దేవాలయాలు

శాసనసభలో 'వ్యవసాయం-అనుబంధ రంగాలు' పై స్వల్పకాలిక చర్చలో సభ్యుల ప్రశంసలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) ఆధునిక దేవాలయాలుగా మారాయని పలువురు ఎమ్మెల్యేలు అన్నారు. చంద్రబాబు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంటే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో రైతులకు భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు చివరి రోజు బుధవారం 'వ్యవసాయం-అనుబంధ రంగాలు' పై స్వల్పకాలిక చర్చలో పలువురు సభ్యులు పాల్గొన్నారు. వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే..

వ్యవసాయాన్ని పండుగ చేస్తాం

- జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఉదయభాను



వ్యవసాయాన్ని పండుగ చేసేలా మా ప్రభుత్వం పనిచేస్తోంది. డ్యాములు కళకళలాడుతున్నాయి. కరువు లేదు. చంద్రబాబు హయాంలో కరువు తప్ప ఇంకోటి లేదు. విత్తు దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు సీఎం జగన్ రైతుకు భరోసా ఇస్తున్నారు. విత్తనాలు, ఎరువుల్లో కల్తీని అరికట్టేందుకు అగ్రి ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. మా ప్రభుత్వం దళారీ వ్యవస్థను రూపుమాపి మార్కెట్‌కంటే ఎక్కువ రేటుకే కల్లాల వద్దే ధాన్యం కొంటోంది. కోళ్ల పరిశ్రమ, ఆక్వా, సెరికల్చర్ ఇలా అన్ని వ్యవసాయ అనుబంధ రంగాలను ఆదుకుంటోంది.

వ్యవసాయం అంటే బాబుకు నిర్లక్ష్యం

- రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి



వ్యవసాయాన్ని చంద్రబాబు నిర్లక్ష్యం చేశారు. నాడు వైఎస్సార్ వ్యవసాయానికి ఊపిరి పోస్తే.. ఆయన తనయుడిగా సీఎం జగన్ రైతులకు పెద్దపీట వేశారు. చంద్రబాబు హయాంలో విద్యుత్ బకాయిలు కట్టలేదని రైతులపై కేసులు పెట్టారు. ఎంతో మంది పల్లెలను వదిలి వలస వెళ్లిపోయారు. వారిని వైఎస్సార్ వెనక్కి తీసుకొచ్చి వ్యవసాయం చేయించారు. ఆయన ఆశయ సాధనకు సీఎం జగన్ రైతులపై రూపాయి భారం పడకుండా సంక్షేమాన్ని అందిస్తున్నారు. 30 ఏళ్ల పాటు ఆటంకం లేకుండా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రణాళిక రూపొందించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సాగును పెంచాలి. ప్రకృతి వ్యవసాయంపైనా దృష్టి సారించాం.

బాబు ఐదేళ్లలో ఒక్క గింజ కూడా కొనలేదు

- రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



రైతును మోసం చేసే వాడు భూమిపై బతికి బట్టకట్టలేడు. ఆనాడు చంద్రబాబు రైతులను బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారు. వ్యవసాయం దండగ అన్నారు. రుణమాఫీ పేరుతో మోసం చేశారు. అందువల్లే ఆయనకు ఈ దుర్గతి పట్టింది. సీఎం జగన్ మంచి చేస్తున్నారు కాబట్టే రాష్ట్రం సుభిక్షంగా ఉంది. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో మా దగ్గర ఒక్క ధాన్యం గింజ కూడా కొనలేదు. ఇప్పుడు మా ప్రాంతంలో రైసు మిల్లులు లేకపోయినా ధాన్యం కొని, రాయదుర్గం నుంచి చిత్తూరుకు ప్రభుత్వమే తరలిస్తోంది. మా దగ్గర ఆదర్శ భారత కోఆపరేటివ్ సొసైటీలో ఎక్కువ లోన్లు ఇస్తున్నారు. వాటికి వడ్డీ రాయితీ రావట్లేదు. దీనిపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని కోఆపరేటివ్ సొసైటీలకు కూడా వడ్డీ రాయితీ వర్తింపజేయాలి.

రైతుల సంక్షేమం ఆగదు

- మాజీ ఉప సభాపతి కోన రఘుపతి



కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పథకాలు ఆగలేదు. పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్ ఒక చరిత్ర. ఒక్క రూపాయికే పంటల బీమా, ధరల స్థిరీకరణ నిధి కోసం రూ. 3 వేల కోట్లు ఇవ్వడం వంటివి రైతుల గురించి ఆలోచించే వారే చేస్తారు. కోవిడ్ సమయంలోనూ ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాం. చంద్రబాబు రూ.88 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి దగా చేశారు. మా సీఎం జగన్ రైతు భరోసాతో వ్యవసాయానికి ఊపిరి పోశారు. ఆర్బీకేల ద్వారా 98 శాతం పంట నమోదు, విక్రయం జరుగుతోంది. పక్క రాష్ట్రాల వారు వచ్చి మన ఆర్బీకేల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. ఆర్బీకేలను బ్యాంకులతో అనుసంధానం చేసి రైతులకు ఆర్థిక సపోర్టును మరింత పెంచాలి.

ఉచిత విద్యుత్ రైతులకు వరం

- చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా



వైఎస్సార్ హయాంలోనే రైతుల స్వర్ణ యుగం ప్రారంభమైంది. వైఎస్సార్ తర్వాత రైతులను పట్టించుకున్న నాయకుడు సీఎం జగన్. రైతుల కోసం ఈ మూడేళ్లలో చరిత్రలో లేనన్ని పథకాలు తెచ్చారు. ఆర్బీకేలు ప్రతి గ్రామంలో ఆధునిక దేవాలయాలుగా మారాయి. పశువులకు అంబులెన్సులు వచ్చాయి. ప్రతి గ్రామంలో వ్యవసాయ సలహా మండళ్లు ఏర్పాటు చేసి సాగులో మెళకువలు నేర్పుతున్నారు. గతంలో కంటే ఎక్కువ వ్యవసాయ రుణాలు ఇస్తున్నారు.

స్వయంకృషి



● స్నేహంగా కలిసిన మనసులు

ఇష్టమైన పనులతో కొత్తమార్గం...

పడుతున్న కష్టమే
మనకు బతుకుదెరువును నేర్పుతుంది.
కొత్తగా ఆలోచించమంటుంది.
ఒంటరి గడపను దాటుకొని
నలుగురిలో కలవమంటుంది
నేనుగా ఉన్న ఆలోచనల నుంచి
మనంగా మూటగట్టుకొని
సమష్టిగా పయనం సాగించమంటుంది.
శ్రీకాకుళం, తిరుపతి నుంచి హైదరాబాద్ లోని ఒక
ఎన్జీవో ప్రోగ్రామ్‌కి ఎవరికి వారుగా వచ్చారు
శోభారాణి, ప్రమీల, దేవి, అరుణ, పద్మ, చైతన్య...
గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ఈ మహిళలు
తమ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే
ఒక్కరుగా ఎదగడానికి కృషి చేస్తున్నారు.
ఇప్పుడు కలిసికట్టుగా పనిచేద్దాం అని తమకై
తాముగా కొత్త మార్గం వేసుకుంటున్నారు.

సైదాబాద్‌లోని యాక్సెస్ లైవ్లీ హుడ్‌లో మహిళా సాధికారత కోసం అక్కడి వారు చేస్తున్న పనుల గురించి తెలుసుకోవడానికి వెళ్లినప్పుడు ఓ ఆసక్తికరమైన సంభాషణ మమ్మల్ని ఆకర్షించింది. 'నేను మళ్లీ హైదరాబాద్‌కు వచ్చే టైమ్‌కి నా మిల్లెట్ లడ్డూలను ప్లాస్టిక్ బాక్స్‌ల్లో కాకుండా ఆర్గానిక్ స్టీల్ బాక్స్‌ల్లో తీసుకువచ్చి మార్కెటింగ్ చేస్తా..' అని తన పక్కనున్నవారితో చెబుతోంది ఓ అమ్మాయి. ''నేను కూడా శానిటరీ ప్యాడ్స్‌ను అలాగే తయారుచేసి తీసుకువస్తా'' అంది మరో మహిళ. 'మీ బనానా చిప్స్... మాకు పంపించండి. మా దగ్గర మార్కెట్ చేస్తా!' అని ఇంకో మహిళ మాట్లాడుతోంది. వారితో మేం మాటలు కలిపినప్పుడు వారి గ్రూప్‌లోకి మమ్మల్నీ అంతే సాదరంగా కలుపుకున్నారు.

'ఇల్లు నడుపుకోవాలన్నా, పిల్లలను చదివించుకోవాలన్నా మేమూ ఏదో పని చేసుకోవాలనుకున్నవాళ్లమే..' అంటూ తమ గురించీ, తాము చేస్తున్న పనుల గురించి ఆనందంగా వివరించారు.

మిల్లెట్ లడ్డూలను తయారుచేస్తున్నది మీనా. శానిటరీ న్యాప్‌కిన్ల గురించి, మిల్లెట్ మిక్స్‌ల గురించి వివరించింది ప్రమీల. వీరిద్దరూ తిరుపతి నుంచి వచ్చినవాళ్లు. 'నేను బనానా చిప్స్ చేస్తాను' అని శ్రీకాకుళంలోని సీతంపేట నుంచి వచ్చిన శోభారాణి చెబితే, రాగి బిస్కెట్లను, రాగులకు సంబంధించిన ఉత్పత్తులను తయారు చేస్తుంటాను' అని చెప్పింది బ్రాహ్మణ మండలం నుంచి వచ్చిన అరుణ. 'హోమ్‌మేడ్ స్నాక్స్ చేసి అమ్ముతుంటాను' అని వివరించింది దేవి. తిరుపతిలో న్యూట్రిషనిస్ట్‌గా డిప్లమా చేసిన చైతన్య మల్టీ మిల్లెట్స్ ప్రొడక్ట్స్‌ని మార్కెటింగ్ చేస్తోంది.

కరోనా సమయంలో...

ప్రమీల మాట్లాడుతూ –'మా ఆయనది ప్రైవేటు ఉద్యోగం. కరోనా కారణంగా పోయింది. పిల్లల చదువు, కుటుంబ పోషణకు ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో ఉదయాన్నే రాగి జావ చేసి, దగ్గరలో ఉన్న పార్క్ దగ్గరకు వెళ్లి కూర్చొనేదాన్ని. మొదట్లో ఎవరు కొంటారో.. అనుకునేదాన్ని. కానీ, రోజులు గడుస్తున్న కొద్దీ నేను చేసే రాగి జావకు డిమాండ్ పెరిగింది. దీంతో పాటు మొలకెత్తిన గింజలు కూడా పెట్టి అమ్మేదాన్ని. తెల్లవారుజామున మూడు గంటల నుంచి నా పని మొదలవుతుంది. మా చుట్టుపక్కల ఉన్న ఇద్దరు ఆడవాళ్లు కూడా మాకూ పని ఇప్పించమంటే, ఇదే పని నేర్పాను. తయారుచేసుకున్నది పార్క్‌ల వద్దకు తీసుకెళ్లి అమ్మడం, అలా వచ్చిన ఆదాయాన్ని వాళ్లకూ పంచడం.. కరోనా సమయం నుంచి చేస్తున్న. దీంతో పాటు రకరకాల మల్టీగ్రెయిన్ మిక్స్‌లు, డ్రింక్స్ స్వయంగా చేసి అమ్ముతున్నాను. ఇప్పుడు శానిటరీ ప్యాడ్స్ కూడా సొంతంగా తయారుచేస్తున్నాను. దీని వల్ల నాకే కాదు, మా దగ్గర ఉన్న కొంత మంది ఆడవాళ్లకైనా పని ఇప్పించగలుగుతాను' అని వివరిస్తుంటే కష్టం నేర్పిన పనిలో ఉన్న తృప్తి ఆమె మోములో కనిపించింది.



● ప్రమీల ● మీనా ● శోభా రాణి



● చైతన్య ● దేవి ● అరుణ

కూలీ పనుల నుంచి...

శ్రీకాకుళం నుంచి వచ్చిన శోభారాణి మాట్లాడుతూ 'మా దగ్గర అటవీ ఉత్పత్తులు ఎక్కువ. కానీ, వాటికి మా దగ్గర పెద్దగా మార్కెట్ లేదు. వాటి మీద మంచి ఆదాయం వస్తుందన్న విషయం కూడా నాకు అంతగా తెలియదు. కూలీ పనులకు వెళ్లేదాన్ని. ఏడాదిగా అరటికాయలతో చిప్స్ తయారీ చేసి అమ్ముతున్నాను. వేరే రాష్ట్రాల్లో ఉన్నవారికి ఆర్డర్ల మీద పంపిస్తున్నాను. ఎగ్జిబిషన్లలోనూ పాల్గొంటున్నాను. మా ఊళ్లో జరిగిన మహిళా సంఘాల కార్యక్రమాల్లో 'మీ దగ్గర దొరికే ఉత్పత్తులతో ఏమైనా తయారుచేయచ్చు' అంటే నేనిది ఎంచుకున్నాను. ఎక్కడా దొరకని స్పెషల్ అరటికాయలు మా ప్రాంతంలో లభిస్తాయి. వాటితోనే ఈ మార్గంలోకి వచ్చాను. మా ఇంటి దగ్గర ఉన్న ఇద్దరు వికలాంగులు నాకు ప్యాకింగ్‌లో సాయపడతారు. వారికి రోజుకు 200 రూపాయలు ఇస్తాను' అని ఆనందంగా వివరించింది.

కుటుంబ పోషణే ప్రధానంగా...

'స్కూల్ ఏజ్‌లోనే పెళ్లవడం, పాప పుట్టడం.. ఆ తర్వాత వచ్చిన కుటుంబసమస్యలతో నా కాళ్ల మీద నేను నిలబడాలనే ఆలోచన కలిగింది' అంటూ వివరించింది పాతికేళ్లు కూడా లేని మీనా. మిల్లెట్ లడ్డూల తయారీని సొంతంగా నేర్చుకుని, వాటిని మార్కెటింగ్ చేస్తోంది. మొదట ఇంటి చుట్టుపక్కల వాళ్లకే అమ్మేదని, తర్వాత్తర్వాత చిన్న చిన్న ఎగ్జిబిషన్స్‌లో పాల్గొనడం చేశాన'ని తెలియజేసింది. ''కుటుంబాలను పోషించుకోవడానికే కాదు, మాకై మేం ఎదిగేందుకు, మాతో పాటు కొందరికి ఉపాధి ఇచ్చేందుకు మేం ఎంచుకున్న ఈ మార్గంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా వెళుతుంటాం..'' అని వివరించారు దేవి, అరుణ. మిగతావారూ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఈ పనిలో మా కుటుంబ సభ్యులందరినీ పాల్గొనేలా చేస్తున్నాం. పనితో పాటు నెలకు సరిపడా ఆదాయం లభిస్తుంది. మా స్వశక్తితో మేం ఎదుగుతున్నాం అన్న ఆనందం కలుగుతుంది. మొదట్లో మాకెవ్వరికీ ఒకరికొకరం పరిచయం లేదు. మహిళా ఉపాధి కార్యక్రమాల్లో భాగంగా కలుసుకున్నవాళ్లమే. మంచి స్నేహితులమయ్యాం. ఒకరి ఉత్పత్తులను మరొకరం ఆర్డర్ల మీద తెచ్చుకొని, మా ప్రాంతాలలో వాటినీ అమ్ముతుంటాం. ఎవరికి వారుగా వచ్చినా, ఈ ఏడాదిగా ఒకరికొకరం అన్నట్టుగా ఉన్నాం. మా వ్యాపారాలను పెంచుకునేందుకు, ఇక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చాం' అని వివరించారు.

మొదటి అడుగు ఎప్పుడూ కీలకమైనదే. కష్టం నుంచో, ఎదగాలన్న తపన నుంచో పుట్టుకు వచ్చేదే. తమ ఎదుగుదలకు మద్దతుగా నిలిచే అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటూ.. మరెన్నో అడుగులు వేయడానికి సిద్ధమవుతున్న వీరిని మనసారా అభినందిద్దాం.

– నిర్మలారెడ్డి

ఫొటోలు: గడిగె బాలస్వామి

తొలి మహిళా బౌన్సర్

2500 మందికి ఉపాధి చూపింది

బౌన్సర్లంటే మగవాళ్లే గుర్తుకు వస్తారు.
కండలు తిరిగిన ఒంటితో హడావిడి చేస్తారు.
కాని 20 ఏళ్ల క్రితమే మెహరున్నిసా
తొలి మహిళా బౌన్సర్ అయ్యింది.
నైట్ క్లబ్‌లలో ధైర్యంగా
విధులు నిర్వర్తించింది.
ఆకతాయిల భరతం పట్టి
స్త్రీలకు రక్షణ ఇచ్చింది.
గత సంవత్సరం
సొంత సెక్యూరిటీ సంస్థ స్థాపించి
2500 మంది యువతీ యువకులకు
ఈ రంగంలో ఉపాధి చూపింది.
ఆమె విజయం అసామాన్యం.



గతంలో 'ట్రాఫిక్ సిగ్నల్', 'పేజ్ 3' వంటి సినిమాలు తీసిన దర్శకుడు మధుర్ భండార్కర్ తాజాగా 'బబ్లీ బౌన్సర్' అనే సినిమాను తీశాడు. తమన్నా ముఖ్యపాత్ర. వచ్చే వారమే విడుదల. ఒక లేడీ బౌన్సర్ కథను సినిమాగా తీయడం వెనుక అతణ్ణి ఇన్‌స్పయిర్ చేసిన విషయం ఏమిటన్నది చెప్పలేదు కానీ కచ్చితంగా మెహరున్నీసా జీవిత కథ మాత్రం ఇందుకు ఒక కారణం అని చెప్పవచ్చు.

ఎందుకంటే మెహరున్నీసా మన దేశంలో తొలి మహిళా బౌన్సర్. 2003లోనే ఆమె బౌన్సర్‌గా మారి సంచలనం సృష్టించింది. గత 20 ఏళ్లుగా అదే రంగంలో పని చేస్తూ తాజాగా సౌత్ ఢిల్లీలో 'మర్దాని బౌన్సర్ అండ్ డాల్ఫిన్ సెక్యూరిటీ సర్వీస్' అనే సంస్థ స్థాపించి యువతీ యువకులకు సెక్యూరిటీ పర్సనల్‌గా, బౌన్సర్లుగా ఉపాధి కల్పిస్తోంది. ఒక చిన్న ఊరి నుంచి బయలుదేరిన మెహరున్నీసా ఇంత దూరం ప్రయాణించడం సామాన్యమైన విషయం కాదు.

నేను సెక్యూరిటీ గార్డ్‌ను కాను

'మాది ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్. ఢిల్లీలో ఒక సారి ఇండియన్ ఐడెల్ ఆడిషన్స్‌కు వెళ్లాను. అక్కడ చాలామంది బౌన్సర్లను చూశాను. అందరూ మగవాళ్లే. నాక్కూడా బౌన్సర్ కావాలనిపించింది. మేము నలుగురం అక్కచెల్లెళ్లం. మా నాన్నకు మమ్మల్ని చదివించాలంటే భయం. ఎందుకంటే చదువుకున్న ఆడపిల్లలు వాళ్ల ఇష్టానికి పెళ్లి చేసుకుని పోతారని అనుకునేవాడు. కాని మా అమ్మ చదివించింది. అయినా సరే నా 12వ ఏట పెళ్లి చేద్దామని మా నాన్న అనుకుంటే టైఫాయిడ్ వచ్చి మూలన పడ్డాను. అలా ఆ పెళ్లి తప్పింది. ఆ సమయంలో గట్టిగా అనుకున్నాను– శరీరాన్ని దృఢంగా చేసుకోవాలని. వెంటనే కరాటేలో చేరాను. జిమ్ మొదలెట్టాను. పోలీస్‌లో చేరదామనుకున్నా, కాని వీలు కాలేదు. ఇంటర్ అయ్యాక ఉద్యోగ ఆలోచనలు చేస్తుంటే ఢిల్లీలో బౌన్సర్ ఉద్యోగం ఉందని తెలిసింది. అప్పటి వరకూ ఆడపిల్లలు బౌన్సర్‌గా చేయడం లేదు. ధైర్యం చేసి చేరాను. కాని మహిళను కావడంతో అందరూ నన్ను సెక్యూరిటీ గార్డ్ అని పిలిచేవారు. నేను సెక్యూరిటీ గార్డ్‌ను కాను బౌన్సర్‌ని అని గట్టిగా వాదులాట చేయాల్సి వచ్చింది. బార్‌లో స్త్రీలను ఆకతాయిల నుంచి కాపాడటం, డ్రగ్స్ వంటి ధందాలు నడవకుండా చూడటం, తాగేసి తగాదా పడే మగవాళ్లను సమర్థంగా విడదీసి ఇళ్లకు పంపడం ఇవన్నీ బాగా చేసేదాన్ని. దాంతో నన్ను బౌన్సర్ అని పిలవక తప్పలేదు' అంటుంది మెహరున్నీసా.



విధుల్లో మెహరున్నీసా

నేటికీ బౌన్సర్‌గా

మెహరున్నీసా బౌన్సర్‌గా పని చేయడం తండ్రికి ఏ మాత్రం ఇష్టం లేదు. బౌన్సర్ అంటే నైట్ డ్యూటీ. అందువల్ల బంధువులు ఏవో ఒక మాటలు అనేవారు. అయినా సరే మెహరున్నీసా తన డ్యూటీలో నిమగ్నమైంది. నేటికీ ఢిల్లీని హౌస్‌ఖాస్ ప్రాంతంలో 'సోషల్' అనే పబ్‌లో బౌన్సర్‌గా డ్యూటీ చేస్తుంది. మరోవైపు గత సంవత్సరం ఆమె సెక్యూరిటీ సంస్థ స్థాపించి బౌన్సర్లను, సెక్యూరిటీ గార్డ్‌లను ఆయా సంస్థలతో అనుసంధానం చేయడం మొదలెట్టింది. ఢిల్లీలో ఈవెంట్లు జరిగితే, సినిమా వాళ్లు వస్తే మెహరున్నీసా సంస్థ నుంచి బౌన్సర్లు వెళుతున్నారు. మెహరున్నీసాను చూసి ఆమె ఆఖరు చెల్లెలు కూడా బౌన్సర్ అయ్యింది. 'మా నాన్న నాకొచ్చిన పేరు, గుర్తింపు గౌరవం చూసి ఇప్పుడు సంతోషపడుతున్నాడు. మా చిన్న చెల్లెలు బౌన్సర్ అయినా ఏమీ అనలేదు. ఆయన గతంలో ఆడపిల్లలు ఇంటి పనులు నేర్చుకుంటే చాలు అనుకున్నాడు. కాని ఇప్పుడు ఆడపిల్లలు చాలా సాధించగలరు అని తెలుసుకున్నాడు' అంటుంది మెహరున్నీసా.

ఇప్పుడు ఆమెకు 35 ఏళ్లు. త్వరలో పెళ్లి చేసుకోవాలనుకుంటోంది. కొత్త దారుల్లో మొదటగా నడిచేవారు విజేతలవుతారనడానికి మెహరున్నీసా ఒక ఉదాహరణ. మగవాళ్లు మాత్రమే అనుకునే రంగాల్లో స్త్రీలూ ప్రవేశించగలరు అనడానికి ఈమె ఒక స్ఫూర్తి.

బ్యూటిప్



ఫైనాపిల్ మాస్క్

తొక్కతీసిన ఫైనాపిల్ ముక్కలను పేస్ట్ చేసి కళ్లకింద మాస్క్‌లా వేసుకోవాలి. ఇరవై నిమిషాల తరువాత నీటితో కడిగేయాలి. వారానికి మూడు సార్లు ఈ మాస్క్ వేసుకోవడం వల్ల కళ్ల చుట్టూ ఏర్పడిన డార్క్ సర్కిల్స్ తగ్గడంతోపాటు, చర్మానికి మాయిశ్చర్ అందుతుంది.

కిచెన్‌టిప్స్

● కుకర్ మూతకు ఉండే గ్యాస్ కట్‌ను పదిహేను నిమిషాల తరువాత కుకర్‌కు పెడితే... కుకర్‌లో ఉన్న పదార్థం ఉడికి విజిల్స్ త్వరగా వస్తాయి.



● మిక్సీ బ్లేడులు పట్టేసినట్లు ఉండి సరిగా తిరగవు. ఇలాంటప్పుడు మిక్సీజార్‌ను బోర్లించి, పైన కొద్దిగా వంటసోడా వేయాలి. దీనిపై కొద్దికొద్దిగా వైట్ వెనిగర్ వేయాలి. తెల్ల నురగలు వస్తాయి. లోపల ఉన్న దుమ్ముధూళి వచ్చేస్తుంది. పది నిమిషాల్లో తీసేసి శుభ్రంగా కడగాలి. ఎక్కువ సమయం ఉంచకూడదు. ఎక్కువ సమయం ఉంచితే బ్లేడు బిగించినట్లు తుప్పు పడతాయి.




● కొత్త చీపురు నుంచి ఒకరకమైన డస్ట్ వస్తుంది. అది పోవాలంటే దువ్వెనతో చీపురును డస్ట్ అంతా పోయేంత వరకు దువ్వేస్తే చీపురు శుభ్రపడుతుంది. పాత చీపురుకు పట్టిన డస్ట్‌ను కూడా ఇలా దువ్వెనతో వదిలించవచ్చు.



సైబర్ టాక్

లింక్డ్ ఇన్

జాబ్ కోసం వెతుకుతున్నారా..?



ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న లింక్డ్ ఇన్ ప్లాట్‌ఫారమ్ వృత్తిపరమైన వ్యక్తులతో కనెక్ట్ అవడానికి, జాబ్‌సెర్చ్‌లకు సహాయపడుతుంది. జనాదరణ పొందిన ఈ ప్లాట్‌ఫారమ్‌ను స్కామర్‌లు మోసాలకు ఉపయోగించుకుంటున్నారు. లింక్డ్ ఇన్ స్కామ్‌ల నుండి రక్షించుకోవడానికి, వాటి బారిన పడకుండా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు.

లింక్డ్ ఇన్ మన కెరీర్ ఫీల్డ్‌లోని వ్యక్తులతో కనెక్ట్ అవ్వడానికి, నెట్‌వర్క్‌ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది. అయితే, మీరు సెర్చ్ చేసేటప్పుడు వచ్చే ప్రతి రిక్వెస్ట్‌ను అంగీకరించే ముందు, ప్రొఫైల్ లేదా వివరాలను తనిఖీ చేయడం సరైన విధానం. లింక్డ్‌ఇన్ తరచుగా ఆకట్టుకోవడమే కాదు నిపుణులలో ప్లాట్‌ఫారమ్ ఎంత ప్రజాదరణ పొందిందో సూచిస్తుంది. అంతేకాదు, ఈ ప్లాట్‌ఫారమ్ స్కామర్‌లను కూడా ఆకర్షించింది. లింక్డ్ ఇన్‌లో సబ్‌స్క్రైబర్లు నిపుణులుగా ఉండటం, వారి నమ్మకం ఈ స్కామ్‌కి ప్రధాన కారణమవుతోంది.

నకిలీ ప్రొఫైల్

స్కామర్‌లు నకిలీ ప్రొఫైల్స్‌ను సృష్టిస్తారు. వారు తమ ప్రొఫైల్స్‌ను వీలైనంత చట్టబద్ధంగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. వాటి ద్వారా ఈ కింది మోసాలకు పాల్పడతారు..

◆ అడ్వాన్స్ ఫీజు మోసాలు

ముందుగా స్కామర్‌లు ఒక చిన్న ఫీజుతో రిక్వెస్ట్ పెడతారు. దానికి బదులుగా మీరు పెద్ద మొత్తంలో డబ్బును పొందుతారని చూపుతారు. అందుకు, సివివి నంబర్‌లు, ఓటీపీలతో పాటు మీ బ్యాంక్ ఖాతా వివరాలు, క్రెడిట్ కార్డ్ నంబర్‌లను అందించమని కూడా మిమ్మల్ని అడగవచ్చు. కొన్ని సార్లు డబ్బు పొందడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయమని మిమ్మల్ని అడగవచ్చు.

◆ జాబ్ స్కామ్‌లు

ఈ స్కామ్‌లలో సాధారణంగా రిక్రూటర్‌లుగా నటిస్తున్న వ్యక్తులు, యజమానులు లేదా ఉద్యోగాలను అందించే ప్లేస్‌మెంట్ ఏజెన్సీలు ముఖ్యంగా ఐటీ సంబంధిత కొత్త ఉద్యోగాలను ఆఫర్ చేస్తుంటారు. చాలా వరకు ఈ నకిలీ ప్రొఫైల్స్ మీకు బ్యాక్ డోర్ జాబ్‌లను అందిస్తాయి. బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేకుండా ఇంటి నుండి పనికి ఆహ్వానిస్తాయి (ఎ) ఆఫర్‌ను రిలీజ్ చేయడానికి, దరఖాస్తు ప్రక్రియ పూర్తయినందున వారు మిమ్మల్ని కొత్త మొత్తం చెల్లించమని అడుగుతారు. వారి స్కామర్‌లలో చాలా మంది ఉద్యోగాలను ప్రకటించే కంపెనీలలో అంతర్గత వ్యక్తిని కలిగి ఉంటారు లేదా చట్టబద్ధమైన కంపెనీల ఇ-మెయిల్‌లు, ఆఫీస్ ఫోన్ నంబర్‌లను వాడుతుంటారు.

◆ డేటింగ్, రొమాన్స్ స్కామ్‌లు

ఈ స్కామర్‌లు మిమ్మల్ని సంప్రదించి, సన్నిహిత సంబంధంపై ఆసక్తిని వ్యక్తం చేసే మోసగాళ్ల నుండి వస్తాయి. వారు సాధారణంగా మీ ప్రొఫైల్ ఫోటోపై వ్యాఖ్యానిస్తారు. తమ రిక్వెస్ట్‌ను ఓకే చేయమని కోరుతారు. ఈ డేటింగ్, రొమాన్స్ స్కామ్‌లు చాలా వరకు సెక్స్‌టార్షన్ స్కామ్‌లకు దారితీయవచ్చు.

◆ ఫిషింగ్ స్కామ్‌లు

ఎవరైనా ఇ-మెయిల్ చిరునామా, ఫోన్ నంబర్ లేదా వెబ్‌సైట్ యుఆర్ఎల్‌ని నకిలీగా మారుస్తారు. ఈ స్కామ్‌లు మిమ్మల్ని ట్రాప్ చేయడానికే రూపొందించబడ్డాయని గుర్తించాలి. అవార్డులు ఇస్తున్నామని, ప్రముఖ మ్యాగజైన్ మొదటి పేజీలో ప్రచురిస్తామని, సంఘాలలో సభ్యత్వాన్ని అందిస్తామని... ఇలాంటి ఆకర్షణీయమైన మెయిల్స్ ఉంటాయి.

◆ టెక్ సపోర్ట్

ప్రీమియం లింక్డ్ ఇన్ ఉచిత ఆఫర్‌లను అందించే టెక్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్‌లుగా స్కామర్‌లను ఉపయోగిస్తారు. లేదా కస్టమర్ సపోర్ట్‌గా పేరున్న బ్రాండ్‌ను అనుకరిస్తారు. చాలా సందర్భాలలో చిన్న చిన్న లింక్‌లు స్కామర్‌ల ద్వారా పంపబడతాయి. చివరికి ఆ లింక్‌లు మీ కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేయబడే మాల్వేర్ లేదా కీ-లాగర్‌కు దారితీస్తాయి. దీని నుంచి తమ పనులు చక్కబెట్టుకోవడానికి స్కామర్‌లకు సులువు అవుతుంది కాబట్టి జాగ్రత్త అవసరం.

నకిలీ ప్రొఫైల్‌ల సంకేతాలివి

మీకు తెలియని వ్యక్తి నుండి లింక్డ్‌ఇన్‌లో రిక్వెస్ట్ వచ్చినప్పుడు, మీరు కనెక్ట్ చేయడానికి ముందు వారి ప్రొఫైల్‌ను పూర్తిగా తనిఖీ చేయడం అలవాటు చేసుకోవాలి. లింక్డ్‌ఇన్‌లో స్పామ్, నకిలీ ఖాతాలను సాధారణంగా గుర్తించడం చాలా సులభం. మీరు ఈ నకిలీ లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌లలో సాధారణమైన నమూనాలు, సంకేతాలను చూడవచ్చు. నకిలీ ప్రొఫైల్‌లకు వ్యతిరేకంగా నిజమైన ప్రొఫైల్స్‌ను అంచనా వేసేటప్పుడు ఉపయోగించే కొన్ని సంకేతాలివి..

● వారికి ప్రొఫైల్ చిత్రం ఉండదు. లేదా సరిగా లేని ఫొటో ఉపయోగిస్తారు ● వారికి అధికారిక ఇ-మెయిల్ చిరునామా ఉండదు ● వారి ప్రొఫైల్‌లో వ్యాకరణం, స్పెల్లింగ్‌లో లోపాలు ఉంటాయి ● వారి ప్రొఫైల్ అసంపూర్ణంగా ఉంటుంది. వ్యక్తిగత సమాచారం ఉండదు ● సారాంశం, నైపుణ్య విభాగాలలో నిర్దిష్టత లేని సాధారణ ప్రకటనలను ఉంటాయి ● వారి వర్క్ హిస్టరీలో చాలా వరకు ఖాళీలు ఉంటాయి ● వారు తమ ప్రొఫైల్‌లోని వ్యక్తులతో ఇంటరాక్ట్ అవ్వరు ● లింక్డ్‌ఇన్ తో పాటు ఇతర నెట్‌వర్క్‌ర్స్‌తో కనెక్ట్ అయ్యే ముందు వారి పూర్తి ప్రొఫైల్‌ను క్రాస్ చెక్ చేయండి ● మీరు ఏదైనా లింక్డ్ ఇన్ కనెక్ట్ నుండి వ్యక్తిగతంగా మాట్లాడే ముందు పూర్తి ఇ-మెయిల్ హెడర్‌లను చెక్ చేయండి. ఇ-మెయిల్ మోసపూరితంగా లేదని నిర్ధారించుకున్న తర్వాతే మాట్లాడండి.



ఇన్‌పుట్స్: **అనీల్ రాచమల్ల,**
డిజిటల్ వెల్‌బీయింగ్ ఎక్స్‌పర్ట్,
ఎండ్ నౌ ఫౌండేషన్

గోప్యత భద్రతా చిట్కాలు

● ప్రతి నెలా మీ లింక్డ్‌ఇన్ పాస్‌వర్డ్‌ను మార్చుకోండి. ● మీ ప్రొఫైల్‌లో సంప్రదింపు సమాచారాన్ని పరిమితం చేయండి. మీ ప్రొఫైల్ సారాంశంలో మీ ఇ-మెయిల్ చిరునామా, ఇంటి చిరునామా లేదా ఫోన్ నంబర్‌ను ఉంచడం మానుకోండి.

● ప్రైవేట్, సెమీప్రైవేట్ మోడ్‌లో బ్రౌజింగ్ ప్రొఫైల్స్: https://www.linkedin.com/help/linkedin/answer/a567226/browsing-profiles-in-private-and-semi-private-mode?%20lang=en

● దిగువ ఇచ్చిన యుఆర్ఎల్‌ను ఉపయోగించి ప్రొఫైల్‌లో మీ గోప్యతా సెటింగ్‌లను సరిగ్గా పరిశీలించి, సెటప్ చేయండి. https://www.linkedin.com/mypreferences/d/categories/account

● మీ ఖాతా కోసం రెండు కారకాల ప్రమాణీకరణను ప్రారంభించండి

● దాని ప్రామాణికతను ధృవీకరించకుండా చిన్న లింక్‌లపై ఎప్పుడూ క్లిక్ చేయవద్దు, మీరు https://www.isitphishing.org ఉపయోగించవచ్చు.

● దిగువ యుఆర్ఎల్‌లో సరైన (కంటెంట్, మెసేజ్‌లు, ప్రొఫైల్స్, గ్రూప్స్) తెలియజేయడం అలవాటు చేసుకోండి. https://www.linkedin.com/help/linkedin/answer/14z6

సైబర్‌క్రైమ్‌కి రిపోర్ట్ చేయచ్చు

● లింక్డ్ ఇన్‌లో స్కామ్‌ను తెలియజేయండి. https://www.linkedin.com/help/linkedin/ask/TS-RPS

● https://cybercrime.gov.in/లో ఫిర్యాదును రిజిస్టర్ చేయచ్చు. లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లను సంప్రదించవచ్చు.

స్పోర్ట్స్



ప్రిక్వార్టర్ ఫైనల్లో అంకిత రైనా ఓటమి

కొరియా ఓపెన్ డబ్ల్యూటీఏ-250 టెన్నిస్ టోర్నీలో భారత అగ్రశ్రేణి క్రీడాకారిణి అంకిత రైనా పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 329వ ర్యాంకర్ అంకిత 1-6, 3-6తో ప్రపంచ 70వ ర్యాంకర్ లిన్ జు (చైనా) చేతిలో ఓడింది. తొలి రౌండ్‌లో అంకిత 4-6, 7-5, 6-1తో ప్రపంచ 137వ ర్యాంకర్ మాడిసన్ ఇంగ్లిస్ (ఆస్ట్రేలియా)పై సంచలన విజయం సాధించింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన అంకితకు 3,800 డాలర్ల (రూ. 3 లక్షలు) ప్రైజ్‌మనీ లభించింది.



మూడో ర్యాంక్‌లో సూర్యకుమార్ యాదవ్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ పురుషుల టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ ఒక స్థానం మెరుగుపర్చుకొని మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఆసీస్‌తో జరిగిన తొలి టి20లో సూర్య 46 పరుగులు చేశాడు. సూర్య ఖాతాలో 780 పాయింట్లు ఉన్నాయి. మూడో స్థానంలో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ నాలుగో స్థానానికి పడిపోయాడు. పాక్ కీపర్ రిజ్వాన్ (825 పాయింట్లు) టాప్ ర్యాంక్‌లో, మార్క్‌రమ్ (దక్షిణాఫ్రికా: 792 పాయింట్లు) రెండో ర్యాంక్‌లో ఉన్నారు.

రెండో స్థానంలో అర్జున్



న్యూయార్క్: జూలియస్ బేర్ జనరేషన్ కప్ ఆన్‌లైన్ ర్యాపిడ్ అంతర్జాతీయ చెస్ టోర్నీలో 12వ రౌండ్ ముగిశాక తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ 24 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ప్రపంచ నంబర్ వన్ కార్ల్‌సన్ (నార్వే) 25 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 16 మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీలో ప్రిలిమినరీ దశలో 15 రౌండ్‌లు ముగిశాక టాప్-8లో నిలిచిన ప్లేయర్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. భారత్‌కే చెందిన మరో యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద 19 పాయింట్లతో నాలుగో ర్యాంక్‌లో ఉన్నాడు. ఈ టోర్నీలో విజయానికి మూడు పాయింట్లు, 'డ్రా'కు ఒక పాయింట్ కేటాయించారు.

సెమీస్‌లో సాయిదేదీప్య జోడీ



అనూష, సాయిదేదీప్య

సాక్షి, హైదరాబాద్: అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ) మహిళల టెన్నిస్ టోర్నీలో సాయిదేదీప్య (తెలంగాణ)- కొండవీటి అనూష (ఆంధ్రప్రదేశ్) జోడీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. క్వార్టర్ ఫైనల్లో సాయిదేదీప్య-అనూష ద్వయం 6-2, 6-3తో సమా-రహీన్ (తెలంగాణ) జోడీపై గెలిచింది. సౌత్ ఈస్టర్న్ రైల్వే ఉద్యోగి అయిన సాయిదేదీప్య సింగిల్స్‌లో మాత్రం తొలి రౌండ్‌ను దాటలేకపోయింది. సందీప్తి సింగ్ రావు (హరియాణా) 6-1, 6-3తో సాయిదేదీప్యపై విజయం సాధించింది.

వెస్ట్‌జోన్ 250/8

కోయంబత్తూర్: సౌత్‌జోన్ జట్టుతో బుధవారం మొదలైన దులీప్ ట్రోఫీ ఫైనల్లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి వెస్ట్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 8 వికెట్లకు 250 పరుగులు చేసింది. హెట్ పటేల్ (96 బ్యాటింగ్; 6 ఫోర్లు, 1 సిక్స్), జైదేవ్ ఉనాద్కట్ (39 బ్యాటింగ్; 3 ఫోర్లు) తొమ్మిదో వికెట్‌కు అజేయంగా 83 పరుగులు జోడించారు. సౌత్‌జోన్ బౌలర్లలో చీపురపల్లి స్టీఫెన్ (2/39), బాసిల్ థంపి (2/42), సాయికిశోర్ (3/80) ఆకట్టుకున్నారు. ఆంధ్ర బౌలర్ స్టీఫెన్ వెస్ట్‌జోన్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (1), ప్రియాంక్ పాంచాల్ (7)ను అవుట్ చేశాడు. కెప్టెన్ అజింక్య రహానే (8) విఫలం కాగా, శ్రేయస్ అయ్యర్ (37; 4 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ ఖాన్ (34; 3 ఫోర్లు, 1 సిక్స్), అతీత్ (25; 1 ఫోర్) రాణించారు.

హర్మన్ హరికేన్

- భారత కెప్టెన్ భారీ శతకం
- 111 బంతుల్లో 143 నాటౌట్
- టీమిండియా 333/5



హర్మన్‌ప్రీత్

కాంటర్‌బరీ: ఇంగ్లండ్ మహిళల జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (111 బంతుల్లో 143 నాటౌట్; 18 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను గెలిచేందుకు అవసరమైన భారీ స్కోరును ప్రత్యర్థి ముందుంచింది. బుధవారం జరిగిన ఈ డే-నైట్ మ్యాచ్‌లో మొదట భారత జట్టు 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (8) నిరాశపరచగా, స్మృతి మంధాన (51 బంతుల్లో 40; 4 ఫోర్లు, 1 సిక్స్), యస్తిక భాటియా (34 బంతుల్లో 26; 4 ఫోర్లు) రెండో వికెట్‌కు 54 పరుగులు జోడించారు. జట్టు స్కోరు 66 పరుగుల వద్ద యస్తిక నిష్క్రమించడంతో క్రీజులోకి వచ్చిన హర్మన్ మొదట కుదురుగా ఆడింది. తర్వాత దూకుడు పెంచింది. ఇక ఆఖర్లో చుక్కలు చూపించింది. 64 బంతుల్లో ఫిఫ్టీ (4 ఫోర్లు, 1 సిక్స్) పూర్తి చేసుకున్న హర్మన్ వంద బంతుల్లో సెంచరీ (12 ఫోర్లు, 1 సిక్స్) సాధించింది. ఆమె వన్డే కెరీర్‌లో ఇది ఐదో శతకం. తర్వాత 11 బంతుల్లోనే 43 పరుగులు ధనాధన్‌గా చేసింది. 6 ఫోర్లు, 3 సిక్సర్ల రూపంలోనే 42 పరుగులు వచ్చాయి. హర్లీన్ డియోల్ (72 బంతుల్లో 58; 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అండగా నిలిచింది. పూజ వస్త్రకర్ (18) తక్కువ స్కోరే చేయగా, దీప్తి శర్మ (9 బంతుల్లో 15 నాటౌట్; 2 ఫోర్లు) కెప్టెన్‌తో కలిసి అజేయంగా నిలిచింది. 334 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కడపటి వార్తలు అందేసమయానికి 32 ఓవర్లలో 7 వికెట్లకు 182 పరుగులు చేసింది.

చకచకా 3,000 పరుగులు... స్మృతి రికార్డు

స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వన్డే క్రికెట్‌లో వేగంగా 3,000 పరుగులు చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా రికార్డుల్లోకెక్కింది. ఓవరాల్‌గా భారత క్రికెటర్లలో ఆమె మూడో బ్యాటర్. ఈ జాబితాలో శిఖర్ ధావన్ ముందు వరుసలో ఉన్నాడు. అతను 72 ఇన్నింగ్స్‌ల్లో, కోహ్లి 75 ఇన్నింగ్స్‌ల్లో 3,000 క్లబ్‌లో చేరాడు. ఇతనికి ఒక్క ఇన్నింగ్స్ తేడాతో మంధాన 76వ ఇన్నింగ్స్‌లో రికార్డు చేరుకుంది. గత నెలలో ఐసీసీ ప్రకటించిన ఐదుగురు 'క్రికెట్ సూపర్‌స్టార్స్'లో మంధాన ఉంది. మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్‌ల తర్వాత భారత మహిళల్లో 3,000 పరుగుల మైలురాయిని దాటిన మూడో క్రికెటర్ మంధాన. ప్రత్యేకించి మహిళల్లో 22 మంది క్రికెటర్లు ఈ ఘనత సాధించగా... వేగంగా చేరుకున్న జాబితాలోనూ ఆమెది మూడో స్థానం కావడం మరో విశేషం. బెలిండా క్లార్క్ (ఆస్ట్రేలియా; 62 ఇన్నింగ్స్‌లు), మెగ్ లానింగ్ (ఆస్ట్రేలియా; 64 ఇన్నింగ్స్‌లు) భారత బ్యాటర్ కంటే చకచకా 3000 పరుగుల్ని పూర్తి చేశారు.

4 వన్డేల్లో భారత జట్టుకిది రెండో అత్యధిక స్కోరు. ఇప్పటివరకు సరిగ్గా 300 వన్డేలు ఆడిన టీమిండియా 300 పరుగులు స్కోరు దాటడం ఇది నాలుగోసారి. 2017లో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ అత్యధిక స్కోరు నమోదు చేసింది. ఆ మ్యాచ్‌లో టీమిండియా 2 వికెట్లకు 358 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు

భారత్ మహిళల ఇన్నింగ్స్: షఫాలీ వర్మ (బి) కేటీ క్రాస్ 8; స్మృతి మంధాన (ఎల్బీడబ్ల్యూ) (బి) ఎకిల్‌స్టోన్ 40; యస్తిక భాటియా (సి అండ్ బి) డీన్ 26; హర్మన్‌ప్రీత్ (నాటౌట్) 143; హర్లీన్ (సి) వ్యాట్ (బి) బెల్ 58; పూజ (సి) లాంబ్ (బి) ఫ్రేయా కెంప్ 18; దీప్తి శర్మ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 25; **మొత్తం (50 ఓవర్లలో 5 వికెట్లకు)** 333. **వికెట్ల పతనం:** 1-12, 2-66, 3-99, 4-212, 5-262. **బౌలింగ్:** లౌరెన్ బెల్ 10-0-79-1, క్రాస్ 10-0-68-1, కెంప్ 10-0- 82-1, డీన్ 10-0-39-1, ఎకిల్‌స్టోన్ 10-0-64-1.

నేడు ఉదయం 10 గంటల నుంచి...

జింఖానాలో భారత్, ఆస్ట్రేలియా టి20 మ్యాచ్ టికెట్ల విక్రయం



బుధవారం ఉదయం జింఖానాలో మ్యాచ్ టికెట్ల కోసం వచ్చిన అభిమానులు

సాక్షి, హైదరాబాద్: భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 25న ఉప్పల్ స్టేడియంలో జరిగే చివరి టి20 మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) 'ఆఫ్‌లైన్'లో అమ్మకానికి ఉంచింది. ఈ నెల 15న స్వల్ప సంఖ్యలో టికెట్లను 'పేటీఎం ఇన్‌సైడర్' యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో హెచ్‌సీఏ అందుబాటులోకి తీసుకురాగా, కొద్ది సేపటిలోనే అవి పూర్తిగా అమ్ముడుపోయాయి. దాంతో పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ నిరాశ చెందారు. ఈ నేపథ్యంలో అభిమానుల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుంటూ 'పేటీఎం ఇన్‌సైడర్'తో చర్చలు జరిపిన హెచ్‌సీఏ టికెట్లను నేరుగా కౌంటర్‌లో అమ్మాలని నిర్ణయించింది. నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో టికెట్ కౌంటర్ ఉంటుంది. ఒక వ్యక్తికి గరిష్టంగా రెండు టికెట్లు మాత్రమే ఇస్తారు. టికెట్లు కొనుగోలు చేసేందుకు వచ్చే అభిమానులు ఆధార్ కార్డు తీసుకురావాలి. అయితే టికెట్ల మొత్తం సంఖ్యతో పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో వేర్వేరుగా ఎన్ని టికెట్లు అందుబాటులో ఉంటాయనే విషయంలో మాత్రం హెచ్‌సీఏ ఎలాంటి స్పష్టతనివ్వలేదు.



బ్లాక్‌లో అమ్మితే చర్యలు: క్రీడా మంత్రి

భారత్, ఆస్ట్రేలియా టి20 మ్యాచ్ టికెట్ల అమ్మకాలకు సంబంధించి చోటు చేసుకుంటున్న గందరగోళంపై తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. 'క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇస్తేనే హెచ్‌సీఏ స్టేడియం కట్టుకుంది. ఇది తెలంగాణ ప్రజల కోట్ల విలువైన ఆస్తి. అలాంటప్పుడు రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదు. అభిమానుల ఉత్సాహాన్ని దెబ్బ తీయవద్దు. బ్లాక్‌లో టికెట్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే హెచ్‌సీఏను హెచ్చరించాం. దీనిపై అవసరమైతే విచారణ కూడా జరిపిస్తాం. అదే విధంగా బయటి వ్యక్తులు కూడా ఎవరైనా తనకు టికెట్లు కావాలంటూ బెదిరించినా చర్య తీసుకుంటాం' అని ఆయన స్పష్టం చేశారు.

గుజరాత్‌లో జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బృందానికి క్రీడా మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ బుధవారం కిట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 'శాట్స్' చైర్మన్ ఆల్లీపురం వెంకటేశ్వర రెడ్డితో పాటు ఒలింపిక్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ నెల 29 నుంచి అక్టోబర్ 12 వరకు జరిగే జాతీయ క్రీడల్లో తెలంగాణ నుంచి 230 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

తెలంగాణకు కాంస్య పతకం

జాతీయ క్రీడల మహిళల టీటీ టీమ్ ఈవెంట్‌లో మూడో స్థానం



వరుణి, శ్రీజ, నిఖత్, ప్రణీత, మోనిక (ఎడమ నుంచి)

సూరత్: అధికారికంగా జాతీయ క్రీడలు ఇంకా ప్రారంభంకాకముందే తెలంగాణ జట్టు పతకాల ఖాతా తెరిచింది. మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ ఈవెంట్‌లో జాతీయ సింగిల్స్ చాంపియన్ ఆకుల శ్రీజ, నిఖత్ బాను, వరుణి జైస్వాల్, గార్లపాటి ప్రణీత, మోనిక మనోహర్ సభ్యులుగా ఉన్న తెలంగాణ జట్టు కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. బుధవారం జరిగిన టీమ్ ఈవెంట్ సెమీఫైనల్స్‌లో తెలంగాణ 0-3తో పశ్చిమ బెంగాల్ చేతిలో... తమిళనాడు 1-3తో మహారాష్ట్ర చేతిలో ఓడిపోయి కాంస్య పతకాలు దక్కించుకున్నాయి. బెంగాల్‌తో జరిగిన సెమీఫైనల్స్‌లో తొలి మ్యాచ్‌లో వరుణి జైస్వాల్ 7-11, 11-13, 4-11తో సుతీర్థ ముఖర్జీ చేతిలో... రెండో మ్యాచ్‌లో ఆకుల శ్రీజ 9-11, 11-7, 11-13, 11-9, 12-14తో ఐహిక ముఖర్జీ చేతిలో... మూడో మ్యాచ్‌లో నిఖత్ బాను 10-12, 8-11, 4-11, 13-11, 9-11తో మౌమా దాస్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఫైనల్లో పశ్చిమ బెంగాల్ 3-1తో మహారాష్ట్రను ఓడించి స్వర్ణ పతకాన్ని సాధించగా, మహారాష్ట్ర రజతంతో సరిపెట్టుకుంది. పురుషుల టీమ్ ఈవెంట్‌లో స్నేహిత్, మొహమ్మద్ అలీ, అమన్, ఫారూఖీ, వరుణ్ శంకర్‌లతో కూడిన తెలంగాణ జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. పురుషుల టీమ్ ఈవెంట్ ఫైనల్లో ఆతిథ్య గుజరాత్ 3-0తో ఢిల్లీని ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జాతీయ క్రీడలు అధికారికంగా ఈనెల 29న ప్రారంభంకానున్నాయి. అయితే భారత టీటీ జట్లు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 9 వరకు చైనాలో జరగనున్న ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాల్సి ఉండటంతో జాతీయ క్రీడల నిర్వాహకులు టీటీ ఈవెంట్‌ను ముందస్తుగా నిర్వహిస్తున్నారు.

మార్పుల్లేకుండా ఆసియా కప్ టోర్నీకి...

- భారత టి20 మహిళల జట్టు ప్రకటన
- అక్టోబర్ 1న శ్రీలంకతో తొలి పోరు

న్యూఢిల్లీ: మహిళల ఆసియా కప్ టి20 టోర్నీలో పాల్గొనే భారత జట్టును సెలక్టర్లు ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ నాయకత్వంలో ఇటీవల ఇంగ్లండ్‌తో ఆడిన టి20 సిరీస్‌లో ఎలాంటి మార్పులు లేకుండా టీమ్‌ను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. అయితే 15 మందితో పాటు అదనంగా మరో ఇద్దరు ప్లేయర్లు తానియా భాటియా, సిమ్రన్ బహదూర్‌లకు స్టాండ్‌బైగా అవకాశం లభించింది. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో ఆడిన ఆంధ్ర క్రికెటర్ సబ్బినేని మేఘన తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఆసియా కప్ అక్టోబర్ 1 నుంచి 15 వరకు బంగ్లాదేశ్‌లో జరుగుతుంది. అక్టోబర్ 1న జరిగే తమ తొలి మ్యాచ్‌లో శ్రీలంకతో భారత మహిళల బృందం తలపడుతుంది.

భారత టి20 జట్టు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), దీప్తి శర్మ, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, సబ్బినేని మేఘన, రిచా ఘోష్, స్నేహ్ రాణా, హేమలత, మేఘనా సింగ్, రేణుక సింగ్, పూజ వస్త్రకర్, రాజేశ్వరి గైక్వాడ్, రాధా యాదవ్, కిరణ్ నవ్‌గిరే. **స్టాండ్‌బై:** తానియా భాటియా, సిమ్రన్ బహదూర్.

సినిమా

మాస్ జాతర



చిరంజీవి
సల్మాన్ ఖాన్

చిరంజీవి హీరోగా మోహన్ రాజా దర్శకత్వం వహించిన చిత్రం 'గాడ్ ఫాదర్'. ఈ సినిమాలో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ముఖ్య పాత్రలో నటించారు. కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్‌బీ చౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా అక్టోబర్ 5న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రం కోసం చిరంజీవి, సల్మాన్‌పై చిత్రీకరించిన 'తార్ మార్..' అనే మాస్ పాటను విడుదల చేశారు. తమన్ స్వరపరచిన ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా శ్రేయా ఘోషల్ పాడారు. ప్రభుదేవా నృత్యరీతులు సమకూర్చారు.

అంతకు ముందులా లేను.. అయినా తగ్గను!



గుర్రపు స్వారీ నేర్చుకుంటూ...



కాజల్

శరీరం సహకరించకపోయినా అనుకున్నది సాధించే విషయంలో రాజీ పడేదే లేదు అంటున్నారు కాజల్ అగర్వాల్. నాలుగు నెలల క్రితం ఆమె ఓ బాబుకి జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ షూటింగ్స్‌లో జాయిన్ అయ్యేందుకు కాజల్ సమాయత్తమవుతున్నారు. అయితే 'శారీరకంగా అంతకు ముందులా లేను... ఎనర్జీ లెవల్స్ కాస్త తగ్గినట్లుగా అనిపిస్తోంది. అయినా తగ్గను' అని పేర్కొన్నారు కాజల్. బ్రేక్ తర్వాత ఆమె 'ఇండియన్ 2' షూట్‌లో పాల్గొననున్నారు. ఈ సినిమా కోసం ప్రస్తుతం గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రసవానంతరం తనలో వచ్చిన శారీరక మార్పు గురించి సోషల్ మీడియాలో కాజల్ చేసిన పోస్ట్ సారాంశం ఇలా.....

''ప్రసవానంతరం నాలుగు నెలల తర్వాత మళ్లీ నా వర్క్ స్టార్ట్ చేసినందుకు చాలా ఉత్సాహంగా ఉంది. కానీ మొదట్నుంచి మళ్లీ మొదలుపెట్టానా? అనే భావన కలిగింది. ప్రసవానికి ముందు ఉన్నట్లుగా నా శరీరం ఇప్పుడు నాకు సహకరించడం లేదు. బిడ్డకు జన్మనివ్వక ముందు లొకేషన్స్‌లో ఎంతో వర్క్ చేసి, ఆ తర్వాత వ్యాయామం కూడా చేసేదాన్ని. కానీ తల్లయ్యాక ఒకప్పుడు ఉన్న నా ఎనర్జీ స్థాయిని అందుకోవడం కష్టంగా ఉంది. ఇక గుర్రపు స్వారీ చేయడం అనేది నాకో పెద్ద టాస్క్‌గా అనిపిస్తోంది. అయినా పట్టుదలగా నేర్చుకుంటున్నాను. ఇంతకుముందు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేటప్పుడు నా శరీరం నా మాట వినేది. పరిస్థితుల ప్రభావం వల్ల మన శరీరం మారొచ్చు కానీ మన ఆత్మవిశ్వాసం తగ్గకూడదు. నన్ను నేను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నాను'' అని చెప్పుకొచ్చారు కాజల్ అగర్వాల్.

ఓరి దేవుడా!



వెంకటేశ్

విశ్వక్ సేన్ హీరోగా, మిథిలా పాల్కర్, ఆశాభట్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఓరి దేవుడా'. అశ్వత్ మారి ముత్తు దర్శకత్వం వహించారు. పీవీపీ సినిమాపై ప్రసాద్ వి. పొట్లూరి నిర్మించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది. ఈ చిత్రంలో హీరో వెంకటేష్ దేవుడు పాత్రలో నటిస్తున్నారంటూ వార్తలు వినిపించాయి. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించి, వెంకటేశ్ గ్లింప్స్‌ని రిలీజ్ చేసింది. అంతేకాదు.. దీపావళి సందర్భంగా అక్టోబర్ 21న 'ఓరి దేవుడా' సినిమాని రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. గ్లింప్స్‌ను గమనిస్తే.. కూల్, స్టైలిష్ దేవుడిలా వెంకటేష్ కనిపిస్తారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, కెమెరా: విదు అయ్యన్న.

కొంత బ్రేక్ తర్వాత...



విజయ్ భాస్కర్, రామకృష్ణ

'స్వయంవరం, నువ్వే కావాలి, నువ్వు నాకు నచ్చావ్, మన్మథుడు, మల్లీశ్వరి' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు కె. విజయ్ భాస్కర్ కొంత విరామం తర్వాత మెగాఫోన్ పడుతున్నారు. ఆయన దర్శకత్వంలో రానున్న 13వ చిత్రాన్ని ఎస్ఆర్‌కే ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌పై పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ నిర్మించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన నూతన కార్యాలయ ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. నటి, నిర్మాత జీవితా రాజశేఖర్, 'కార్తికేయ' నిర్మాత బొగ్గరం వెంకట శ్రీనివాస్, ప్రొడ్యూసర్ వంకాయలపాటి మురళీకృష్ణ పాల్గొని రామకృష్ణకి శుభాకాంక్షలు తెలిపారు. ''విజయదశమి రోజున షూటింగ్ ప్రారంభిస్తాం. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు దసరా నాడే ప్రకటిస్తాం'' అని రామకృష్ణ అన్నారు.

ట్రైలర్ చాలా నచ్చింది

- అనిల్ రావిపూడి



మహతి స్వర సాగర్, అనిల్ రావిపూడి, అనీష్ కృష్ణ, నాగశౌర్య, షిర్లే, ఉషా ముల్పూరి

''కృష్ణ వ్రింద విహారి' రెండున్నరేళ్ల ప్రయాణం. కోవిడ్ కారణంగా చాలా ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పటికీ ఈ సినిమా నిర్మాతలైన మా అమ్మానాన్న ధైర్యంగా నిలబడి సినిమాని గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. ఇలాంటి అమ్మానాన్నకు కొడుకుని కావడం నా అదృష్టం'' అని నాగశౌర్య అన్నారు. అనీష్ ఆర్. కృష్ణ దర్శకత్వంలో నాగశౌర్య, షిర్లే సేథియా జంటగా నటించిన చిత్రం 'కృష్ణ వ్రింద విహారి'. శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఉషా ముల్పూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకకి ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ– ''ఈ సినిమా ట్రైలర్ చాలా నచ్చింది. ఫ్యామిలీ అంతా కలిసి చూసి నవ్వుకునేలా ఉంది. ఈ సినిమా శౌర్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ అవుతుంది'' అన్నారు. నాగశౌర్య మాట్లాడుతూ– ''అనీష్ కృష్ణ నాకో మంచి సినిమా ఇవ్వబోతున్నారనే నమ్మకం ఉంది. ఈ సినిమా చాలా బాగా వచ్చింది.. ఫలితం ఏదైనా శిరస్సు వంచి తీసుకుంటా.. మీ (ప్రేక్షకుల) నమ్మకం పోగొట్టుకోను'' అన్నారు. ''ఈ సినిమాని నాగశౌర్యగారు బలంగా నమ్మారు కాబట్టే పాదయాత్ర చేశారు'' అన్నారు అనీష్ ఆర్. కృష్ణ.

సభకు సంగీతం



షణ్ముగం, రవి బస్రూర్

'కేజీఎఫ్' ఫేమ్ సంగీతదర్శకుడు రవి బస్రూర్ వరుసగా సినిమాలు కమిట్ అవుతున్నారు. తాజాగా 'శాసన సభ' చిత్రానికి సంగీతదర్శకుడిగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇంద్రసేన, ఐశ్వర్యా రాజ్ జంటగా రాజేంద్ర ప్రసాద్, సోనియా అగర్వాల్, పృథ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం ఇది. వేణు మడికంటి దర్శకత్వంలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని నిర్మించారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రూపొందిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా షణ్ముగం సాప్పని మాట్లాడుతూ–''పొలిటికల్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన చిత్రమిది. యూనివర్సల్ కథాంశంతో నిర్మించిన ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ అందించిన సంగీతం, నేపథ్య సంగీతం మెయిన్ పిల్లర్‌గా ఉంటాయి. 'కేజీఎఫ్-2' తర్వాత తెలుగులో ఆయన్నుంచి వస్తున్న చిత్రమిది. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం'' అన్నారు.

ఆయనతో సినిమా నా డ్రీమ్



శ్రీ సింహా

''సర్వైవల్ థ్రిల్లర్స్ హాలీవుడ్, బాలీవుడ్‌లో వచ్చినప్పుడు మనం ఎంజాయ్ చేస్తుంటాం. ఈ తరహా జానర్ సినిమా తెలుగులో కూడా వస్తే బాగుంటుందనే ఫీలింగ్‌తో 'దొంగలున్నారు జాగ్రత్త' సినిమా చేశాం. ఈ చిత్రం ప్రేక్షకులకు బాగా నచ్చుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు శ్రీ సింహా. సతీష్ త్రిపుర దర్శకుడిగా పరిచయం అవుతూ శ్రీ సింహా కోడూరి, ప్రీతి అస్రాని హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'దొంగలున్నారు జాగ్రత్త'. డి. సురేష్‌బాబు, సునీత తాటి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 23న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా బుధవారం విలేకర్ల సమావేశంలో శ్రీ సింహా చెప్పిన విశేషాలు.

- కథ చాలా గ్రిప్పింగ్‌గా అనిపించడంతో విన్న వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నాను. సినిమా నిడివి కూడా రెండు గంటలలోపే ఉంటుంది. ఓ దొంగ తన తప్పులను తాను ఎలా తెలుసుకున్నాడు? అనే అంశాలను దర్శకుడు ఈ సినిమాలో అద్భుతంగా చూపించాడు. రెగ్యులర్ లొకేషన్స్‌లో అయితే వీలైన విధంగా కెమెరాలు పెట్టొచ్చు. కానీ సినిమా ఎక్కువ భాగం కారులోనే ఉంటుంది. ఇందుకు తగ్గట్లుగా షూటింగ్ చేసేందుకు కొన్ని వర్క్ షాప్స్ చేశాం. కెమెరామేన్ యశ్వంత్ అద్భుతంగా షూట్ చేశారు. సతీష్ బ్రిలియంట్ డైరెక్టర్. చెప్పింది చెప్పినట్లు తీశారు. సర్వైవల్ థ్రిల్లర్ కాబట్టి బ్యాగ్రౌండ్ స్కోర్‌కు మంచి స్కోప్ ఉంది. మా అన్నయ్య కాలభైరవ మంచి మ్యూజిక్ ఇచ్చారు.
- రాజమౌళిగారితో సినిమా చేయాలన్నది నా డ్రీమ్. ప్రస్తుతం నా స్థాయి ఏంటో నాకు తెలుసు. ఆయనతో సినిమా చేయాలని ఇప్పుడే ఆశించడం లేదు. నా తర్వాతి చిత్రం 'భాగ్ సాలే' పూర్తయింది. 'ఉస్తాద్' షూటింగ్ జరుగుతోంది.

బెదురులంకలో డ్రామెడీ



కార్తికేయ

కార్తికేయ, నేహా శెట్టి జంటగా క్లాక్స్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాకు 'బెదురులంక 2012' అనే టైటిల్ ఖరారు చేశారు. సి. యువరాజ్ సమర్పణలో ముప్పానేని రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బుధవారం (సెప్టెంబరు 21) కార్తికేయ బర్త్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ – ''డ్రామెడీ (డ్రామా, కామెడీ) జానర్ చిత్రం ఇది. సొసైటీకి నచ్చినట్లు జీవించడం రైటా? మనసుకు నచ్చినట్లా అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందించాం. మనసుకు నచ్చినట్లు జీవించే పాత్రను కార్తికేయ చేశారు'' అన్నారు. ''మణిశర్మగారు అద్భుతమైన బాణీలు అందించారు. 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిగారు మా చిత్రం కోసం ఓ పాట రాయడం జరిగింది'' అన్నారు నిర్మాత రవీంద్ర. ఈ చిత్రానికి కెమెరా: సాయిప్రకాష్ ఉమ్మడిసింగు, సహనిర్మాతలు: అవనీంద్ర ఉపద్రష్ట, వికాస్ గున్నల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దుర్గారావు గుండా.

స్టాక్‌ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▼	నిఫ్టీ ▼
263	98
59,457	17,718

విదేశీ సూచీలు

నాస్‌డాక్	11,494	▲	69
డోజోన్స్	30,843	▲	137
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,238	▲	45
డాక్స్	12,767	▲	96
షాంఘై	3,117	▼	5
నిక్కీ	27,313	▼	375

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

ఫెడ్‌ భారీ 'వడ్డీ'ంపు

ఫండ్స్‌ రేటు 0.75 శాతం పెంపు



న్యూయార్క్‌: ధరల అదుపే లక్ష్యంగా యూఎస్‌ కేంద్ర బ్యాంకు ఫెడరల్‌ రిజర్వ్‌ మరోసారి వడ్డీ రేటును 0.75 శాతంమేర పెంచింది. దీంతో ఫెడ్‌ ఫండ్స్‌ రేట్లు 3–3.25 శాతానికి ఎగశాయి. వెరసి వరుసగా మూడోసారి రేట్లను పెంచింది. గత నాలుగు దశాబ్దాల గరిష్టానికి చేరిన ద్రవ్యోల్బణ కట్టడికే ఫెడరల్‌ ఓపెన్‌ మార్కెట్‌ కమిటీ(ఎఫ్‌ఓఎంసీ) ప్రాధాన్యత ఇచ్చినట్లు ఫెడ్‌ చైర్మన్‌ జెరోమీ పావెల్‌ పేర్కొన్నారు. కాగా.. కరోనా మహమ్మారి కాలంలో 9 ట్రిలియన్‌ డాలర్లకు చేరిన బ్యాలెన్స్‌షీట్‌ను తగ్గించేందుకు ఫెడ్‌ ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు జూన్‌ నుంచి నెలకు 95 బిలియన్‌ డాలర్ల విలువైన బాండ్లను రోలాఫ్‌ చేయడం ద్వారా లిక్విడిటీలో కోత పెడుతోంది. ఈ నేపథ్యంలో డాలరు ఇండెక్స్‌ 110ను అధిగమించగా.. ట్రెజరీ ఈల్డ్స్‌ 3.56 శాతాన్ని తాకాయి. అయితే 2022 జనవరి–మార్చిలో 1.6 శాతం క్షీణించిన యూఎస్‌ జీడీపీ ఏప్రిల్‌–జూన్‌లోనూ 0.6 శాతం నీరసించింది. దీంతో ఆర్థిక మాంద్య భయాలు తలెత్తినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

బులియన్‌ రూ.లలో

ముంబై			
బంగారం (99.9 స్వచ్ఛత)	49,606	▲	238
బంగారం (99.5 స్వచ్ఛత)	49,407	▲	237
వెండి (కిలో)	56,667	▲	313

కోడిగుడ్లు (హోల్‌సేల్‌-నెక్‌ / 100కు రూ.లలో)

22-9-2022	
విశాఖ	430–00
చిత్తూరు	443–00
ఈస్ట్, వెస్ట్‌ గోదావరి	430–00
విజయవాడ	430–00
రిటైల్‌ ధర (డజను)	66.00
21-9-2022 ఫామ్‌ ధర...	
హైదరాబాద్‌	398–00
వరంగల్‌	400–00
రిటైల్‌ ధర	4.60

హురూన్‌ జాబితాలో 19 ఏళ్ల వ్యాపారవేత్త

హైదరాబాద్, బిజినెస్‌ బ్యూరో: ఐఐఎఫ్‌ఎల్‌ వెల్త్‌ హురూన్‌ ఇండియా సంపన్నుల జాబితా–2022లో రూ.10,94,400 కోట్ల సంపదతో గౌతమ్‌ అదానీ, కుటుంబం తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ.7,94,700 కోట్లతో ముకేశ్‌ అంబానీ, కుటుంబం రెండవ స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాలను వరుసగా రూ.2,05,400 కోట్లతో సైరస్‌ ఎస్‌ పూనావాలా కుటుంబం (సీరమ్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ ఇండియా), రూ.1,85,800 కోట్లతో శివ్‌ నాడార్‌ కుటుంబం (హెచ్‌సీఎల్‌), రూ.1,75,100 కోట్లతో రాధాకిషన్‌ దమానీ, కుటుంబం (అవెన్యూ సూపర్‌మార్ట్స్‌) దక్కించుకుంది. రూ.1,000 కోట్లకుపైగా సంపద కలిగిన వ్యాపారవేత్తలతో ఈ జాబితా తయారైంది. ఇందులో దేశవ్యాప్తంగా 1,103 మంది చోటు సంపాదించారు. గతేడాదితో పోలిస్తే 96 మంది కొత్తగా చేరారు. లిస్టులో స్థానం పొందిన వ్యాపారవేత్తల మొత్తం సంపద రూ.100 లక్షల కోట్లకు చేరుకుంది. 19 ఏళ్ల యువ వ్యాపారవేత్త, జెప్టో ఫౌండర్‌ కైవల్య వోరా జాబితాలో ఉన్నవారిలో పిన్న వయస్కుడు.

తెలుగు రాష్ట్రాల నుంచి..

జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి 78 మంది చోటు సంపాదించారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. రూ.56,200 కోట్ల సంపదతో మురళి దివీ, కుటుంబం (దివీస్‌ ల్యాబొరేటరీస్‌) మొదటి స్థానంలో ఉంది. రూ.39,200 కోట్లతో బి.పార్థ సారధి రెడ్డి, కుటుంబం (హెటిరో ల్యాబ్స్‌) రెండవ స్థానం కైవసం చేసుకుంది. రూ.16,000 కోట్లతో ఎం.సత్యనారాయణ రెడ్డి కుటుంబం (ఎంఎస్‌ఎన్‌ ల్యాబొరేటరీస్‌), రూ.15,000 కోట్లతో జి.అమరేందర్‌ రెడ్డి, కుటుంబం (జీఏఆర్‌), రూ.13,300 కోట్లతో రామేశ్వర్‌రావు జూపల్లి కుటుంబం (మై హోమ్‌ ఇండస్ట్రీస్‌) వరుసగా ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రూ.12,600 కోట్లతో పి.పిచ్చిరెడ్డి (మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌) ఆరవ స్థానం, రూ.12,100 కోట్లతో పి.వి.కృష్ణారెడ్డి (మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌) ఏడవ స్థానం, రూ.11,300 కోట్లతో కె.సతీష్‌ రెడ్డి, కుటుంబం (డాక్టర్‌ రెడ్డీస్‌) ఎనిమిదవ స్థానం, రూ.9,000 కోట్లతో వెంకటేశ్వర్లు జాస్తిని కుటుంబం (సువెన్‌ ఫార్మా) తొమ్మిదవ స్థానం, రూ.8,700 కోట్లతో మహిమ దాట్ల కుటుంబం (బయాలాజికల్‌–ఇ) 10వ స్థానంలో నిలిచారు.

ఎయిరిండియా చెంతకు రెండు ఎయిర్‌లైన్స్‌!

ముంబై: విమాన సర్వీసుల వ్యాపార విభాగాన్ని కన్సాలిడేట్‌ చేయడంపై టాటా గ్రూప్‌ దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఎయిరిండియా కిందికి ఎయిర్‌ఏషియా ఇండియా, విస్తారలను తీసుకురావడంపై కసరత్తు చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికోసం ఆపరేషన్స్‌ విభాగం డైరెక్టర్‌ ఆర్‌ఎస్‌ సంధూ సారథ్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించాయి.



ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్‌ఏషియా ఇండియా అలాగే ఎయిరిండియా, విస్తార కార్యకలాపాల మధ్య సారూప్యతలను ఈ టీమ్‌ మదింపు చేయనున్నట్లు తెలిపాయి. ఏడాది వ్యవధిలో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్‌ఏషియా ఇండియాను కన్సాలిడేట్‌ చేయాలని, 2024 నాటికి మొత్తం విమాన సేవల వ్యాపారాన్ని ఎయిరిండియా గొడుగు కిందికి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

మార్కెట్లకు యుద్ధ భయం

- రెండు రోజుల లాభాలకు బ్రేక్‌
- సెన్సెక్స్‌ 263 పాయింట్లు డౌన్‌
- 59,457 వద్ద ముగిసిన ఇండెక్స్‌
- 98 పాయింట్ల నష్టంతో 17,718కు నిఫ్టీ
- తొలుత 80కు నీరసించిన రూపాయి



ముంబై: ఓవైపు యూఎస్‌ కేంద్ర బ్యాంకు వడ్డీ పెంపు ఆందోళనలు కొనసాగుతుంటే.. మరోపక్క తాజాగా తలెత్తిన రష్యా– ఉక్రెయిన్‌ యుద్ధ తీవ్రత భయాలు సెంటిమెంటును దెబ్బతీశాయి. దీంతో ఇన్వెస్టర్లు అమ్మకాలవైపు మొగ్గారు. వెరసి రెండు రోజుల స్టాక్‌ మార్కెట్‌ లాభాలకు బ్రేక్‌ పడింది. సెన్సెక్స్‌ 263 పాయింట్లు క్షీణించి 59,457 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 98 పాయింట్ల నష్టంతో 17,718 వద్ద నిలిచింది. ధరల అదుపునకే అధిక ప్రాధాన్యమిస్తున్న ఫెడరల్‌ రిజర్వ్‌ గురువారం ప్రకటించనున్న పాలసీ సమీక్షలో 0.75 శాతం వడ్డీ రేటును పెంచవచ్చన్న అంచనాలు అమ్మకాలకు కారణమైనట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ ప్రభావంతో ఆరు ప్రధాన కరెన్సీలతో మారకంలో డాలరు 110.5కు బలపడగా.. దేశీయంగా రూపాయి ఇంట్రాడేలో మళ్లీ 80 స్థాయికి బలహీనపడింది. 22 పైసలు కోల్పోయి 79.96 వద్ద నిలిచింది. ఈ నేపథ్యంలో తొలుత సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు తదుపరి నేలచూపులకే పరిమితమయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్‌ 59,799– 59,275 పాయింట్ల మధ్య ఆటుపోట్లు చవిచూసింది.

ఎన్‌ఎస్‌ఈలో ఎఫ్‌ఎంసీజీ(1.2 శాతం) మినహా అన్ని రంగాలూ వెనకడుగు వేశాయి. ప్రధానంగా మెటల్, ఫార్మా, రియల్టీ, ఆయిల్‌ అండ్‌ గ్యాస్‌ 2–1 శాతం మధ్య డీలా పడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో శ్రీసిమెంట్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్, ఇండస్‌ఇండ్, అల్ట్రాటెక్, సిప్లా, హిండాల్కో, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, ఎల్‌అండ్‌టీ, డాక్టర్‌ రెడ్డీస్, దివీస్‌ 6–1.5 శాతం మధ్య పతనమయ్యాయి. అయితే బ్రిటానియా, హెచ్‌యూఎల్, ఐటీసీ, అపోలో హాస్పిటల్స్, బజాజ్‌ ఫైనాన్స్, కోల్‌ ఇండియా 3–0.6 శాతం మధ్య పుంజుకున్నాయి.

'సోలార్‌'కు రెండో విడత పీఎల్‌ఐ

- రూ.19,500 కోట్లను ప్రకటించిన ప్రభుత్వం
- ఏటా రూ.1.4 లక్షల కోట్లు ఆదా
- కేంద్ర విద్యుత్‌ మంత్రి ఆర్‌కే సింగ్‌



న్యూఢిల్లీ: అధిక సామర్థ్యాలు కలిగిన సోలార్‌ పీవీ మాడ్యూళ్ల తయారీని ప్రోత్సహించేందుకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్‌ఐ స్కీమ్‌) కింద మరో రూ.19,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీని ద్వారా 65 గిగావాట్ల అధిక సామర్థ్యం కలిగిన సోలార్‌ మాడ్యూళ్ల తయారీ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నది కేంద్ర సర్కారు లక్ష్యంగా ఉంది. ప్రధాని మోదీ అధ్యక్షతన గల కేంద్ర కేబినెట్‌ బుధవారం ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంది. పునరుత్పాదక ఇంధన వనరులకు మన దేశం పెద్ద పీట వేస్తుండడం తెలిసిందే. మన దేశ సౌర ఇంధన రంగానికి కావాల్సిన ఎక్విప్‌మెంట్‌ కోసం ఇప్పుడు అధిక శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉన్నాం. దీంతో దేశీ అవసరాలను తీర్చే లక్ష్యంతో కేంద్రం మొదటి విడత రూ.4,500 కోట్ల ప్రోత్సాహకాలను సోలార్‌ మాడ్యూళ్ల తయారీకి ప్రకటించింది. ఇప్పుడు దేశీ అవసరాలతోపాటు.. దేశం నుంచి ఎగుమతులు పెంచే లక్ష్యంతో రెండో విడత కింద రూ.19,500 కోట్లను ప్రకటించింది. ఈ ప్రోత్సాహకాల వల్ల రూ.94,000 కోట్ల పెట్టుబడులు వస్తాయని, ప్రత్యక్షంగా 1.95 లక్షల మందికి, పరోక్షంగా 7.8 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నది అంచనా వేస్తోంది.

భారీగా ఆదా..: తాజా ప్రోత్సాహకాలతో ఏటా రూ.1.4లక్షల కోట్ల విదేశీ మారకాన్ని ఆదా చేయవచ్చని కేంద్ర విద్యుత్‌ శాఖ మంత్రి ఆర్‌కే సింగ్‌ మీడియాతో అన్నారు. ఎగుమతుల రూపంలో పెద్ద ఎత్తున విదేశీ నిధులు వస్తాయన్నారు. ఉచిత విద్యుత్‌ అంశంపై మీడియా నుంచి ఎదురైన ప్రశ్నకు సింగ్‌ స్పందించారు. కావాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్యుత్‌ ఇచ్చి, బడ్జెట్‌ నుంచి చెల్లించొచ్చన్నారు. కానీ, చాలా రాష్ట్రాల బడ్జెట్‌లో ఇందుకు నిధుల్లేవంటూ, అవి రుణాలు తీసుకొని ఉచిత విద్యుత్‌ ఇస్తున్నాయన్నారు. ఈ భారం తదుపరి తరాలపై పడుతుందన్నారు.

రవాణా రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలు

నేషనల్‌ లాజిస్టిక్స్‌ విధానానికి ఆమోదం

న్యూఢిల్లీ: రవాణా రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలు నెలకొల్పడం, దేశీయంగా ఈ రంగానికి సంబంధించి వ్యయాలు తగ్గింపు లక్ష్యంగా రూపొందించిన నేషనల్‌ లాజిస్టిక్స్‌ పాలసీకి కేంద్రం కేబినెట్‌ మంగళవారం ఆమోదముద్ర వేసింది. దేశమంతటా ఎటువంటి ప్రతికూలతలూ లేకుండా సరకు రవాణాకూ తాజా పాలసీ వీలు కల్పిస్తుంది. పాలసీని గత వారం ప్రధాన నరేంద్రమోదీ ఆవిష్కరిస్తూ, "ప్రస్తుతం జీడీపీ అంకెలతో పోల్చితే 13–14 శాతం ఉన్న లాజిస్టిక్స్‌ వ్యయాలను వీలైనంత త్వరగా సింగిల్‌ డిజిట్‌కు తీసుకురావాలని మనమందరం లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ఉద్ఘాటించారు.



సెమీకండక్టర్‌ పీఎల్‌ఐలో మార్పులు

సెమీకండక్టర్‌ ఉత్పాదక ఆధారిత ప్రోత్సాహక (పీఎల్‌ఐ) స్కీమ్‌లో ప్రధాన మార్పులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. టెక్నాలజీ నెట్‌వర్క్‌ చైన్‌లో చిప్‌ ఫ్యాబ్‌లకు సంబంధించి ప్రాజెక్టు వ్యయాల్లో 50 శాతం ప్రోత్సాహకాలను అందించాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అనురాగ్‌ ఠాకూర్‌ తెలిపారు. సెమీకండక్టర్‌ స్కీమ్‌ మరింత పటిష్టవంతం లక్ష్యంగా తాజా మార్పులు జరిగినట్లు వెల్లడించారు. భారత్‌లో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీ వ్యవస్థ అభివృద్ధి కోసం రూ.76,000 కోట్ల విలువైన పీఎల్‌ఐ పథకాన్ని గత ఏడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది.

విప్రోలో 300 మంది మూన్‌లైటింగ్‌ ఉద్యోగుల తొలగింపు

చైర్మన్‌ రిషద్‌ ప్రేమ్‌జీ వెల్లడి



న్యూఢిల్లీ: ఐటీ రంగంలో కొందరు ఉద్యోగులు రెండు చోట్ల ఉద్యోగాలు చేస్తుండటంపై (మూన్‌లైటింగ్‌) వివాదం కొనసాగుతోంది. ఇలా చేస్తున్న 300 మంది ఉద్యోగులను తొలగించినట్లు ఐటీ దిగ్గజం విప్రో చైర్మన్‌ రిషద్‌ ప్రేమ్‌జీ వెల్లడించారు. తమ కంపెనీలో పనిచేస్తూనే మరో పోటీ సంస్థకు కూడా పని చేసే ఉద్యోగులను ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆలిండియా మేనేజ్‌మెంట్‌ అసోసియేషన్‌ (ఏఐఎంఏ) కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాలు తెలిపారు. మూన్‌లైటింగ్‌ చేయడమనేది నైతిక విలువలు, సమగ్రతను ఉల్లంఘించడమేనని ప్రేమ్‌జీ వ్యాఖ్యానించారు. మూన్‌లైటింగ్‌ అంటే మోసమేనంటూ రిషద్‌ ప్రేమ్‌జీ గతంలోనే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఇన్ఫోసిస్‌ కూడా రెండు చోట్ల ఉద్యోగాలు చేస్తే తొలగిస్తామంటూ హెచ్చరించింది. ఐబీఎం ఇండియా సైతం ఇది అనైతికమని వ్యాఖ్యానించింది. అయితే, కాలాన్ని బట్టి పని విషయంలో కంపెనీలు మారాల్సి ఉంటుందంటూ టెక్‌ మహీంద్రా సీఈవో సీపీ గుర్నానీ దీనికి అనుకూలంగా వ్యాఖ్యానించారు.

కాగ్‌ లెక్కలు.. కాకి లెక్కలా?

▶ మొదటి పేజీ తరువాయి

తెలియజేయాల్సిన బాధ్యత తమపై ఉందని బుధవారం ఆయన అసెంబ్లీలో పేర్కొన్నారు. ఆ వివరాలివీ..

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ రేటింగ్‌ సంస్థ క్రిసిల్‌ పేర్కొన్నట్లు ఈనాడు తప్పుడు కథనాలు రాసింది. క్రిసిల్‌ జూలై, ఆగస్టు నివేదికలు పరిశీలిస్తే అందులో ఎక్కడా రాష్ట్రం గురించి ప్రత్యేకంగా ఏమీ రాయలేదు. ఆగస్టు నివేదికలో ఏపీ గురించి ఒక్క ముక్క లేదు. జూలై నివేదికలో కోవిడ్‌ ప్రభావం గురించి వివరిస్తూ అన్ని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను ప్రస్తావించారు. రాష్ట్రం 15వ ఆర్థిక సంఘం నిబంధనలకు లోబడే అప్పులు చేస్తోందని ఎకనమిక్‌ పాలసీ రీసెర్చ్‌ నిపుణులు స్పష్టం చేశారు.
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ అతి తక్కువ రేటుకు అప్పు చేస్తోంది. రెవెన్యూ ఖర్చులో 70 శాతం ఏదో ఒక రూపంలో అభివృద్ధిపైనే వెచ్చిస్తోంది. అప్పు చేసినా దాన్ని తట్టుకునే సామర్థ్యం ఉంది. 2018–19లో టీడీపీ దిగిపోయే నాటికి ద్రవ్యలోటు 4.06 శాతంగా ఉంటే మేం 2.1 శాతానికి తగ్గించాం. దేశంలో చాలా రాష్ట్రాల ద్రవ్యలోటు పెరిగితే మన రాష్ట్రంలో తగ్గింది. 2018–19లో రాష్ట్ర ద్రవ్యలోటు రూ.35,466కోట్లుగా ఉంటే దాన్ని రూ.25,195 కోట్లు తగ్గించాం.
- సీఎం జగన్‌ 2019 మే నాటికి రూ.2,69,462 కోట్లు అప్పు ఉందని స్పష్టంగా చెబితే ఈనాడు మాత్రం మార్చి నాటికి ఉన్న అప్పు రూ.2,57,509 కోట్లు తీసుకొని సీఎంవి తప్పుడు గణాంకాలు అంటూ అసత్య కథనాన్ని రాసింది. ఆపద్ధర్మ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు ఏప్రిల్, మే నెలల్లో ఏకంగా రూ.7,346 కోట్లు అప్పులు చేసిన సంగతి దాచేసింది. ఎన్నికల ముందు పసుపు కుంకుమ కోసం ఒకే రోజు రూ.5,000 కోట్లు అప్పు తీసుకున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు దిగిపోతూ 2019 మార్చి చివరి నాటికి రూ.40,172 కోట్లు బిల్లులు పెండింగ్‌ పెడితే ఆ మొత్తాన్ని రూ.21,673 కోట్లకు మా ప్రభుత్వం తగ్గించింది.
- గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడంతోపాటు అనేక ప్రాజెక్టులు, గ్రాంట్‌లను తెస్తుంటే అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ ఆర్థిక మంత్రి అంటూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చే విధంగా రాతలు రాస్తున్నారు. గత ప్రభుత్వం అనుమతికి మించి రూ.16,418 కోట్ల అప్పుచేస్తే వాటిని ఇప్పుడు సరిదిద్దుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం ఏపీకి రూ.6,400 కోట్ల విద్యుత్‌ బకాయిలను వెంటనే చెల్లించాలన్న ఆదేశాలతోపాటు 900 కి.మీ జాతీయ రహదారులు, రెండు ఐడీటీఆర్‌లు, రూ.33,500 కోట్ల గ్రాంట్లు, హైదరాబాద్‌–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను సాధించాం. గత సర్కారు నిర్ణయంతో రస్‌ అల్‌ ఖైమా ఇన్వెస్ట్‌మెంట్‌ అథారిటీ రూ.1200 కోట్ల పెనాల్టీ వేస్తే దాన్ని లండన్‌ కోర్టులో గెలిచాం. సభను, కాగ్‌ ప్రతిష్టను దిగజార్చేలా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు కథనాలు రాస్తున్నాయి. వీటిపై తీసుకోవాల్సిన చర్యలపై సభ ఒక నిర్ణయం తీసుకోవాలి.

కష్టకాలంలో కంటికి రెప్పలా!


కోవిడ్‌ వేళ ప్రజల చేతికి నగదు అందించి ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: కోవిడ్‌ మహమ్మారి ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై చాలా స్పష్టంగా కనిపిస్తోందని, లాక్‌డౌన్‌ కాలంలో వ్యవసాయం మినహా దాదాపు అన్ని కార్యకలాపాలు నిలిచిపోయాయని కంప్ట్రోలర్‌ అండ్‌ ఆడిటర్‌ జనరల్‌ (కాగ్‌) నివేదిక వెల్లడించింది. అయితే కోవిడ్‌ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలను ఆదుకుందని తెలిపింది. 2020 – 21 ఆర్థిక ఏడాదిలో ఏప్రిల్‌లో 6.60 శాతం, మే నెలలో 17.85 శాతం మేర రెవెన్యూ రాబడులు తగ్గిపోయినప్పటికీ అదే సమయంలో మచ్చుకు 8 పథకాల ద్వారా రూ.16,410.12 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సాయం అందించిందని పేర్కొంది. 2020–21లో జాతీయ వృద్ధి తిరోగమనంలో ఉండగా ఏపీ మాత్రం 1.58 శాతం వృద్ధి సాధించినట్లు నివేదిక తెలిపింది. 2020–21లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కాగ్‌ నివేదికను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ బుధవారం శాసన సభకు సమర్పించారు. కాగ్‌ నివేదికలో ముఖ్యాంశాలు ఇవీ...

- ▲ కోవిడ్‌ ప్రభావం తీవ్రంగా ఉన్న 2020–21లో ఆంధ్రప్రదేశ్‌ రూ.9,86,611 కోట్ల జీఎస్‌డీపీని నమోదు చేసింది. గతంలో రాష్ట్రం ఏటా పది శాతానికి పైగా వృద్ధి రేటు సాధించగా కోవిడ్‌ కారణంగా 2020–21లో మాత్రం 1.58 శాతం వృద్ధి రేటు నమోదైంది.
- ▲ కోవిడ్‌తో ఆర్థిక సంక్షోభం వల్ల వ్యవసాయం మినహా మిగిలిన రంగాలు దెబ్బతిన్నాయి. గతంతో పోలిస్తే 2020–21లో నెలవారీ రెవెన్యూ రాబడులు తగ్గిపోయి వ్యయం పెరిగింది.
- ▲ రాష్ట్ర రెవెన్యూ రాబడులు 2020 ఏప్రిల్‌లో 6.60 శాతం, మే నెలలో 17.85 శాతం తగ్గాయి. పాక్షిక లాక్‌డౌన్‌ అమల్లో ఉన్న జూన్, జూలై, అక్టోబర్‌లో మాత్రం పన్ను బదిలీలతో రాబడులు పెరిగాయి. కోవిడ్‌తో పోరాడేందుకు కేంద్రం నుంచి రూ.580.25 కోట్ల గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం పొందింది.
- ▲ వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ పద్దుల కింద కోవిడ్‌ సహాయ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.337.25 కోట్ల రెవెన్యూ వ్యయం చూపించింది. 2020 ఏప్రిల్, మే ఆదాయ వ్యయాలను విశ్లేషించగా ఆ రెండు నెలల్లోనే కోవిడ్‌ మహమ్మారి సమయంలో లబ్ధిదారులకు సహాయక చర్యలను ప్రభుత్వం చేపట్టినట్లు స్పష్టం అవుతోంది. జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర విపత్తుల నిధి నుంచి రెండు నెలల్లోనే రూ.1,343.28 కోట్లు ఖర్చు చేసింది.
- ▲ కోవిడ్‌తో 2020–21లో జాతీయ జీడీపీ వృద్ధి రేటు తిరోగమనంలో ఉండగా ఆంధ్రప్రదేశ్‌ జీఎస్‌డీపీలో వృద్ధి సాధించింది. దేశ జీడీపీ –2.97 శాతంగా ఉండగా ఆంధ్రప్రదేశ్‌ జీఎస్‌డీపీ వృద్ధి రేటు 1.58 శాతంగా ఉంది. వృద్ధి రేటు తగ్గుదలకు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతో పరిశ్రమలు, సేవా రంగాలు కుదేలు కావడమే కారణం. ఉద్యాన పంటల వృద్ధితో 2020–21లో వ్యవసాయ రంగం 8.80 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. అనంతరం పశుగణన, మత్స్య శాఖల్లో గణనీయమైన వృద్ధి జరిగింది. వ్యవసాయ మినహా మిగతా రంగాల్లో వృద్ధి రేటు తక్కువగా నమోదైంది.

జాతీయ (జీడీపీ) వృద్ధితో పోలిస్తే రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి పెరుగుదల ఇలా

ఆర్థిక ఏడాది	2019-20	2020-21
+ దేశ జీడీపీ రూ.కోట్లలో	2,03,51,013	1,97,45,670
వృద్ధి రేటు శాతం	7.75	-2.97
+ రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.కోట్లలో	9,71,224	9,86,611
వృద్ధి రేటు శాతం	11.53	1.58



'సామాజిక' దృక్పథం

- విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలపై పెరిగిన వ్యయం
- వేతనాలు, జీతాల చెల్లింపు వ్యయం 9.88 శాతం పెరుగుదల

సాక్షి, అమరావతి: రాష్ట్రప్రభుత్వ వ్యయం ప్రధానంగా సామాజిక సేవల కోణంలో ఉన్నట్లు కంప్ట్రోలర్‌ అండ్‌ ఆడిటర్‌ జనరల్‌ (కాగ్‌) నివేదిక వెల్లడించింది. సామాజిక సేవల్లో భాగమైన విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలపై వ్యయం గణనీయంగా పెరిగిందని తెలిపింది. 2020–21 ఆర్థిక పరిస్థితులపై కాగ్‌ నివేదికను ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ బుధవారం అసెంబ్లీకి సమర్పించారు. 2020 – 21లో రాష్ట్రం మొత్తం వ్యయంలో సంక్షేమ కార్యక్రమాలపై ఖర్చు 17 శాతం ఉండగా విద్య, క్రీడలు, కళలు, సంస్కృతిపై వ్యయం 14 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. వివిధ ప్రధాన పద్దుల్లో రెవెన్యూ వ్యయం గణనీయంగా పెరగడానికి వైఎస్సార్‌–పీఎం ఫసల్‌ బీమా యోజన, వైఎస్సార్‌ వడ్డీలేని రుణాల పథకాల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూర్చడమే కారణమని తెలిపింది. సచివాలయాలు, వలంటీర్లు, ఉపాధి హామీ వ్యయం పెరగడం, ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలోకి తీసుకోవడంతో రెవెన్యూ వ్యయం పెరిగిందని కాగ్‌ తెలిపింది. విపత్తు నిర్వహణ వ్యయం, జాతీయ ఆరోగ్య మిషన్‌ కింద ఖర్చులు, రైతుసాధికార సంస్థకు గ్రాంట్లు, వైఎస్సార్‌ పెన్షన్‌ కానుక, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పారిశ్రామిక ప్రోత్సాహకాలపై ఖర్చు పెరగడం కూడా రెవెన్యూ వ్యయం పెరగటానికి కారణాలని పేర్కొంది. మరోపక్క తప్పనిసరి ఖర్చుల్లో భాగంగా వడ్డీ చెల్లింపులు, జీతాలు, పెన్షన్లు, రాయితీలపై వ్యయం పెరుగుతూనే ఉందని, దీంతో అభివృద్ధి వ్యయానికి వెసులుబాటు తక్కువగా ఉందని తెలిపింది. 2020–21లో జీతాలు, వేతనాల వ్యయం అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 9.88 శాతం పెరిగిందని కాగ్‌ పేర్కొంది. స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం రెవెన్యూ వ్యయంలో 48.25 శాతంగా ఉన్నట్లు తెలిపింది.

సామాజిక, ఆర్థికాభివృద్ధికే ఏపీఎస్‌డీసీ

సామాజిక, ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టులు, కార్యకలాపాలకు ప్రణాళిక, నిధులు, ఆర్థిక సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ అభివృద్ధి కార్పొరేషన్‌ లిమిటెడ్‌ (ఏపీఎస్‌డీసీ) అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసిందని కాగ్‌ పేర్కొంది. భవిష్యత్‌లో ఏపీఎస్‌డీసీ ద్వారా సేకరించే రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 వేలకోట్ల గ్యారెంటీని అందించిందని తెలిపింది. 2020–21లో బ్యాంకుల కన్సార్టియం నుంచి రూ.17,472 కోట్లను అప్పుగా తీసుకుంది. ఇందులో 63 సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలైన (నవరత్నాలు) వైఎస్సార్‌ ఆసరా, అమ్మఒడి, వైఎస్సార్‌ చేయూత అమలు కోసం రూ.16,899 కోట్లు పంపిణీ చేసిందని పేర్కొంది. 63 కార్పొరేషన్లలో 56 వెనుకబడిన తరగతుల కార్పొరేషన్లు ఉన్నాయని కాగ్‌ తెలిపింది. ప్రత్యక్ష నగదుబదిలీ పథకాలైన వైఎస్సార్‌ చేయూత, ఆసరా కోసం 2020–21లో రూ.10,895.67 కోట్లను కేటాయించినట్లు తెలిపింది. పథకాల అమలును సులభతరం చేసేందుకు రాష్ట్ర సంఘటితనిధి నుంచి 8 కార్పొరేషన్ల వ్యక్తిగత డిపాజిట్‌ ఖాతాలకు బడ్జెట్‌ను బదిలీచేసినట్లు పేర్కొంది. అయితే ఈ పథకాల బడ్జెట్‌ ద్వారా కాకుండా మార్కెట్‌ రుణాల ద్వారా నిధులు సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రెండు డీబీటీ పథకాలతో సహా ఆరుసంక్షేమ పథకాలను ఏపీఎస్‌డీసీకి అప్పగించినట్లు కాగ్‌ తెలిపింది.

జిల్లాకు ఒక మెడికల్‌ కాలేజీ పెట్టాం

- దేశంలో వైద్య విద్యకు ప్రాధాన్యత ఇచ్చింది నేనే : చంద్రబాబు

సాక్షి, అమరావతి: జిల్లాకు ఒక మెడికల్‌ కాలేజీ పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చెప్పారు. జగన్‌ ఎట్టా పుట్టాడో, ఏ లగ్నంలో పుట్టాడో తెలియదుగానీ నోరెత్తితే అన్నీ అబద్ధాలేనన్నారు. బుధవారం విజయవాడలో జరిగిన టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం సాధికార కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హెల్త్‌ యూనివర్సిటీకి ఎన్టీఆర్‌ పేరును తొలగించి వైఎస్సార్‌ పేరు పెట్టడం తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనన్నారు. దేశంలో మెడికల్‌ ఎడ్యుకేషన్‌కు ప్రాముఖ్యత ఇచ్చింది తానేనన్నారు. తాను అనుకుని ఉంటే కడపకు, హార్టికల్చర్‌ యూనివర్సిటీకి వైఎస్‌ రాజశేఖర రెడ్డి పేరు ఉండేదా అని ప్రశ్నించారు. కడపలో స్టీల్‌ ప్లాంట్‌ కట్టి ఆయన తండ్రి పేరు పెట్టుకోవాలని, కొత్త ఇరిగేషన్‌ ప్రాజెక్ట్‌ కట్టి ఆయన పేరు పెట్టుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో తట్ట మట్టి వేయలేదని, ఇప్పుడు స్టిక్కర్‌ సీఎం పేర్లు మారుస్తున్నాడని విమర్శించారు. ఎన్టీఆర్‌ పేరు వర్సిటీకి పెట్టే వరకు నిద్రపోయేది లేదని తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చింది ఎన్టీఆర్‌ అని చెప్పారు. జగన్‌ అధికారంలోకి వచ్చాక బీసీల రిజర్వేషన్లు 10 శాతం తగ్గాయని, 16 వేల మంది బీసీ సోదరులు పదవులకు దూరమయ్యారని తెలిపారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, తిరిగి బీసీల రుణం తీర్చుకుంటానని చెప్పారు. బటన్‌ అవుట్‌ కంటే బటన్‌ ఇన్‌ ఎక్కువైందని, ఎప్పుడో జగన్‌ పొట్ట పగిలి అన్ని డబ్బులు బయటకు వస్తాయన్నారు.

ఆ ఐదేళ్లూ ఉన్నత విద్య పతనం

▶ మొదటి పేజీ తరువాయి

సాధించిన వారే ఉన్నారు. పీహెచ్‌డీ, నెట్, స్లెట్‌ అర్హతల వివరాలు అందుబాటులోకి తేలేదు.

- తనిఖీలు చేసిన కాలేజీల్లో కమ్యూనికేషన్‌ టెక్నాలజీ సౌకర్యాలు లేవు. కొన్నిచోట్ల విద్యాబోధనకు తగిన భవనాలు లేవు. చాలా ప్రైవేట్‌ కాలేజీలు మౌలిక సదుపాయాల్ని కల్పించడంలేదు.
- కొన్ని వర్సిటీల పరిధిలో సంప్రదాయ కోర్సులు మినహా కొత్త కోర్సులు లేకపోవడంతో విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ఏయూ కొత్తగా పీజీ, యూజీ కోర్సులను, ఎస్వీయూ యూజీ కోర్సులను ప్రవేశపెట్టలేదు. అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది.
- పలు కాలేజీలు ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలకు విరుద్ధంగా పదేళ్లకుపైగా తాత్కాలిక అనుబంధంతో కొనసాగుతున్నాయి. కేవలం 12 % మాత్రమే శాశ్వత అఫిలియేషన్‌ కలిగి ఉన్నాయి.
- నిబంధనల ప్రకారం ప్రతి త్రైమాసికంలో కనీసం ఒక్కసారైనా ఉన్నత విద్యామండలి పాలకవర్గం సమావేశం కావాల్సి ఉండగా 2016 జూలై నుంచి 2018 మధ్య ఐదుసార్లు మాత్రమే సమావేశమైంది. యూనివర్సిటీల్లో తాత్కాలిక, ఒప్పంద అధ్యాపకుల నియామకం నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి జరిగింది.
- డిగ్రీ కాలేజీల ఏర్పాటులో కూడా జిల్లాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంది. అవసరమైన చోట విద్యార్థులకు డిగ్రీ కాలేజీలు అందుబాటులో లేవు.
- ఆంధ్ర, నన్నయ తదితర వర్సిటీల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల సంఖ్య ఆశాజనకంగా లేదు. 2014–15తో పోలిస్తే 2018లో ఉత్తీర్ణత శాతం తగ్గింది. సమాధాన పత్రాల మూల్యాంకన విధానం కూడా విశ్వసనీయంగా లేదు. తొలుత పరీక్షల్లో తప్పినట్లు ప్రకటించిన చాలా మంది పునర్‌ మూల్యాంకనంలో ఉత్తీర్ణత సాధించారు. ఎస్వీయూ పరిధిలోని ఏడు కాలేజీల్లో ఒక కళాశాల డేటా పరిశీలించగా 655 మంది విద్యార్థులలో కేవలం 9 మందే పైచదువులకు వెళ్లగలిగారు.

292 హైస్కూల్ ప్లస్‌లకు పీజీటీలు

11, 12 తరగతుల బోధనకు వీలుగా ఏర్పాట్లు

సాక్షి, అమరావతి: నూతన విద్యావిధానం ప్రకారం రాష్ట్రంలో అప్‌గ్రేడ్ అయిన 292 హైస్కూల్ ప్లస్ స్కూళ్లలో బోధన సిబ్బంది నియామకానికి విద్యాశాఖ చర్యలు చేపట్టింది. హైస్కూల్ ప్లస్‌లుగా అప్ గ్రేడ్ అయిన ఈ స్కూళ్లలో 11, 12 తరగతులను నిర్వహిస్తారు. ఈ స్కూళ్లలో ఇంటర్మీడియెట్ విద్యకు సంబంధించిన బైపీసీ, ఎంపీసీ, సీఈసీ కోర్సులు ఉంటాయి. ఈ తరగతుల బోధన కోసం పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల (పీజీటీ)ను సర్దుబాటు చేయనున్నారు. అర్హత గల స్కూల్ అసిస్టెంట్లకు పీజీటీలుగా అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు. ఒక్కో కోర్సుకు సబ్జెక్టు టీచర్ ఒకరు, ఇంగ్లిష్, తెలుగు, హిందీ లాంగ్వేజ్ టీచర్లను నియమించనున్నారు. వీరికి సంబంధించిన విద్యార్హతలను, ప్రొఫెషనల్ అర్హతలను పాఠశాల విద్యాశాఖ జీవో ద్వారా తెలియజేసింది. అర్హతలు ఉన్న స్కూల్ అసిస్టెంటు టీచర్ల నియామకానికి సంబంధించిన విధివిధానాలను కూడా ఆ జీవోలో పేర్కొంది.

అనధికార డిపాజిట్లు ఇక జప్తే..!

- సామాన్యుల సొమ్ముకు రక్షణ కవచం
- విచారణ అధికారికి విస్తృత అధికారాలు
- మార్గదర్శకాలు జారీ చేసిన హోం శాఖ



సాక్షి, అమరావతి: ఆర్థిక మోసాలు, అనధికార డిపాజిట్ల దందాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రంలో అనధికారికంగా, ఆర్బీఐ అనుమతి లేకుండా డిపాజిట్లు సేకరించడాన్ని నిరోధించేందుకు కఠిన నిబంధనలను రూపొందించింది. అనధికారికంగా సేకరించే డిపాజిట్లు, అటువంటి సంస్థల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని పోలీసులకు అప్పగించింది. తద్వారా అధిక వడ్డీల ఎరకు మోసపోకుండా సామాన్యులకు రక్షణ కవచాన్ని కల్పించింది. అనధికార డిపాజిట్ల సేకరణపై పోలీసులకు విస్తృత అధికారాలు కల్పిస్తూ హోం శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ ఉత్తర్వుల్లోని ప్రధాన అంశాలు..

- ఆర్బీఐ అనుమతులు లేకుండా ఏ సంస్థగానీ, వ్యక్తులుగానీ ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించడానికి వీల్లేదు.
- అనధికారికంగా డిపాజిట్లు సేకరించే వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నియమించే అధికారికి విస్తృత అధికారాలు ఉంటాయి.
- ఎవరైనా డిపాజిట్లు సేకరిస్తే వాటికి సంబంధించిన వివరాలను ఆ అధికారికి తెలపాలి.
- తమ బ్యాంకు ఖాతాల్లోని డిపాజిట్ల వివరాలు వెల్లడించలేకున్నా వాటిని అనధికారిక డిపాజిట్లుగానే పరిగణిస్తారు.
- అడిగిన వివరాలు చెప్పకుండా పరారైతే సంబంధిత వ్యక్తులు, సంస్థల వివరాలను న్యాయస్థానానికి నివేదిస్తారు.
- ఇక అనధికారికంగా సేకరించిన డిపాజిట్లను, అలా సేకరించిన వ్యక్తులు, సంస్థల ఆస్తులనూ జప్తు చేసే అధికారం ఆ అధికారికి ప్రభుత్వం ఇచ్చింది. ఆస్తుల జప్తునకు సంబంధించిన వివరాలను న్యాయస్థానానికి సమర్పిస్తారు.
- స్థానిక పోలీసు అధికారులతో కలసి ఆ వ్యక్తులు, సంస్థల ఆస్తులు, కార్యాలయాలు, బ్యాంకు ఖాతాలను కూడా ఆ అధికారి పరిశీలించవచ్చు.

వీటికి మినహాయింపు

డ్వాక్రా గ్రూపులు, చేనేత, స్వగృహ సహకార సంఘాలు, గుర్తింపు పొందిన మతపరమైన సంస్థలకు మినహాయింపునిచ్చారు. ఆ సంఘాల్లోని ఒక్కో సభ్యుడు ఏడాదికి గరిష్ఠంగా రూ. 10 వేల వరకు చేసే డిపాజిట్లను అనధికారిక డిపాజిట్లుగా పరిగణించరు. మతపరమైన సంస్థలు నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు, వేద పాఠశాలలు, గోశాలల నిర్వహణకు సేకరించే డిపాజిట్లకు కూడా ప్రభుత్వం ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చింది.

డిపాజిట్‌దారుల సొమ్ముకు రక్షణ

సామాన్యులు అవగాహన లేకుండా అనధికారిక డిపాజిట్లు చేస్తే.. వారి సొమ్ముకు కూడా ప్రభుత్వం భద్రత కల్పించింది. అనధికారికంగా సేకరించిన డిపాజిట్లను, ఆ సంస్థల ఆస్తులను వెంటనే జప్తు చేస్తారు. ఆ విధంగా జప్తు చేసిన నగదు, ఆస్తులను ఇతరులకుగానీ ఇతర సంస్థలకుగానీ బదిలీ చేయడానికి వీల్లేదు. కేసు పరిష్కారమైన తరువాత డిపాజిటర్లకు వారి డిపాజిట్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు.

ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ తప్పనిసరి

రాష్ట్రంలో ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలకు అనుమతులకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం కఠినతరం చేసింది. సెక్యూరిటీ ఏజెన్సీలు పాటించాల్సిన నిబంధనలు, సెక్యూరిటీ సిబ్బంది నియామక అర్హతలు, వారికి ఇవ్వాల్సిన కనీస శిక్షణ ప్రమాణాలను నిర్దేశించింది. విధివిధానాలను పాటించే ఏజెన్సీలకే లైసెన్సులు జారీచేస్తామని స్పష్టం చేస్తూ హోం శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది.

- ట్రిపుల్ ఐటీలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను 29న విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేయనున్నట్లు ఆర్జీయూకేటీ బుధవారం తెలిపింది. ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాల కోసం 44,208 మంది నుంచి దరఖాస్తులు అందాయి. వీరిలో ప్రత్యేక కేటగిరీల అభ్యర్థుల ధ్రువపత్రాలను ప్రత్యేకంగా పరిశీలన చేయాల్సి ఉండటంతో 27 నుంచి 29 వరకు ఈ ప్రక్రియను నిర్వహించనున్నారు.



ఎన్టీఆర్‌కు గౌరవం ఇచ్చింది వైఎస్ కుటుంబమే

- వైఎస్సార్ తెలుగు గంగకు ఎన్టీఆర్ పేరు పెట్టారు
- సీఎం జగన్ ఓ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టారు
- ఎన్టీఆర్‌కు చంద్రబాబు చేసిన ద్రోహాలు అన్నీ ఇన్నీ కావు
- ఎన్టీఆర్‌కు భారతరత్న రాకుండా అడ్డుకున్నది చంద్రబాబే
- హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం బాధ కలిగించింది
- నా పదవులకు రాజీనామా చేస్తున్నా
- అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ



ఏయూ క్యాంపస్: ఎన్టీఆర్‌కు గౌరవం ఇచ్చింది వైఎస్సార్ కుటుంబమేనని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చెప్పారు. ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. తెలుగు గంగకు ఎన్టీఆర్ పేరును వైఎస్సార్ పెడితే, ఓ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టిన ఘనత ఆయన తనయుడు, సీఎం జగన్‌దేన్నారు. ఎన్టీఆర్‌కు చంద్రబాబు, టీడీపీ నాయకులు చేసిన ద్రోహాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న రాకుండా, శంషాబాద్ ఎయిర్‌పోర్టు డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టకుండా చంద్రబాబే అడ్డుకున్నారన్నారు. రాష్ట్ర కొత్త రాజధానికి ఎన్టీఆర్ నగర్ లేదా తారకరామనగర్ అని పేరు పెట్టాలని తాను కోరానని, ఇది ఇష్టంలేని చంద్రబాబు రాజగురువుతో మాట్లాడి అమరావతి పేరు పెట్టారన్నారు. 1998 ఎన్నికల్లో ఎన్టీఆర్ చిత్రపటాలను పార్టీ కార్యాలయాలు, సభల్లో లేకుండా చేశారని చెప్పారు. ఎన్టీఆర్ బసవ తారకం మాతా శిశు కేంద్రం పెట్టాలని భావించిన ఇంటిని, ఎన్టీఆర్ మ్యూజియంగా మార్చాలని ఆశించిన ఇళ్లను సైతం అపార్టుమెంట్లుగా మార్చేశారని చెప్పారు. ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు దండం పెట్టి తెలంగాణలో కాంగ్రెస్‌తో జతకట్టారని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు ఎన్టీఆర్ వ్యతిరేకమని, దీనికి భిన్నంగా చంద్రబాబు లోకేష్‌ను తెరమీదకు తెచ్చారన్నారు.

తెలుగు భాషకు జగన్ సేవ చేస్తున్నారు

రాష్ట్రంలో తెలుగు భాషకు సీఎం జగన్ ఎనలేని సేవ చేస్తున్నారని యార్లగడ్డ చెప్పారు. రాష్ట్రంలో అధికార భాషా సంఘాన్ని పునరుద్ధరించి, తెలుగు ప్రాధికార సంస్థ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరుకు తేవడం, ఉచితంగా ఐదెకరాలు ఇవ్వడం జగన్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. తాను ఆయనకు విధేయుడినేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి పదవులను వద్దనుకున్న జగన్ హీరోగా నిలుస్తారని చెప్పారు.


పేరు తొలగించడం బాధ కలిగించింది

ఆరోగ్య విశ్వవిద్యాయానికి వైఎస్ పేరు పెట్టడానికి తాను వ్యతిరేకం కాదని, ఎన్టీఆర్ పేరును తొలగించడం బాధ కలిగించిందని, అధికార భాషా సంఘం, హిందీ అకాడెమీ, తెలుగు అభివృద్ధి ప్రాధికార సంస్థలకు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో రానున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టి అప్పుడు ఆరోగ్య విశ్వవిద్యాలయానికి వైఎస్సార్ పేరు పెట్టి ఉండే బాగుండేదని అన్నారు.

వైఎస్సార్ క్రీడా పాఠశాల ప్రవేశాల జాబితా విడుదల

కడప స్పోర్ట్స్: కడపలోని డాక్టర్ వైఎస్సార్ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించిన 3 దశల ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల జాబితాను శాప్ అధికారులు ప్రకటించారు. గత నెల 30న గుంటూరులోని ఏఎన్‌యూలో రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించారు. ఇందులో 20 మంది బాలురను, 19 మంది బాలికలను ఎంపిక చేశారు.





త్వరలో ఐదు రూట్లలో టెంపుల్ టూరిజం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని పలు పర్యాటక కేంద్రాలను, వివిధ ఆలయాలను కలుపుతూ ఐదు సర్క్యూట్‌లలో(రూట్లలో) టెంపుల్ టూరిజంను ప్రారంభించనున్నట్టు ఉప ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ, చెప్పారు. బుధవారం సచివాలయంలో మంత్రి ఆర్కే రోజాతో కలిసి దేవదాయ, పర్యాటక శాఖల అధికారులతో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరువురు మంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పలు ఆలయాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగానూ ఆకర్షించే రీతిలో అభివృద్ధి చేసేందుకు రెండు శాఖలు చర్యలు తీసుకుంటున్నట్టు కొట్టు సత్యనారాయణ చెప్పారు. మొత్తం 16 సర్క్యూట్లకు ఆన్‌లైన్‌లో అభిప్రాయాలు సేకరించినట్టు తెలిపారు. విజయవాడ- పంచారామ యాత్ర, విజయవాడ - అష్టశక్తి యాత్ర, విజయవాడ - త్రిలింగ యాత్ర, తిరుపతి - కృష్ణదేవరాయ యాత్ర, తిరుపతి- గోల్డెన్ ట్రయాంగిల్ యాత్ర సర్క్యూట్లకు అత్యధిక రేటింగులు వచ్చాయని తెలిపారు. ఈ ఐదు సర్క్యూట్లలో తొలి విడతగా టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ.. టెంపుల్ టూరిజం సర్క్యూట్లతో యాత్రికులు ఒకే సమయంలో ఆలయాలు, ఆ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చన్నారు. దేశ విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా సౌకర్యాలు కల్పిస్తున్నట్టు చెప్పారు.

పతకాలే లక్ష్యంగా రాణించాలి

మంత్రి ఆర్కే రోజా



సాక్షి, అమరావతి: రాష్ట్ర క్రీడాకారులు పతకాలే లక్ష్యంగా జాతీయ పోటీల్లో రాణించాలని పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులశాఖ మంత్రి ఆర్కే రోజా కోరారు. ఈ నెల 28 నుంచి అక్టోబర్ 10 వరకు గుజరాత్‌లో జరగనున్న 36వ నేషనల్ గేమ్స్‌లో పాల్గొనేందుకు పయనమైన 170 మంది రాష్ట్ర క్రీడాకారులను బుధవారం ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధర్మాన కృష్ణదాస్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం : సజ్జల



సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. అందుకే ఆర్థికభారమైనప్పటికీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన నేషనల్ మజ్దూర్ యూనిటీ(ఎన్ఎంయూ) రాష్ట్ర మహాసభల్లో ఆయన ప్రసంగించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలిచిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందన్నారు. స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ పథకం పునరుద్ధరణ, పాత పద్ధతిలో ఆర్టీసీ ఉద్యోగులకు మెడికల్ పాలసీ అమలు తదితర అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. ఆర్టీసీ చైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులపట్ల మొదటి నుంచి సానుకూలత ఉందన్నారు. 2004లో తీవ్రనష్టాల్లో ఉన్న ఆర్టీసీని వైఎస్సార్ ఆదుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎం జగన్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసి ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చారన్నారు. ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు, ఎన్ఎంయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉద్యోగుల వ్యవహారాల సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్టీసీ ఈడీ కోటేశ్వరరావు, ఏపీఎన్‌జీవోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కె.వి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.